ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు, : fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
30-3-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 57 పేజీలు: 12 వెల: 8.00

డబ్బు ప్యాకెట్ కేసు.. మాజీ జడ్జి నిర్దోషి

ప్రధాని మోడీ ఒక గొప్ప నేత: ట్రంప్

9లో



## శుభాకాంక్షలు

శ్రీవిశ్వావసు ఉగాది సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు

-డా.గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

ఆదివారం అనుబంధం బదులుగా నేటి సంచికతో శ్రీవిశ్వావసు పంచాంగం అందుకోండి.

-సర్క్యులేషన్ మేనేజర్




# సంక్షోభాలెదురైనా..ముందుకే

43యేళ్లుగా వెనుకడుగు వేయని పార్టీ టిడిపి

రైతన్నలవెన్నంటి ఉండడమే లక్ష్యం

బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం తెచ్చిన జెండా

రాష్ట్ర అభివృద్ధిపై రాజీపడం

పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో సీఎం చంద్రబాబు



శనివారం మంగళగిరిలో టిడిపి ఆవిర్భావ సభనుంచి అభివాదం చేస్తున్న చంద్రబాబు

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నో సంక్షోభాలు ఎదురైనా ఎన్నడూ వెన్నుచూపలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 43 ఏళ్లుగా సంక్షోభాలను అవకాశాలుగా మార్చుకుంటూ ముందుకు సాగుతోందని చెప్పారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాల్లో పాల్గొన్న చంద్రబాబు పసుపు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పుట్టిన జెండా అని అన్నారు. తెలుగు వారిని అభివృద్ధి పథాన నడిపించిందన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిన, తెలుగు వారికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఇచ్చిందన్నారు. పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి పాదాభివందనం చేస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. 43 ఏళ్లుగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ మన తెలుగుదేశం పార్టీ అని అన్నారు. అన్న నందమూరి తారకరామారావు దివ్య ఆశీస్సులతో సంచలనంగా ఆవిర్భవించిన తెలుగుదేశం దేదీప్యమానంగా వెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం, నిబద్ధత, త్యాగగుణమని అన్నారు. పీకపై కత్తిపెట్టినా జై తెలుగుదేశం నినాదం తప్ప వేరే మాట వినిపించని గొంతుక ఉండే కార్యకర్తలు ఉన్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశమని కొనియాడారు. పేదల సంక్షేమానికి నాంది పలికిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడిన చంద్రబాబు తెలుగువారు ఉన్నంతవరకు పార్టీ ఉంటుందని ఉద్ఘాటించారు.

**వాళ్లంతా కాలగర్భంలో కలిసిపోయారు:** తెలుగుదేశం వారసత్వాన్ని భావితరాలకు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. తెలుగువారు ఉన్నంతవరకూ టీడీపీ శాశ్వతంగా ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీకి మనమంతా వారసులమే కానీ పెత్తందారులం కాదన్నారు. టీడీపీని లేకుండా చేస్తామన్న వాళ్లు కాలగర్భంలో కలిసిపోయారని అన్నారు. కార్యకర్తలు కేవలం కాగితాలు ఇస్తే పదవులు రావని, క్షేత్రస్థాయిలో పని చేయాల్సిందేనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీకి మనమంతా వారసులమే కానీ పెత్తందారులం కాదన్నారు. పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి సీఎం చంద్రబాబు పాదాభివందనం తెలిపారు. పశంసించారు. భావితరాల భవిష్యత్తుకు అండగా నిలిచే పాలసీలు తెచ్చిన జెండా మన పసుపు జెండా అని చంద్రబాబు తెలిపారు. ప్రతీ కులానికి న్యాయం చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమేనని తెలుగుదేశం అధినేత చంద్రబాబు స్పష్టంచేశారు. రాజకీయాల్లో ఎప్పుడూ లేని సంస్కృతి గత 5 ఏళ్లలో చూశామన్నారు. ఆస్తుల విధ్వంసం జరిగినా, రాజకీయ హత్యలు చేసినా, ఆర్థిక మూలాలు దెబ్బతీసినా కార్యకర్తలు ధైర్యంగా ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. మంచికి మంచిగా ఉండే మనం, తప్పు చేసి తప్పించుకోవాలనుకునే వారిని మాత్రం ఉపేక్షించమని చంద్రబాబు హెచ్చరించారు. చెడును శిక్షించకపోతే మంచిని కాపాడలేమని అన్నారు. కార్యకర్తలు హుషారుగా ఉంటే తెలుగుదేశం పార్టీకి తిరుగేలేదని తెలిపారు. కార్యకర్తల్లో హుషారు తగ్గినప్పుడే విపక్షం పుంజుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రతీ తెలుగుదేశం కార్యకర్తకు తప్పనిసరిగా గుర్తింపు ఇస్తామన్నారు. ప్రజల చుట్టూ తిరిగే కార్యకర్తలకు, >>2

# మండుతున్న ఎండలు

## 35 మండలాల్లో తీవ్ర వడగాల్పులు

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఎండలు మండుతున్నాయి. శనివారం ఏపీ వ్యాప్తంగా 35 మండలాల్లో తీవ్రస్థాయి వడగాల్పులు, 233 చోట్ల వడగాలులు వీచాయని రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ తెలిపింది. శ్రీకాకుళం జిల్లాలో 6 మండలాలు, విజయనగరం9, పార్వతీపురం మన్యం 12, అల్లూరి సీతరామరాజు3, కాకినాడ3, తూర్పుగోదావరిలో2 మండలాల్లో తీవ్ర వడగాలులు వీచినట్లుపేర్కొంది. శ్రీకాకుళం జిల్లాలో 19, విజయనగరం16, పార్వతీపురం మన్యం2, అల్లూరి సీతారామరాజు8, విశాఖపట్నం3, అనకాపల్లి16, కాకినాడ15, కోనసీమ12, తూర్పుగోదావరి 17, పశ్చిమగోదావరి10, ఏలూరు17, కృష్ణా 15, ఎన్టీఆర్12, గుంటూరు17, బాపట్ల8, పల్నాడు24, ప్రకాశం9, నెల్లూరు1, తిరుపతి2 మండలాల్లో మొత్తంగా 223 మండలాల్లో హీట్ వేవ్స్ వీస్తాయని వివరించింది. ఇక ఆదివారం నాడు 85 మండలాల్లో హీట్ వేవ్స్ ప్రభావం >>2

# మృతులు 1700 పైనే..

మయన్మార్‌లో మళ్లీ కంపించిన భూమి

శిథిలమైన పలు అంతస్తుల భవనాలు, బీటలు వారిన రోడ్లు

కొనసాగుతున్న సహాయక చర్యలు



మయన్మార్‌లో శిథిలాలను తొలగిస్తున్న దృశ్యం

**బ్యాంకాక్, మార్చి 29:** రెండుదేశాలను అతలాకుతలంచేసిన భూకంపాలు మరోసారి మైన్మార్‌లోప్రకంపనలు సంభవించాయి. ఈ పెను విపత్తులోమృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతూ పోతోంది. రెండుదేశాల్లోను మృతుల సంఖ్య 1700 దాటేసింది. ఒక్కమైన్మార్‌లోనే 1002 మంది మరణించి ఉంటారని జుంటా మిలిటరీ అధికారులు చెపుతున్నారు. మరో 3400 మంది గాయపడ్డారని చెపుతున్నారు. బ్యాంకాక్‌లో పదిమంది మరణించగా ఓ భారీ భవంతికూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణరంగ కార్మికులు గల్లంతయ్యారు. ఈ విపత్తుకారణంగా మృతుల సంఖ్య 10వేలు దాటే అవకాశం ఉన్నట్లు అమెరికాఏజెన్సీ ఒకటి ఇప్పటికే హెచ్చరించింది. కాగా మైన్మార్‌లో శుక్రవారం అర్థరాత్రి దాటిన తర్వాత మరోసారి భూమి కంపించింది. రిక్టర్‌స్కేలుపై 4.2 తీవ్రతతో భూమి కంపించిందని అధికారులు వెల్లడించారు. భూకంప ప్రభావితప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కాగా శనివారం కూడా భూమి కంపించిందని చెపుతున్నారు. ఉదయం 11.53 గంటలకు 4.3తీవ్రతతోభూమి కంపించింది. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత 3.8 తీవ్రతతో ఒకసారి తాజాగా 2.50 గంటల సమయంలో 4.7 తీవ్రతతో మరోసారి ప్రకంపనలు వచ్చినట్లు భారత్‌లోని సీస్మాలజీ కేంద్రం ప్రకటించింది. కాగా రెండుదేశాలను ఆదుకునేందుకు అంతర్జాతీయ సమాజం ముందుకు వచ్చింది. భూగర్భంలో విస్తరించిన ప్రమాదకర ఫలకాల వల్లనే ఈభూకంపాలు సంభవిస్తున్నాయి.

**80మంది ఎన్టీఆర్ఎఫ్ సిబ్బందిని పంపిన భారత్**

**న్యూఢిల్లీ, మార్చి 29:** భారీ భూకంపాలతో మయన్మార్, థాయ్‌లాండ్‌లు వణికిపోతున్నాయి. అక్కడి ప్రజల జీవన విధానం అస్తవ్యస్తంగా మారింది. ఇప్పటివరకు మయన్మార్‌లో 1000మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ప్రకృతి విపత్తుతో అల్లాడిపోతున్న ఆ దేశానికి సాయం చేసేందుకు మరోసారి భారత్ ముందుకొచ్చింది. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని అక్కడికి పంపనుంది. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు వెల్లడించారు. మయన్మార్‌కు సాయం అందించేందుకు భారత్ సిద్ధమైంది. ఈ విషయంపై సమావేశమై చర్చించాం. సహాయక చర్యల్లో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. మరికొన్ని గంటల్లో 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది అక్కడికి బయలుదేరనున్నారు అని సీనియర్ అధికారి ఒకరు మీడియాకు >>2

# రెడ్‌బుక్ పేరు వింటేనే కొందరికి గుండెపోటు

## టిడిపి ఆవిర్భావ సభలో మంత్రి లోకేష్

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయాల్లో రికార్డులు సృష్టించాలన్నా, ఆ రికార్డులు బద్దలు కొట్టాలన్నా అది కేవలం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఏపీ విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ అన్నారు. మూడు అక్షరాలు తెలుగువారి ఆత్మగౌరవం కోసం తొడగొట్టాయి. అవి తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారాయి. ఆయనే విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ ఎన్. టీ.ఆర్ అన్నారు. కేంద్రప్రభుత్వాలు శాసించే అవకాశాలు వచ్చినా రాష్ట్ర ప్రయోజనాల మేరకు పని చేశామన్నారు. తెలుగుదేశం పార్టీ జెండా పీకేస్తారని ఎంతో మంది అన్నారు. అలాంటివాళ్లు ఈ రోజు అడ్రస్ లేకుండా పోవడం మనం చూస్తున్నాం. క్లైమోర్‌మైన్‌కే భయపడం ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. వేడుకలకు పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు, మంత్రి నారా >>2



టీడీపీ ఆవిర్భావ సభలో ప్రసంగిస్తున్న మంత్రి నారా లోకేష్




# పోలీసు కస్టడీకి వల్లభనేని

**విజయవాడ మార్చి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లాలోని ఆత్కూరు భూ కబ్జా కేసులో వైకాంగ్రెస్‌పార్టీ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు ఒకరోజు కస్టడీకి తీసుకున్నారు. వైద్య పరీక్షల అనంతరం ఆయన్ను కంకిపాడు పీఎస్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించి ఆయనను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. వైకాపా నేత వల్లభనేని వంశీని గన్నవరం కోర్టు శుక్రవారం ఒక రోజు పోలీస్ కస్టడీకి అనుమతించింది. ఆత్కూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ భూ వివాదానికి సంబంధించి శ్రీధర్‌రెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదుతో ఉంగుటూరు పోలీస్‌స్టేషన్‌లో వంశీపై కేసు నమోదైంది. గన్నవరం తెదేపా కార్యాలయంపై దాడి కేసులో ప్రస్తుతం వంశీ విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.



## అమరావతిలో ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేసేందుకు టెండర్లు

**రాజంపేట అర్బన్, మార్చి 29 ప్రభాతవార్త:** నూతన తెలుగు సంవత్సరం విశ్వావసు ఉగాది శుభవేళ కూటమి >>2

# మరో భారీ ఎన్‌కౌంటర్ 17మంది మావోయిస్టులు హతం

మృతుల్లో ఎస్‌జడ్‌సి సభ్యుడు జగదీష్

ఇద్దరు జవాన్లకు గాయాలు

కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్



మావోయిస్టులనుంచి స్వాధీనం చేసుకొన్న ఆయుధాలు

**చర్ల, మార్చి 29 ప్రభాతవార్త:** దండకారణ్యంలో ( అడవి) లో ఆకు రాలే కాలం అన్నలకు కష్టం కాలం ఈ వేసవి నాలుగు నెలల వ్యవధిలో ఉద్యమంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇంతటి దారుణ పరిస్థితిలో తలదాచుకోవడం సవాళ్లతో కూడిన అంశం ఇటువంటి క్లిష్టి సమయంలో మావోయిస్టుల ఏరివేత సునాయసంగా సాందించ వచ్చని కేంద్రం ప్రభుత్వం మరింత దూకుడు ప్రదర్శిస్తుంది. కేంద్ర చత్తీస్‌గఢ్ రాష్ట్ర ఇంటిలిజెన్సీ వర్గాల సూచనలకు అనుగుణంగా భద్రతా బలగాలు అడవులను జల్లెడ పడుతున్నావు. ఈ క్రమంలో వరస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నారు. చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా కెరల్ పాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోగుండ గొండ సమీపంలోని ఉప్పంపల్లి అటవి ప్రాంతంలో మావోయిస్టులే లక్షంగా చేసుకొని సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలు నక్సల్స్ స్థావరం కాల్పులు జరిపారు. భద్రతా బలగాలు జరిపిన కాల్పులకు మావోలు సైతం ఎదరుకాల్పులకు దిగారు. ఈ ఎదురు కాల్పుల్లో 17 మంది మావోయిస్టులు మృతిచెందగా నలుగురు జవాన్లకు గాయాలైయ్యాయి. మృతిచెందిన మావోయిస్టుల్లో 11 మంది మహిళలు ఉండగా 6గురు పురుషుల ఉన్నారు.

**ముగిసిన జగదీష్ ప్రస్థానం:** మృతుల్లో మావోయిస్టు అగ్రనేత >>2

# త్వరలో విఐపి దర్శనాల వేళల్లో మార్పు!

టిటిడి పాత విధానం అమలుదిశగా అడుగులు

వేసవిసెలవుల్లో బ్రేక్ దర్శనాలు కుదింపు



**తిరుమల, మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆలయంలో సామాన్యభక్తుల దర్శనాలకు పెద్దపీట వేస్తూ, సంతృప్తికరంగా శ్రీవారి దర్శనం చేయించాలని టిటిడి పాలకమండలి నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రస్తుతం అమలవుతున్న విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని కూడా మార్పుచేసి, మళ్ళీ గతంలో అమలైన పాత విధానాన్ని తీసుకురావాలని ఆలోచన చేశారు. ఇప్పుడు ఉదయం వేళ 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటలవరకు కొన్ని రోజులు, కొన్ని రోజులు ఉదయం 10గంటల నుండి ఏకంగా మధ్యాహ్నం 1గంట వరకు కూడా విఐపి బ్రేక్ దర్శనాలు అమలవుతున్నాయి. ఈ కారణంగా సామాన్యభక్తులు గంటల తరబడి వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో నిరీక్షించడం, క్యూలైన్లలో బారులుతీరడం జరుగుతుంది. భక్తుల నుండి వస్తున్న విజ్ఞప్తులతో సామాన్యభక్తులకు మరింత త్వరితగతిన ,గంటల తరబడి నిరీక్షణ లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో టిటిడి పాలకమండలి విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని మార్పు చేయాలని >>2



మయన్మార్‌లో శిథిలాను తొలగిస్తున్న దృశ్యం

# మృతులు 1700 పైనే..

>> తెలిపారు. కాగా మయన్మార్‌లో 4.2 తీవ్రతతో భూమి కంపించినట్లు అధికారులు వెల్లడించారు. భూకంపం కారణంగా వెయ్యి మందికి పైగా చనిపోయారు. మరో 2 వేల మందికి పైగా ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. ఓ భారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. ఈ విపత్తు కారణంగా మృతుల సంఖ్య 10 వేలు దాటే అవకాశం ఉందని అమెరికా ఏజెన్సీ హెచ్చరించింది. ఈ క్రమంలోనే బాధిత దేశానికి భారత్ ఆపన్నహస్తం అందిస్తోంది. ఇప్పటికే 'ఆపరేషన్ బ్రహ్మ' కింద మయన్మార్‌కు 15 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు, స్లీపింగ్ బ్యాగ్‌లు, జనరేటర్లు ఆహార ప్యాకెట్లను అందించింది. అమెరికా, ఇండోనేషియా, చైనా కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి. ప్రభావిత దేశాలకు సహాయక సామగ్రి పంపుతున్నామని ఐక్యరాజ్యసమితి జనరల్ సెక్రటరీ ఆంటోనియో గుటెరస్ వెల్లడించారు.



భారత్ నుంచి మయన్మార్‌కు వెళ్లిన ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం

# స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోండి

**వాషింగ్టన్, మార్చి 29:** క్యాంపస్ ఆందోళనల్లో క్రియాశీలకంగా వ్యవహరించిన అమెరికాలోని విదేశీ విద్యార్థులకు అకనకడి విదేశాంగశాఖ హెచ్చరికలు జారీచేసింది. స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోవాలంటూ ఈమెయిల్స్ పంపించింది. ఆందోళనల్లో పాల్గొన్నవారికే కాకుండా అక్కడి దృశ్యాలను జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాద్యమాల్లో పోస్టుచేసిన విద్యార్థులను కూడా హెచ్చరించారు. ఈజాబితాలోకొందరు భారతీయ విద్యార్థులు కూడా ఉన్నారు. అమెరికా తీసుకున్న ఈనిర్ణయంతో అక్కడి విద్యార్థులు ఆన్‌లైన్‌లో చురుకుగా ఉండటంవల్లకలిగే పరిణామాలు భావప్రకటనాస్వేఛ్ఛ పరిమితులపై ఆందోళన రేకెత్తుతోంది. జాతి వ్యతిరేక ప్రచారంచేస్తున్నవారి సోషల్‌మీడియా ఖాతాలను అమెరికా విదేశాంగశాఖ జల్లెడపడుతోంది. అదేనిజమని తేలితే ఆ విద్యార్థులకు అమెరికాలోచదువుకునే వీలులేకుండా తక్షణమే వారి దేశాలకు పంపించేయోచనలో ఉంది. అమెరికా విదేశాంగశాఖ, కాన్సులేట్ అధికారుల సమావేశంలోనే ఈనిర్ణయం తీసుకున్నట్లు అక్కడి మీడియా పతాకశీర్షికల్లో వార్తలు ప్రచురించాయి. బ్యూరో ఆఫ్ కాన్సులర్ అఫైర్స్ వీసానుంచి విద్యార్థులకు విదేశీ విద్యార్థులకు ఈ మెయిల్స్ వెళుతున్నాయి. అమెరికా జాతీయ చట్టంలోని సెక్షన్ 221 (ఐ) ప్రకారం మీ వీసా రద్దయింది. ఈమేరకు స్టూడెంట్ ఎక్ఛేంజి విజిటర్‌ప్రోగ్రామ్‌కు బాధ్యత వహించే అధికారులకు సమాచారం పంపించాం. మీ వీసారద్దు అంశం గురించి ఆ కళాశాల యాజమాన్యానికి వారు తెలియజేస్తారు అన్నది ఇమెయిల్ సారాంశం. సరైన అనుమతిలేకుండా దేశంలో ఉంటే నిర్బంధించడంతోపాటు భవిష్యత్తులో వీసారాకుండాచేస్తామని హెచ్చరిక సందేశాల్లో అమెరికా విదేశాంగశాఖ వెల్లడించింది. వారంతా తమ దేశాలకు వెళ్లేందుకు సిబిపి హోమ్‌యాప్‌ను ఉపయోగించుకోవచ్చని వివరించింది.

# బొగ్గు రవాణాలో ఆల్ టైం రికార్డు

## ఒక్క రోజులో 3.25 లక్షల టన్నులు సప్లై

## సింగరేణి సిఎండి బలరామ్

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** సింగరేణి చరిత్రలో ఆల్ టైం రికార్డ్ నమోదైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క రోజులోనే 3.25 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసినట్లు సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడించారు. ఈ నెల 28వ తేదీన ఒకే రోజు మూడు షిఫ్టులలో కలిపి సింగరేణి మొత్తం మీద 3,25,243 టన్నుల బొగ్గును వినియోగదారులకు రవాణా చేసినట్లు వివరించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి శనివారం ఉదయం డైరెక్టర్లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనిలో రైల్వే రేకుల ద్వారా గత ఏడాదితో పోల్చితే అత్యధికంగా బొగ్గు రవాణా చేయటం కూడా మరో ఆల్ టైం రికార్డే నన్నారు. అందరూ సమష్టిగా కృషి చేయడం వల్లనే ఈ అరుదైన రికార్డు సాధ్యమైందనీ, ఇదే ఒరవడితో వర్షాకాలం వరకు అత్యధిక బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించి తద్వారా విద్యుత్ డిమాండ్ కు తగినంత బొగ్గును థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయాలన్నారు. రానున్న మూడు నెలల కాలంలో ఇదే విధంగా పని చేస్తూ వచ్చే ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 76 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధనకు కృషి చేయాలని తెలిపారు. దేశంలో విద్యుత్ డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుతున్నప్పటికీ నిరంతరాయంగా విద్యుత్ సరఫరాకు వీలుగా రాష్ట్రంతో పాటు, ఒప్పందం ఉన్న అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ప్రణాళికాబద్ధంగా, సరిపడా బొగ్గును సరఫరా చేయగలిగామన్నారు. ఫలితంగా గతంలో ఎన్నడూ లేనంతగా థర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద 7.24మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని గుర్తుచేశారు. రానున్న రోజుల్లోనూ ఇదే విధంగా అన్ని థర్మల్ కేంద్రాలకు సమృద్ధిగా బొగ్గు సరఫరా చేయడానికి సమష్టిగా కృషి చేయాలన్నారు. కాగా, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కొత్త గూడెం వెంకటేశ్ ఖని (వీకే) ఓపెన్ కాస్ట్‌కు పూర్తిస్థాయి పర్యావరణ అనుమతులు లభించాయన్నారు. ఈ మేరకు ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఎన్విరాన్మెంట్ అప్రైజల్ కమిటీ సమావేశంలో అనుమతులు లభించినట్లు వెల్లడించారు. వీకే ఓపెన్ కాస్ట్ ను అతి త్వరలో ప్రారంభించుకోబోతున్నామని, అనతి కాలంలోనే రొంపేడు ఓపెన్ కాస్టు (ఇల్లందు) గనికి కూడా అనుమతులు రానున్నాయని, కనుక వచ్చే ఏడాది నిర్దేశిత 76 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణరావు, ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, ఈడీ ఎస్‌డి ఎం.సుభానీ, జీఎంలు మనోహర్,రాజశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

# గుజరాత్ టైటాన్స్ ఆల్‌రౌండ్‌షో

## 36 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ ఓటమి

**అహ్మదాబాద్, మార్చి 29:** ఐపిఎల్ 2025 సీజన్‌లో 9వ మ్యాచ్‌లో గుజరాత్‌టైటాన్స్ ఆల్‌రౌండ్‌షో చూపించింది. ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 36 పరుగుల తేడాతో విజయం సాధించింది. 197 పరుగుల లక్ష్యఛేదనలో ముంబయి ఆరువికెట్ల నష్టానికి 160 పరుగులు మాత్రమే చేయగలిగింది. ముంబయి బ్యాటర్లలో సూర్యకుమార్‌యాదవ్48, తిలక్‌వర్మ 39లు మాత్రమే రాణించారు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్‌కృష్ణ రెండు, మహ్మద్ సిరాజ్‌రెండు, కగిసోరబాడ, సాయికిశోర్‌లు తలో వికెట్‌తీసారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లనష్టానికి 196 పరుగులుచేసింది. ఓపెనర్ సాయిసుదర్శన్ 41 బంతుల్లో 4 ఫోర్లు రెండుసిక్స్‌లతో 63 పరుగులుచేసి అర్థశతకంతో రాణించాడు. శుభ్‌మన్‌గిల్ 27 బంతుల్లో నాలుగుఫోర్లు ఒకసిక్స్‌తో 38 పరుగులుచేస్తే జోస్ బట్లర్ 24 బంతుల్లో ఐదుఫోర్లు ఒక సిక్స్‌తో 39 పరుగులుచేసి జట్టు విజయానికి దోహదంచేసారు. కగిసో రబాడ ఏడు, సాయికిశోర్ ఒకే ఒక్కపరుగుచేసినా నాటౌట్‌గా నిలిచారు. ఈమ్యాచ్‌లో ముంబయి జట్టులోపటిష్టమైన బ్యాటింగ్ లైనప్ ఉన్నప్పటికీ గుజరాత్ బౌలర్ల ధాటికి ఖంగుతిన్నారు. ఈసీజన్‌లోనే ముంబయి వరుసగా రెండో ఓటమిని చవిచూసింది. మరోవైపు గుజరాత్ టైటాన్స్ ఈసీజన్‌లో బోణికొట్టింది.

# త్వరలో విఐపి దర్శనాల వేళల్లో మార్పు!

>> చూస్తున్నారు. ఇటీవల జరిగిన టిటిడి పాలకమండలి సమావేశంలోనూ టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఈ విషయంగా ప్రయోగాత్మకంగా పరిశీలించి ఆ తరువాత పూర్తిస్థాయిలో అమలుచేస్తామని తెలిపారు.ఇప్పుడు ఉగాది పర్వదినం తరువాత తిరుమల ఆలయంలో విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో మార్పు అమలుచేయనున్నారు. ఇందుకోసం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కూడా సాఫ్ట్‌వేర్‌లో అప్లికేషన్స్ మార్పుచేయాలని ఐటి విభాగాన్ని ఆదేశించారు. ప్రస్తుతం సాధారణరోజుల్లో కూడా ఐదువేలమందివరకు విఐపి బ్రేక్ దర్శనాలు చేయిస్తున్నారు. వారాంతంలోనూ ఇదే సంఖ్య ఉండటంతో వేసవిసెలవుల్లో సామాన్యభక్తుల సంఖ్య రెట్టింపయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రానున్న మూడునెలలు విఐపి దర్శనాలను కుదించి సామాన్య భక్తులకు ఎక్కువగా దర్శనం చేయించాలని భావిస్తున్నారు. విఐపిలు స్వయంగా వస్తేనే బ్రేక్ దర్శనాలు కల్పించాలని, లేకుంటే ఐఎఎస్, ఐపిఎస్,ఐఆర్‌ఎస్ విభాగాల అధికారుల సిఫార్సు లేఖలు మూడునెలలు వరకు తగ్గించాలని చూస్తున్నారు. అంతేగాక వేసవిసెలవులు ముగిసే వరకు వారాంతం శుక్ర,శని,ఆదివారాల్లో విఐపి బ్రేక్ పూర్తిగా రద్దుచేయాలని ఆలోచన చేస్తున్నారు. ఏది ఏమైనా వేసవిసెలవులు పూర్తిగా అమలుకాకముందే శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాల్లో విఐపి బ్రేక్ దర్శనాల వేళలను మార్పుచేయనున్నారు. తిరుమలలో విఐపి బ్రేక్ దర్శనాల వేళలు ప్రోటోకాల్ విఐపి దర్శనాలు ఉదయం 5గంటలకు మొదలైతే, శుక్రవారం రోజు 6గంటలకు అనుమతినిస్తున్నారు. విఐపిల సిఫార్సు లేఖల ద్వారా టిక్కెట్లు కలిగిన భక్తులను ఆది,సోమ,మంగళ,బుధ వారాలు ఉదయం 6.30గంటలకు ,గురువారం 7.30గంటల ప్రాంతంలో, శుక్రవారం 8.30గంటలసమయంలో ఇలా అనుమతించనున్నారు. ఇలా వేర్వేరు సమయాలు అమలుకానున్నాయి. ఇప్పుడు విఐపి బ్రేక్ దర్శనాలతో సామాన్యభక్తుల సర్వదర్శనాల సమయం మరింత ఆలస్యమవుతోంది. గంటలుగంటలు కంపార్టుమెంట్లలో, క్యూలైన్లలో వేచివుండే సామాన్యభక్తులు శ్రీవారి దర్శనం ముగించేలోపు మరీ అసహనం చెందుతున్నారు. ప్రస్తుతం విఐపి బ్రేక్ దర్శనాల వేళలు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు అమలవుతున్నాయి. రానున్న రోజుల్లో విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని ప్రయోగాత్మకంగా ఉదయం 5గంటలకే ప్రారంభించేలా చూడనున్నారు. ఆచరణలో అమలుచేసి ఆ తరువాత పూర్తిస్థాయిలో అమలుచేయనున్నారు.

# మండుతున్న ఎండలు

>> ఉంటుందని అంచనా వేస్తోంది. రాష్ట్రంలో ప్రకాశం జిల్లా కొమరోలు, నంద్యాల, కమలాపురంలో అత్యధికంగా 42.5 డిగ్రీల మేర ఉష్ణోగ్రత రికార్డైంది. ఎస్ కోట, అనకాపల్లి, అన్నమయ్య జిల్లా రుద్రవరంలో 42 డిగ్రీలు, కర్నూలు జిల్లా కొసిగి, శ్రీకాకుళం జిల్లా మిళియాపుట్టు, సత్యసాయి జిల్లా తాడిమర్రి, సబ్బవరం, వీరఘట్టంలలో 41 డిగ్రీల చొప్పున నమోదయ్యాయి. అనంతపురం జిల్లా గుంతకల్లు, తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం, తిరుపతి,నెల్లూరు, చిత్తూరు, కృష్ణా జిల్లా మచిలీపట్నం, పలనాడు జిల్లా నరసరావుపేట, ఏలూరు తదితర ప్రాంతాల్లో 40 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు వడగాలులు, తీవ్ర ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జనాలు బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ఇంట్లో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు లేకుండా ఉండలేని పరిస్థితి నెలకొంది. ఇక ఏప్రిల్, మే నెలల్లో మండే సూర్యుడి భగభగలు అందరికీ తెలిసిందే.

# అమరావతిలో ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

>> ప్రభుత్వం రాష్ట్ర రాజధాని అమరావతికి తలమానికంగా చెబుతున్న ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఐకానిక్ బ్రిడ్జి ఏర్పాటుకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపొందించేందుకు అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ శనివారం టెండర్ ఉత్తర్వులు జారీ చేసింది. ఐకానిక్ బ్రిడ్జి డిపిఆర్ రూపొందించేందుకు ఏప్రిల్ 21 చివరి గడువుగా పేర్కొన్నారు. ఇదే రోజున టెండర్ బిడ్లు కూడా ఓపెన్ చేస్తారు.సాంకేతిక బిడ్లు తెరిచి గుత్తేదారును ఖరారు చేస్తారు. కృష్ణా నదిపై నిర్మించే ఈ ఐకానిక్ బ్రిడ్జితో జాతీయ రహదారి 65 తో కలుపుతారు. అలాగే జాతీయ రహదారిని అమరావతి నిర్మాణంలో భాగంగా ఉత్తరాన (ఎన్ 13) వ రహదారికి కనెక్ట్ చేస్తారు. ఇప్పటికే అమరావతిలో ఎన్13 రహదారికి టెండర్లు కూడా పిలిచారు.దీంతో ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి కూడా ప్రభుత్వం రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఐకానిక్ బ్రిడ్జి కి సంబంధించి ఇప్పటికే పలు ఆకృతులు పలు ప్రముఖ సంస్థలు రూపొందించాయి. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం ప్రాథమిక అంచనా వ్యయం 800 కోట్లుగా తెలుస్తోంది. డిపిఆర్ సిద్ధం చేస్తే ఎంత ఖర్చు అవుతుందనేది తెలియనుంది.

# మున్సిపల్ కార్పొరేషన్ అధికారులపై చర్యలు

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** మున్సిపల్ కార్పొరేషన్ నిర్లక్ష్యానికి కమర్షియల్ కోర్టు అధికారులు చర్యలకు దిగారు. 13 ఏళ్లుగా బిల్లులు చెల్లించలేదని కాంట్రాక్టర్ ఫిర్యాదు మేరకు కమర్షియల్ కోర్టు అధికారులు కమిషనర్‌బంగ్లా, డి ఆర్ ఆర్ స్టేడియంలకు అటాచ్ నోటీసులు అంటించారు. ప్రజలందరికీ తెలిసేలా దండోరా వేయించారు. బిల్లులు చెల్లించాలని ఇటీవల కార్పొరేషన్ కు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయినా వారు స్పందించకపోవడంతో కోర్టు అధికారులు చర్యలకు తీసుకున్నారు.

# మట్టి పాత్రలు వాడండి

## ఆరోగ్యాన్ని రక్షించుకోండి

### గవర్నర్,సిఎం,మంత్రులకు మట్టి పాత్రలను పంపిణీ చేసిన బీసీ సంక్షేమ శాఖ

**హైదరాబాద్,మార్చి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రజలు మట్టి పాత్రలను వాడి ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మట్టిపాత్రలను ఉపయోగించి కుల వృత్తులను కాపాడాలని మంత్రి పిలుపునిచ్చారు. విశ్వావసు నామ ఉగాది పండగ సందర్భంగా శాలివాహన కుమ్మరి సంఘం, బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతోపాటు మంత్రులు ఇతర ముఖ్య నేతలకు ఉగాది పండగకు ఉపయోగపడే కుండ, మట్టి పాత్రలను మంత్రి పంపిణీ చేశారు. మట్టి పాత్రల్లో .. మట్టి కుండా, వాటర్ బాటిల్, జగ్, కప్స్ ఉన్నాయి. ప్రతి ఒక్కరూ ఈ ఉగాది నుండి మట్టి పాత్రలను వాడాలని.. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ.. కుల వృత్తులను ప్రోత్సహించాలని సూచించారు.

**తెలుగు ప్రజలందరికీ విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు: మంత్రి పొన్నం ప్రభాకర్**

తెలుగు ప్రజలందరికీ విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలను తెలిపారు బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ విశ్వావసు నామ ఉగాది పండగ సందర్భంగా .. అందరికీ శుభం జరగాలని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ఆశీర్వాదం కోరుతున్నానని తెలిపారు. ప్రజా పాలనలో తీసుకున్న అనేక కార్యక్రమాలు ప్రజల బాగు కొరకు ప్రజలకు మంచి జరగాలని భవిష్యత్ పునాది ఉగాది పండగ ఉండాలన్నారు. ఉగాది పండగ పూట సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభిస్తున్నామని.. ప్రజా పాలన ప్రభుత్వంలో అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. సంక్షేమము- అభివృద్ధి జోడెద్దుల లాగా కార్యక్రమాలు జరుగుతున్నాయని.. ప్రజలంతా పాడి పంటలతో, సమృద్ధి వర్షాలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు మంత్రి తెలిపారు. ప్రజలందరికీ వృత్తి పరంగా, వ్యవహార పరంగా తెలంగాణ రైజింగ్ తెలంగాణగా ముందుకు కొనసాగాలని.. ఉగాది పండగ మన అందరికీ శుభం కలగాలని ఈ విశ్వావసు నామ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# రెడ్‌బుక్ పేరు వింటేనే కొందరికి గుండెపోటు

>> లోకేశ్, హోం మంత్రి అనిత హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఎగురవేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి చంద్రబాబు, నారా లోకేశ్, పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నివాళి అర్పించారు.మంత్రి లోకేశ్ మాట్లాడుతూ పార్టీలో సంస్కరణలపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. 3 సార్లు ఒకే పదవిలో ఉన్న వారు ఆ తర్వాత స్థాయికి వెళ్లాలి లేదా బ్రేక్ తీసుకోవాలన్నారు. 4 సార్లు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న తన నుంచే ఈ సంస్కరణ ప్రారంభించాలని పార్టీ అధినేత చంద్రబాబుకు ప్రతిపాదించారు.ఎటువంటి కష్టనష్టాలకు తట్టుకున్న పార్టీ మనది ఈ కామెడీ పీస్‌లకు మనం భయపడతామా. నలుగురు ఎమ్మెల్యేలను లాక్కుంటే ప్రతిపక్షం పోతుందన్న వ్యక్తికి నేడు ఆ స్థానం కూడా దక్కకుండా చేసిన ఘనత మనది. తెలుగుదేశం పార్టీ ఎన్నో ఏళ్లు కొనసాగాలి దాని కోసం యువరక్తం కావాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. సీనియర్లు, జూనియర్లకు సమ ప్రాధాన్యం ఇస్తామన్న ఆయన పని చేసే వారికి మాత్రమే ప్రమోషన్లు ఉంటాయని వెల్లడించారు. రెడ్ బుక్ పేరు వింటేనే కొందరికి గుండెపోటు వస్తోందని, ఇంకొందరు బాత్ రూమ్‌ల్లో జారిపడుతు న్నారని విమర్శించారు. ఇగోలు, అధికార గర్వం పక్కన పెట్టి అంతా కలసికట్టుగా పని చేద్దామని శ్రేణులకు లోకేశ్ పిలుపునిచ్చారు.

# 17మంది మావోయిస్టులు హతం

>> ఎస్ జడ్ సిఎం సభ్యుడు జగదీష్ ఆలియాస్ బుధా శనివారం జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందటంతో ఉద్యమంలో ఆయన ప్రస్థానం నేటితో ముగిసింది.సుక్మా జిల్లా కుకనార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పిట్టేడబ్బా గ్రామానికి చెందిన జగదీష్ పార్టీ చురుగ్గా పనిచేసే వాడని ప్రస్తుతం దర్భా డివిజన్ ఇంచార్జ్ పనిచేస్తున్నాడు.ఇతని తలపై చత్తీస్‌గఢ్ లో 25 లక్షల రివార్డు ఉంది.భద్రతా బలగాలపై జరిపిన పలు కేసుల్లో నిందుతుడిగా ఉన్నాడు.

జీరామ్ ఊచకోత కేసులో 2023లో సుక్మా జిల్లాలోని అరన్ పూర్ లో డిఆర్జీ బలగాలపై దాడి చేసిన ఘటనలో నిందుతుడిగా ఉన్నాడని ఇతనిపై చత్తీస ఘఢ్ లో వివిధ పోలీస్ స్టేషన్లలో 12 కేసులు ఉన్నట్లు సుక్మా ఎస్పీ కిరణ్ చావాన్ తెలిపారు.నక్సల్ జరిపిన కాల్పుల్లో గాయపడిన భద్రతా బలగాలను హుటాహుటిన అంబులెన్స్ సాయంతో స్థానికంగా ఉన్న వైద్యశాలకు తరలించి అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం రాయ్ పూర్ తరలించారు.గాయపడిన జనాన్ల అరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలిపారు.

**పట్టుబడిన ఆయుధాలు**

నక్సల్స్ పై భద్రతా బలగాలు జరిపిన దాడిలో మావోయిస్టు లకు చెందిన ఆయుధాలు లభ్యమయ్యాయి. ఏకే 47, ఇన్సాస్ రైఫిల్ 303 రైఫిల్ రాకెట్ లాంఛర్స్ బిజీఎల్ రైఫిల్ పేలుడు సామాగ్రీ ఇతర వస్తువులను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.ఈ ఆపరేషన్ సుక్మా డిఆర్జీ సిఆర్పీఎఫ్ 159బిఎన్ కంపెనీ జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి.



శనివారం మంగళగిరిలో టిడిపి పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు

# సంక్షోభాలెదురైనా..ముందుకే

కార్యకర్తల చుట్టూ తిరిగే నాయకులకు పార్టీ అండగా ఉంటుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. రాష్ట్ర జనాభాను పెంచుకోవాల్సిన అవసరం ఉం దని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. కనీసం ఇద్దరు పిల్లలకు తక్కువ కాకుండా దంపతులు ఆలోచన చేయాలని కోరారు. పేదరికం లేని సమాజం కోసం పీ4, మార్గదర్శిబంగారు కుటుంబం తీసుకొస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. సంపద సృష్టించాలి, ఆ సంపద పేదలకు చేరాలనేదే తన లక్ష్యమన్నారు. అట్టడుగున ఉన్నవారిని సంపన్నులు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేస్తే తెలుగుదేశం పార్టీకి తిరుగు ఉండదని సీఎం చంద్రబాబు శ్రేణులకు సూచించారు. ఆడపడు చులకు అండగా నిలిచిందని, రైతన్నల కన్నీరు తుడిచి, వెన్నంటే ఉన్న జెండా అని సీఎం కొనియాడారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాజకీయానికి అర్థం మార్చిన జెండా, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం తెచ్చిన జెండా అని అన్నారు. భావితరాల భవిష్యత్తుకు అండగా నిలిచే పాలసీలు తెచ్చిన జెండా మన పసుపు జెండా అని చంద్రబాబు కొనియాడారు. దేశంలో మరే రాజకీయ పార్టీ కూడా తెలుగుదేశం స్థాయిలో ప్రజల జీవితాలను ప్రభావితం చేయలేదని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ముందు, ఆ తరువాత అని ప్రతి ఒక్కరు గుర్తించే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ప్రజల జీవితాల్లో ఆ స్థాయి మార్పులు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగు దేశమ న్నారు. కోటికి పైగా సభ్యత్వాలతో అసాధారణ రికార్డును సృష్టించి, తెలుగువాడి పౌరుషంలా రెపరెపలాడుతున్న మన తెలుగు దేశం జెండాకు, ఆ జెండా మోస్తున్న కార్యకర్తలకు, నాయకులకు సెల్యూట్ చేస్తూ, చారిత్రాత్మక దినమైన నేటి రోజున ప్రజా సేవకు పునరంకితం అవుతామని సంకల్పం చేశారు. జై తెలుగుదేశం, జోహార్ ఎన్టీఆర్ అని చంద్రబాబు నినదించారు. ఏప్రిల్‌లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే మేలో తల్లికి వందనం పథకం అమలులోకి తీసుకువస్తామని తెలిపారు. అంతేకాకుండా రేపు మరో చరిత్రకు శ్రీకారం చుట్టబో తున్నామని చెప్పారు. పేదరికం లేని సమాజం కోసం పీ4, మార్గదర్శి బంగారు కుటుంబం తీసుకొస్తున్నామని తెలిపారు. ఏపీని అప్పుల కుప్పగా మార్చి వెళ్లారని మండిపడ్డారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెట్టాలని ఆలోచించామని.. రాష్ట్రం కోసం జనసేన, బీజేపీతో జతకట్టామని తెలిపారు. 93 శాతం స్ట్రయిక్ రేట్‌తో అద్భుత విజయం సాధించామని.. నాడు టీడీపీ చేసిన పనులతో ఇప్పుడు తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందన్నారు. ఐటీ విప్లవాన్ని తీసుకొచ్చింది తెలుగుదేశం పార్టీయే అని చెప్పుకొచ్చారు. 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు చేసిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, చంద్రబాబు నాయుడు పార్టీ ప్రధాన కార్యదర్శి, ఐటీ విద్య శాఖల మంత్రి నారా లోకేష్ టీడీపీ కేంద్ర కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావునివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం దేదీప్యమానంగా వెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం, నిబద్ధత, త్యాగగుణమేనని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీని అభివృద్ధి చేసి నెంబర్ 1గా నిలబెడతానని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యత తనదన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసేవారికి అండగా ఉంటానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. టీడీపీ ఏపీఅధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు,వర్ల రామయ్య,హోంమంత్రి అనిత, విద్యామంత్రి నారా లోకేష్,కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్,కొనకళ్ళ నారాయణ తదితరులుసభలో పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవాలు

## ఆడియో విడుదల చేసిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

## అట్లూరిని ప్రశంసించిన పార్టీ శ్రేణులు

**విశాఖపట్నం, మార్చి 29, ప్రభాత వార్త :** తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం పార్టీ కార్యాలయంలో అట్టహాసంగా జరిగింది. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అట్లూరి నారాయణరావు రూపొందించిన ఆడియో సీడీలను రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అట్లూరి ని పలువురు పార్టీ నాయకులు ప్రశంసలతో



ముంచెత్తారు. పార్టీ ని వాడుకుని పైకి ఎదిగిన వారు ఉన్నారు. కానీ పార్టీ అభివృద్ధికి సొంత నిధులు వెచ్చించే వారు అతి కొద్దిమందిలో అట్లూరి అగ్రభాగాన నిలుస్తారని కొనియాడారు. చాలామంది కార్యక్రమాలు జిల్లా స్థాయిలో చేపడతారని, కానీ అట్లూరి మాత్రం పార్టీ కార్యక్రమం ఏదైనా రాష్ట్ర స్థాయిలో చేపడతారని అన్నారు. పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు, లోకేష్ వరకూ అందరికీ సేవలు అందించిన చరిత్ర అట్లూరి కి ఉంది. నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావడానికి అట్లూరి కృషి చేశారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ ని అంటిపెట్టుకుని ఉండేవారు అతి తక్కువ మంది ఉంటారని, వారిలో అట్లూరి ది ప్రథమ స్థానం అని కొనియాడారు. ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ కన్వీనర్ గా అట్లూరి నారాయణరావు పోషించిన పాత్ర కూడా చిన్నదేమీ కాదని, అందుకే ఆయన అటు నందమూరి కుటుంబానికి ఇటు నారా కుటుంబానికి ఆత్మీయులు కాగలిగారని ప్రశంసించారు.

## వారం - వర్జ్యం

తేది : 30-03-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
పాడ్యమి మ.12.49
రేవతి సా.4.53
వర్జ్యం ఉ.10.14-11.39
దు.సా.4.39-5.28
శుభసమయం : ఉ.8.15-8.50
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ సభ్యులతో సఖ్యత. ప్రయాణాలు లాభిస్తాయి. కొత్త పనులు చేపడతారు.

**వృషభం:** దూరప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు.ఒక సంఘటన ఆశ్చర్య పరుస్తుంది.ఇంటా బయటా అనుకూలం.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహపరుస్తాయి. ఆరోగ్య సమస్యలు చికాకుపెడతాయి.

**కర్కాటకం :** ఆదాయం పెరుగుతుంది. వ్యవహారాలలో పురోగతి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**సింహం:** కొత్త మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు.

**కన్య :** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**తుల :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సోదరుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు.

**వృశ్చికం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. అనారోగ్యం, ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు:** వాహనయోగం. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది.

**మకరం:** శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** ప్రయాణాలు ముందుకు సాగవు. ఆలోచనలు కలిసి రావు. అనారోగ్యం, ఔషధ సేవనం.

**మీనం:** ఆదాయం కంటే ఖర్చులు అధికంగా ఉంటాయి. ఇంటా బయటా ప్రోత్సాహం. ఇతరుల విషయాలలో జోక్యం వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

30-03Pg3exHMNWJQEPSV.qxd:30-03Pg3exHMNWJQEPSV.qxd 01/01/01 9:58 AM Page 1



# ఉపాధి కూలీల కనీస వేతనం రూ.307

**విజయవాడ మార్చి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులకు హాజరయ్యే కూలీలకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో కనీస వేతనం రూ.307 గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024-25 సంవత్సరం కంటే రూ.7 అదనంగా పెంచింది. రాష్ట్రంలో ఏప్రిల్ 1 నుంచి పెంచిన కొత్త వేతనం అమల్లోకి వస్తుందని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఉపాధి పథకంలో కూలీలకు కేంద్రం ఏటా కనీస వేతనం రాష్ట్రాల వారీగా ప్రకటిస్తుంది. ఈ మొత్తాన్ని చేరుకునే కూలీల సంఖ్య వేళ్లపై లెక్కించే పరిస్థితి. 2024-25 లో కనీస వేతనం 300గా ప్రకటించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు సగటున రూ.260 గా ఉంది.

# కరాటం జలాశయంలో ఇద్దరు యువకులు మృతి

**జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త :** కరాటం కృష్ణ మూర్తి జలాశయం కుడి కాలువలో పడి ఇరువురు యువకులు శనివారం మృతి చెందారు. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన కాసర గౌడ వంశీ సుబ్రహ్మణ్యం (25),రామ నారాయణ వంశీకృష్ణ (23) అనే యువకులు స్నానానికి దిగి ప్రమాదవశాత్తు మునిగి పోయారు. సమాచారం తెలుసుకున్న లక్కవరం పోలీసులు యువకుల యొక్క ఆచూకీ తెలుసు కొని కేసు నమోదు చేశారు. సుబ్రహ్మణ్యం మేస్త్రిగా పనిచేస్తుండగా వంశీకృష్ణ ఖాళీగానే ఉంటున్నాడు.కుటుంబాన్ని ఆసరాగా నిలబడే యువకులు చనిపోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరు అయ్యారు.మృతదేహాలను పోస్ట్‌మార్టంకు పంపారు.



# మినీ ట్రక్కు, కారు ఢీ

## - ఇద్దరు మృతి, నలుగురికి గాయాలు

**వరికుంటపాడు (నెల్లూరు), మార్చి 29, ప్రభాతవార్త :** 565 జాతీయ రహదారిపై మినీ ట్రక్కు, కారు కొట్టిన ఘటనలో ఇద్దరు మృతి చెందగా, ఐదుగురికి తీవ్ర గాయాలైన సంఘటన వరికుంటపాడు పోలీసు స్టేషన్ సమీపంలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. ఎస్సై రఘునాథ్ తెలిపిన వివరాల మేరకు ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలం, బట్టుపల్లి గ్రామానికి చెందిన కుటుంబం, నెల్లూరు జిల్లా కలువాయిలో కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తుండగా, విజయవాడ నుండి కదిరికి బంతిపూల కోసం వెళ్తున్న మినీ ట్రక్కు వరికుంటపాడు పోలీసు స్టేషన్ సమీపంలో ప్రమాదవశాత్తు కారు ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న బట్టే కొండమ్మ(50), బోనం వీరబ్రహ్మం(19) మృతి చెందారు. మిగిలిన 4 మందికి తీవ్ర గాయాలు కాగా 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఉదయగిరి, పామూరు వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# రైల్వే పదోన్నతుల ఎంపికలో అక్రమాలకు చెక్

**గుంతకల్లు రైల్వే,మార్చి 29,ప్రభాతవార్త** భారతీయ రైల్వేలో పనిచేస్తున్న సిబ్బందికి పదోన్నతులు కల్పించే డిపార్ట్‌మెంటల్ పరీక్షల ఎంపికలో అక్రమాలకు చెక్‌పెడుతూ రైల్వేబోర్డు తాజాగా నూతన సంస్కరణలను అమలులోకి తీసుకొచ్చింది. పాత విధానాన్ని స్వస్తిచెప్పి నూతన విధానాన్ని అమలుకు తెచ్చింది. దేశవ్యాప్తంగా రైల్వేలోని అన్ని విభాగాలలో ఇకపై నిర్వహించే డిపార్ట్‌మెంటల్ పదోన్నతుల నియామకాల ఫలితాలను ఆయా రైల్వే జోన్‌లు, ఉత్పత్తి కర్మాగారాలకు చెందిన హెచ్‌ఆర్‌డి ఉన్నతాధికారులు,ఆయా రైల్వే జోన్‌లకు చెందిన ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్‌లు తుది ఫలితాలు వెల్లడించే ముందు పర్సనల్‌గా సంతకం చేసి ఆమోదించాల్సి ఉంటుంది. ఈ మధ్యకాలంలో వివిధ రైల్వేజోన్‌లలోని కొన్ని డివిజన్‌లలో పదోన్నతుల నియామకాల ప్రక్రియలో అవినీతి ఆరోపణలు వస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే. తూర్పు మధ్య రైల్వేజోన్ పరిధిలోని మొగల్ సరాయ్ డివిజన్‌లో సిఎల్‌ఐల పదోన్నతుల పరీక్షలో అవినీతి, అక్రమాలు జరగడం, బాధ్యులైన ఇద్దరు ఉన్నతాధికారులు, 17మంది లోకో పైలట్లతో సహా 26మందిని సిబిఐ అరెస్టు చేయడంతో, వ్యవహారం కాస్త బట్టబయలు ఆయిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన రైల్వే బోర్డు ఈ ఏడాది మార్చి 4కి ముందు నిర్వహించిన డిపార్ట్‌మెంటల్ పరీక్షలన్నింటిని రద్దు చేసి వాటి నిర్వహణ బాధ్యతలను ఆర్‌ఆర్‌బిల ద్వారా సిబిటి విధానంలో పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. అయితే కార్మిక సంఘాల నుంచి వస్తున్న ఒత్తిడికి తలొగ్గిన రైల్వే బోర్డు దేశవ్యాప్తంగా 17రైల్వే జోన్‌లు,మరో 6ఉత్పత్తి కర్మాగారాలలో పెండింగ్‌లో ఉన్న 266పదోన్నతుల నియామకాల ప్రక్రియను సజావుగా సాగేందుకు ప్రిన్సిపల్ సిపిఓలు అంతిమంగా నిర్ణయం తీసుకొని తది ఫలితాలను తమ స్వీయ సంతకంచేసాకే తదుపరి ప్రక్రియ ముందుకు వెళ్తుంది. ఈ మేరకు ఆయా రైల్వే జోన్‌లో జనరల్ మేనేజర్(పర్సనల్)లకు రైల్వే బోర్డు ఆదేశించింది.



పార్టీ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్సీ ఎస్‌సివి నాయుడు

# సమాజ సేవే లక్ష్యంగా

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**శ్రీకాళహస్తి,మార్చి 29 ప్రభాతవార్త** సమాజసేవే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావించిందని మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు అన్నారు.శనివారం ఆయన పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి పూజలు జరిపారు. 1983లో ఎన్‌టిఆర్ రాజకీయాల్లో ప్రభంజనం సృష్టిస్తూ పార్టీని స్థాపించి భారతదేశ రాజకీయ చరిత్రలో సరికొత్త ప్రభంజనం సృష్టించారన్నారు. పార్టీ ఏర్పాటు చేసిన నెలల్లోనే విజయబావుటా ఎగురవేసిన ఘనత ఎన్‌టిఆర్‌ది అన్నారు. మళ్ళీ గత ఏడాది జరిగిన ఎన్నికల్లో రాజకీయ చతురత కల్గిన మేధావి నారాచంద్రబాబు నాయుడు సారధ్యంలో నభూతో అన్నట్లు 175కి 164 స్థానాల్లో విజయం సాధించి రికార్డు సృష్టించారని వివరిం చారు. ఆది నుంచి తెలుగుదేశం జెండా నిరుపేదలకు అండగా సాగుతుందన్నారు. చంద్రబాబునాయుడు నాయకత్వంలో పార్టీ ప్రజాదరణ పొందుతోందన్నారు. పార్టీకి కార్యకర్తలే వెన్నుముకగా సాగుతుందన్నారు. కూడు,గుడ్డ,గూడు నినాదంతో ప్రజల గుండెల్లో నిలిచిన పార్టీ నేడు యువతకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగిస్తున్నారని వివరించారు. మహోన్నత భావజాలాలు కల్గిన నాయకుడు చంద్రబాబునాయుడు అని నేడు సాంకేతిక పరిజ్ఞానానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తూ చదువు కున్న వారికి ఉపాధి లక్ష్యంగా పరిపాలనను సాగిస్తున్నారని ఆంధ్ర దేశ సర్వతోముఖాభివృద్ధికి పారిశ్రామికీకరణకు ఆయన కంకణం కట్టుకొని పని చేస్తున్నారని వివరించారు. ఇక యువతకు ఆదర్శంగా యువ నాయకుడు నారాలోకేష్ ఆహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఐదేళ్ళు బూజుపట్టించిన విద్యావ్యవస్థను గాడిన పెట్టడానికి ఆయన పడుతున్న శ్రమ ఇంతా అంతా కాదన్నారు. ఇద్దరు నాయకులను ఆదర్శంగా తీసుకొని స్వార్థరహితంగా పార్టీ కోసం సమాజం కోసం పని చేద్దామని ఎస్‌సివి నాయుడు పిలుపు నిచ్చారు.ఎస్‌సివి నాయుడు తో పాటు మరో మాజీ శాసనసభ్యుడు సత్రవాడ మునిరామయ్య, ఎస్‌సివి దిలీప్, నారాయణ యాదవ్, ప్రకాష్ నాయుడు, అంజూరు సుధాకర్, ప్రసాద్‌నాయుడు పాల్గొన్నారు.

# ఢిల్లీలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాలు

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాలను ఆ పార్టీ ఎంపీలు ఢిల్లీలో ఘనంగా జరుపుకున్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు నివాసంలో నిర్వహించిన వేడుకల్లో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు సహా టీడీపీ ఎంపీలు పాల్గొన్నారు. పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి పరస్పరం తినిపించుకున్నారు. అనంతరం కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు మీడియాతో మాట్లాడుతూ ఖిఖిఎన్టీఆర్ స్ఫూర్తి, చంద్రబాబు దార్శనికత, లోకేశ్ పట్టుదల, కార్యకర్తల కష్టం వల్ల టీడీపీ దేశంలోనే కీలకపాత్ర పోషించే స్థితికి చేరింది. ఎలాంటి కష్టాలు వచ్చినా టీడీపీ తట్టుకొని నిలబడింది. చంద్రబాబు నాయకత్వంలో కలిసికట్టుగా ముందుకెళ్తున్నాం. బడుగు, బలహీన వర్గాలను ఆదుకుంటున్న పార్టీ తెలుగుదేశం. తెలుగుదేశం పార్టీ మాకు కన్నతల్లి వంటిది. ఎన్నో సవాళ్లు, కష్టాలను అధిగమిస్తూ ముందుకెళ్తున్నాం. దేశ రాజకీయాల్లోనే టీడీపీ కీలకపాత్ర పోషిస్తోంది. తెలుగువాళ్లు ఎక్కడున్నా పార్టీ అక్కున చేర్చుకుంటోంది. విజన్ 2047 స్వర్ణాంధ్రతో కొత్త అభివృద్ధికి నాంది పలుకుతున్నాం. 9 నెలల కాలంలో రాష్ట్రానికి కేంద్రం సహకారం అందిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు కొత్త వెలుగు చూస్తున్నారు. కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటాం. కార్యకర్తలే పార్టీని నడిపించే రథసారథుల అని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు.

# మచిలీపట్నం-ధర్మవరం ఎక్స్‌ప్రెస్ అనంతపురం వరకే

**గుంతకల్లు రైల్వే,మార్చి 29,ప్రభాతవార్త** సీమాంధ్రలో మచిలీపట్నం-ధర్మవరం- మచిలీ పట్నం మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ వరకు అనంతపురం-మచిలీపట్నం-అనంతపురం మధ్య మాత్రమే నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లోని ధర్మవరం రైల్వే స్టేషన్‌లో 5వ నెంబర్ ప్లాట్‌ఫామ్‌లో జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పన పనుల కారణంగా మచిలీపట్నం నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 17215ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 31నుంచి ఏప్రిల్ 30వరకు అలాగే ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17216ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 1నుంచి మే 1వరకు మచిలీ పట్నం-అనంతపురం-మచిలీపట్నం మధ్య మాత్రమే నడుపుతున్నట్లు తెలిపారు.

# పరివారదేవతలకు అభిషేకాలు, శనీశ్వరునికి విశేషాభిషేకాలు

**శ్రీకాళహస్తి, మార్చి 29 ప్రభాతవార్త** శనిగ్రహం కుంభరాశి నుంచి మీనరాశికి ప్రవేశించే సందర్భంగా ఉత్తర భాద్ర నక్షత్రముతో కూడిన శనివారం మరియు అమావాస్య అయినందువల్ల శనీశ్వరునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభిషేక టిక్కెట్లు ఒక్కొక్కటి రూ.300లు తెలిపారు. ఉభిషేకాలు ఉదయం 10 మరియు సాయంత్రం 5గంటలకు నిర్వహించారు. కిట కిట లాడిన శనీశ్వరాలయం ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక శనివారం సందర్భంగా శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు, అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహు కేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళకళ లాడింది. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసాక ఒక్క సారిగా శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయు లింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్య భక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది.




# మున్సిపల్ ఉపాధ్యాయుల దీర్ఘకాల సమస్యలను పరిష్కరించాలి

## - విద్యాకమీషనర్‌కు 17న జరిగే ధర్నా నోటీసు అందించిన పిఎంటిఎఫ్

**గుంటూరు విద్య,మార్చి 29,ప్రభాతవార్త :** మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై ప్రత్యక్ష పోరాటానికి సిద్ధపడుతూ శనివారం విద్యాశాఖ కమీషనర్ కి ప్రొగ్రెసివ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పిఎంటిఎఫ్) రాష్ట్ర నాయకత్వం విద్యాశాఖ కమీషనర్‌కు ధర్నా నోటీసును అందజేశారు.ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ పరిధిలో ఉన్న మున్సిపల ఉపాధ్యాయుల న్యాయబద్ధమైన సమస్యలను ఎన్నో సంవత్సరాలుగా ఎన్నో ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ ప్రభుత్వం సంబంధిత అధికారుల నుండి సరైన స్పందన లేకపోవడంతో న్యాయబద్ధమైన మున్సిపల్ ఉపాధ్యాయుల హక్కుల సాధనకై కమీషనర్ కార్యాలయం, ఆత్మకూరు,విజయవాడ ఎదుట ఏప్రిల్ 17న ధర్నా చేయడానికి ధర్నా నోటీసులను, డిమాండ్‌ల వినతిపత్రాన్ని కమీషనర్‌కు పిఎంటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరావు,సుమంత్‌లు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...1975 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ అమలుచేయాలని,జీవో నెంబర్ 84అమలు జరగాలి,జీవో నెంబర్ 84(24- 06-2022) ప్రకారం మున్సి పల్ ఉపాధ్యాయులకు స్కూల్ ఎడ్యుకేషన్ లోఉన్న అందరూ ఉపాధ్యాయుల మాదిరిగా సమాన పదోన్నతులు మరియు ఇతర సరీ్వసు అవకాశాలు కల్పించాలి. మున్సిపల్ పాఠశాలల అప్ గ్రేడేషన్ అండ్ పోస్టుల మంజూరు చేయాలి, మున్సిపల్ ఉర్దూ ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారం చేయాలి అని కోరారు .మున్సిపల్ పరిధిలోని ఇతర యాజమాన్య పాఠశాలల విలీన ప్రక్రియను పున:ప్రారంభించాలి. మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయుల తదుపరి పదోన్నతుల అవకాశాలు కల్పించాలి,మునిసిపల్ ఉపాధ్యాయులకు అంతర్ జిల్లా బదిలీలను అమలు చేయాలి, పదోన్నతులల్లో 70:30 నిష్పత్తిని పాటించాలి, మున్సిపల్ టీచర్లకు ఏంఈవో -2 పదోన్నతులు కల్పించాలని కమిషనర్‌ను వినతిపత్రం ద్వారా కోరారు.జిపిఎఫ్ ఖాతాలను ప్రారంభించాలి,వర్క్ అడ్జస్టెమెంట్ పేరుతో మున్సిపల్ టీచర్లను అన్యాయంగా ఇతర యాజమాన్యాలకు వైస్ వెర్సా బదిలీ చేయడాన్ని నిలిపివేయాలని కోరారు.మంత్రులకు ఉన్నతాధి కారులకు గతంలో వినతిపత్రాలు సమస్యల పరిష్కారం పై ఇచ్చామని రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు.



ధర్నాకు సంబంధించి నోటీసును రాష్ట్రపాఠశాల విద్యాశాఖ కమీషనర్‌కు అందజేస్తున్న ప్రొగ్రెసివ్ మున్సిపల్ టీచర్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షు

# 86మందికి కళారత్న,116 మంది ఉగాది పురస్కారాలుననేడు విజయవాడలో ప్రదానం

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం ఆరేళ్ళ తరువాత ఉగాది పురస్కారాలను ప్రకటించింది.2018లో ఏపీ ప్రభుత్వం ఉగాది పురస్కారాలను అందజేసింది.తరువాత సంవత్సరం నుంచి ఈ పురస్కారాలు ఇవ్వలేదు.ఈ పర్యాయం ఉగాది పురస్కారాలు ప్రకటించడంతో పలువురు కవులు,కళాకారులు,చిత్రకారులు,పాత్రికేయులు ఈ అవార్డులపట్ల ఆసక్తి చూపారు.దీనికి తోడుగా సృజనాత్మక,సంస్కృతిక శాఖ గతంలో ఉగాది పురస్కారాలు ఇచ్చిన వారికి ఈ ఏడాది ఇవ్వమని ప్రకటించడంతో పలువురిలో ఈ అవార్డులపై ఆసక్తి పెరిగింది.అయితే ఈ ఎంపిక కమిటీ ఈ నిబంధనను పాటించలేదు.వరుసగా రెండు నుంచి నాలుగు పర్యాయాలు ఈ పురస్కారాలను అందుకున్న వారికే ఇచ్చారు. అయినప్పటికి ఆరేళ్ళ తరువాత పురస్కారాలు ప్రకటించడం సంతోషం కలిగిస్తోందని పలు వ్యాఖ్యానిస్తున్నారు.కళరత్న అవార్డులు పొందిన వారిలో డాక్టర్ కృత్తివెంటి శ్రీనివాసరావు, ఆచార్య శలాకా రఘునంద,గుత్తికొండ సుబ్బా రావు, నశీర్ అహ్మద్,దాట్ల దేవానంద రాజు,రాగినేని సత్య నారాయణ(రసరాజు)జెఎస్ మూర్తి,ఆముదాల మురళీ,డాక్టర్ వీఆర్ రసని,బోయి హైమవతి, నందివెలుగు ముకంటేశ్వరరావు, మెండపు ప్రసాద్, ఎస్వీరామారావు. డాక్టర్ కంపెల్ల రవిచంద్రన్,డాక్టర్ ఓటేటి పార్వతీశం,మన్నె శ్రీనివాసరావు,బొర్ర గోవర్ధన్, బివి పద్మనాభం, పోపూరి గౌరీనాథ్, డాక్టర్ ద్వారం లక్ష్మి,డాక్టర్: సాదుల మునిరత్నం, పారుపల్లి శ్రీరంగనాథ్, ప్రొపెసర్ కె,సరస్వతి, పాలగుమ్మి రాజగోపాల్, మల్లాది బ్రదర్స్, కుమార సూర్యనారాయణ, పసుమర్తి వెంకటేశ్వరశర్మ, పార్వతి రామచంద్రన్,పిల్లా ఉమా మహేశ్వరపాత్రుడు, డాక్టర్ ఖాజా వెంకట సుబ్రహ్మణ్యం,.శ్రీమతి సాయి సౌజన్య శ్రీనివాస్,,డాక్టర్ ఎస్, ఉషారాణి, వి.మాధవ్ రావు, సుంకర చలపతిరావు, విజయకుమార్ సోమంచి, టీవీ రావు, కాటూరి వెంకటేశ్వరరావు, దోర్నాల హరిబాబు, కావూరి సత్యనారాయణ, పట్టి ఓబులయ్య,సింగంశెట్టు ఆరుణకుమారి తదితర 86 మందికి కళారత్నను ప్రకటించారు. 116మంది ఉగాది పురస్కారాలు ప్రకటించారు. విజయవాడ శ్రీతుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఈ నెల30 మంత్రి కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో ఉత్సవాల్లో సీఎం అందజేస్తారు.

# నడిరోడ్డుపై చెలరేగిన మంటలు

## - ఆక్సిజన్ ట్యాంకర్‌ను ఢీకొన్న లారీ

**బంగారుపాళ్యం, మార్చి 29 ప్రభాతవార్త:** చెన్నై-బెంగళూరు జాతీయ రహదారి కెజి సత్రం సమీపంలో శనివారం జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో రహదారిపై మంటలు ఎగిసిపడ్డాయి. ముందు వెళ్తున్న ఆక్సిజన్ ట్యాంకర్‌ను అతి వేగంగా లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆక్సిజన్ ట్యాంకర్ నుండి ఆక్సిజన్ వాయువు లీక్ కావడంతో మంటలు చెలరేగాయి. లారీలో వెళ్తున్న కొత్త ఆటోలు రోడ్డుపై పడ్డాయి. సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కత్తి శ్రీనివాసులు వెల్లడించిన వివరాల మేరకు మహారాష్ట్ర బారామతి నుండి తమిళనాడు కాంచీపురంకు నూతనంగా తయారైన ఆటోలను వెళ్తున్న లారీ ముందు వెళ్తున్న ఆక్సిజన్ సిలెండర్ల ట్యాంకర్‌ను అతివేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో బారామతికి చెందిన లారీ డ్రైవర్ జావేద్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన జావేద్‌ను చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ అతివేగంగా ఆక్సిజన్ సిలెండర్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో గ్యాస్ లీక్ అయి రహదారిపై మంటలు చెలరేగాయి. చిత్తూరు నుండి అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలం చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ మేరకు ఇన్స్‌పెక్టర్ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

# సీమాంధ్ర మీదుగా నర్సాపూర్, అరిసికెర మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మార్చి 29,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సీమాంధ్ర మీదుగా నర్సాపూర్-అరిసికెర-నర్సాపూర్ మధ్య వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నర్సాపూర్ నుంచి అరిసికెర వెళ్లే నెంబర్ 07201వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 6,13, 20,27, మేనెలలో 4,11,18,25వ తేదీల్లో ప్రతి ఆదివారం నర్సాపూర్ నుంచి చేరుకుంటుంది.

# రాష్ట్రంలో అరాచక పాలన

## - ఉమ్మడి జిల్లాల వైఎస్సార్సీ అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి

**చిత్తూరు, మార్చి 29 ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అరాచక పాలన సాగుతున్నదని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి ఆరోపించారు. చిత్తూరులో అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు, మద్దతుదారులు వైకాపా నాయకులు మురళీరెడ్డి ఇంటిపై శుక్రవారం రాత్రి దాడి చేసి తీవ్రంగా గాయపరచడంతో మురళీరెడ్డిని పరామర్శించడానికి శనివారం వచ్చిన భూమన కరుణాకర్‌రెడ్డి తెలుగుదేశం ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతున్నదని, అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందన్నారు. జిల్లా కేంద్రం చిత్తూరులో ఇంత జరుగుతున్నప్పటికీ పోలీసులు మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని, దాడి చేసిన వారిని వదలిపెట్టి దాడిలో గాయపడ్డ బాధితులపై కేసులు నమోదు చేస్తున్నారని ధ్వజమెత్తారు. క్రిమినల్ కేసులను 48 గంటల్లో పరిష్కరిస్తున్నామని గొప్పలు చెప్పుకునే పోలీసులు ప్రస్తుతం సిసి కెమెరా ఫుటేజ్‌ల ఆధారంగా దాడి చేసిన వారిని సత్వరం పట్టుకుని అరెస్టు చేయవచ్చునని, అయితే పోలీసులు ఆ పని మాత్రం చేయరన్నారు. శుక్రవారం రాత్రి పోలీసులు వున్న సమయంలోనే అధికార పార్టీకి చెందిన వ్యక్తులు వచ్చి మురళీరెడ్డిపై దాడి చేశారని, వారిని పోలీసులే దాడి అనంతరం అక్కడి నుండి సాగనంపారన్నారు. బాధితులపై కేసులు నమోదు చేయడంను నిరసిస్తూ ప్రజాక్షేత్రంలో పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.


**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)**
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)

**ప్రకటన**

ఆన్‌లైన్ ప్రతిపాదన నం.: FP/AP/ROAD/514574/2024,
తేది: 18/02/2025

**విషయం:** రాజధాని అమరావతి నగరంలోని E13 ట్రంక్ రహదారిని NH16కి అనుసంధానించే రహదారి నిర్మాణం కోసం గుంటూరు డివిజన్‌లోని తాడేపల్లి రిజర్వ్ ఫారెస్ట్ (RF) లోని కంపార్ట్మెంట్ నం.132లో 9.59 హెక్టార్ల అటవీ భూమి మళ్లింపుకు (కొత్త అటవీ భూభాగం: 9.38 హెక్టార్లు, రీ డైవర్షన్‌కు అవసరమైన భూభాగం: 0.21 హెక్టార్లు) సంబంధించి, విజయవాడలోని కమిషనర్, ఎపిసిఆర్‌డిఏ తరఫున ప్రతిపాదన.

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను సమగ్రంగా పరిశీలించిన అనంతరం ప్రాదేశిక అధికృత కమిటీ ఆమోదం ఆధారంగా పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, ప్రాదేశిక కార్యాలయం, చెన్నైకు అనుబంధంగా విజయవాడలోని ఉప కార్యాలయం, 1980 వన సంరక్షణ ఎవం సంవర్దన్ అధినియం సెక్షన్‌లోని '2 (1)' ప్రకారం, తాడేపల్లి రిజర్వ్ ఫారెస్ట్‌లోని కంపార్ట్మెంట్ నం.132 లో 9.38 హెక్టార్ల అటవీ భూమిని రహదారి నిర్మాణం కోసం మళ్లింపుకు కమిషనర్, ఎపిసిఆర్డిఏ వారికి ప్రాథమిక అనుమతిని (స్టేజ్-1) మంజూరు చేసింది.

ఈ అనుమతి క్రింది నిబంధనలకు లోబడి మంజూరు చేయబడింది:

**1. సాధారణ షరతులు**

| క్ర.సంఖ్య | షరతులు |
|---|---|
| 1.1 | మార్చబడిన అటవీ భూమి యొక్క చట్టపరమైన స్థితిలో ఎటువంటి మార్పు లేదు. |
| 1.2 | ప్రివైలింగ్ రేటు వద్ద నికర ప్రస్తుత విలువ(ఎన్‌పివి) యొక్క చెల్లింపు సమయానికి గౌరవనీయ భారత అత్యున్నత న్యాయస్థానం యొక్క తుదినిర్ణయం ప్రకారం ఒకవేళ నిర్ణయించబడితే ఎన్‌పివి యొక్క అదనపు మొత్తం చెల్లించుటకు వినియోగదారు ఏజెన్సీ అండర్‌టేకింగ్ జతపరచాలి. |
| 1.3 | రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అటవీ భూమిలో ఎటువంటి కార్మికుల క్యాంపులు నిర్వహించకూడదు. |
| 1.4 | వినియోగదారు ఏజెన్సీ, సైట్‌లో పనిచేస్తున్న కార్మికులు మరియు సిబ్బందికి ఇంధనం, సాధ్యమైనంత వరకు ప్రత్యామ్నాయ ఇంధనం అందించాలి. తద్వారా సమీప అటవీ ప్రాంతాలకు ఎటువంటి హాని మరియు ఒత్తిడి రాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. |
| 1.5 | అటవీ భూమి ప్రతిపాదనలలో ఉద్దేశించిన ప్రాజెక్టులో నిర్దేశించినవి మినహా మరే ఇతర ఉద్దేశ్యాలకు ఉపయోగించకూడదు. |
| 1.6 | ప్రతిపాదించిన లేఅవుట్ ప్లాన్ కేంద్ర ప్రభుత్వం యొక్క ముందస్తు ఆమోదం లేకుండా మార్పు చేయకూడదు. |
| 1.7 | మార్పుటకు ప్రతిపాదించబడిన అటవీ భూమి కేంద్ర ప్రభుత్వం యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఏదేని ఇతర ఏజెన్సీ, శాఖ, లేదా వ్యక్తులకు ఎట్టి పరిస్థితులలోనూ బదలాయించకూడదు. |
| 1.8 | అటవీ భూమి పరిసర ప్రాంతాలలో వృక్ష, జంతుజాలమునకు ఎటువంటి నష్టం కలుగకూడదు. |
| 1.9 | వృక్షాలను నరికే పనిని తప్పనిసరి అయినప్పుడే మాత్రమే చేయాలి మరియు రాష్ట్ర అటవీ శాఖ యొక్క పర్యవేక్షణలో మాత్రమే ఆ పని చేయాలి. |
| 1.10 | ఈ అనుమతిలో పేర్కొన్న భూవినియోగపు కాలం, వినియోగదారు ఏజెన్సీకి మంజూరు చేయబడే లీజు వ్యవధి లేదా ప్రాజెక్ట్ యొక్క జీవనకాలం, ఇందులో ఏది తక్కువగా ఉంటుందో, దాని వరకు మాత్రమే పరిమితం అవుతుంది. |
| 1.11 | ప్రాజెక్టు పని చేపట్టుట కొరకు నిర్మాణ మెటీరియల్స్ యొక్క రవాణా కొరకు అటవీ ఏరియా లోపల ఎటువంటి అదనపు లేదా కొత్త మార్గాలను నిర్మించకూడదు. |
| 1.12 | ప్రాజెక్టు కొరకు ఉపయోగించిన మొత్తం అటవీ ఏరియాలో 9.38 హెక్టార్లకు మించకూడదు. |
| 1.13 | సంబంధిత డివిజనల్ అటవీ అధికారి పరిసర ప్రాంతాలలో అటవీ ప్రాంతంలో ఎటువంటి ప్రభావం పడకుండా నిర్ధారించుటకు అవసరమైన తగిన చర్యలు చేపట్టాలి మరియు పర్యవేక్షించాలి. |
| 1.14 | వినియోగదారు ఏజెన్సీ ప్రతి సంవత్సరం మార్చి చివరన రాష్ట్ర ప్రభుత్వం లేదా ప్రాంతీయ కార్యాలయమునకు పైన తెలిపిన షరతులకు సంబంధించి వార్షిక స్వయం సమన్వయ నివేదికను సమర్పించాలి. |
| 1.15 | వినియోగదారు ఏజెన్సీ ప్రాజెక్టుకు వర్తించే విధంగా సమయానికి అమలులో ఉన్న వాటి కొరకు ఏవేని ఏ ప్రాజెక్టునకు చెందిన ఎన్‌జిటి ఉత్తర్వు(లు) మరియు అన్ని చట్టాల యొక్క నిబంధనలు, నియమావళి, రెగ్యులేషన్స్, మార్గదర్శకాలు గౌరవనీయ న్యాయ స్థాన ఉత్తర్వు(లు) యొక్క అన్నింటిని పాటించాలి |
| 1.16 | వర్కింగ్ పర్మిషన్ జారీ చేయుట మరియు అదేవిధముగా మార్పు చేయుటకు ముందు షెడ్యూలు తెగలు మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసితులు(అటవీ హక్కుల యొక్క గుర్తింపు) చట్టాలు 2006 కింద రాష్ట్ర ప్రభుత్వం హక్కులను పరిష్కరించాలి. |
| 1.17 | పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు యొక్క మంత్రిత్వ శాఖ వారు ఏదేని ఇతర నిబంధనను అడవులు మరియు వన్యప్రాణుల యొక్క సంరక్షణ, ప్రొటెక్షన్ మరియు అభివృద్ధి యొక్క ఆసక్తితో సమయానుకూలముగా నిర్దేశించవచ్చు. |
| 1.18 | వినియోగదారు ఏజెన్సీ అవసరమైతే, 1986లోని పరిసరాల పరిరక్షణ చట్టం ప్రకారం నిర్ణీత విధానంలో అనుమతి పొందాలి. |
| 1.19 | ఏదైనా షరతులు పాటించుటలో ఉల్లంఘనకు వన(సంరక్షణ్ ఇవం సంవర్దన్) అధినియం, 1980 చట్టం, నియమావళి మరియు సంబంధిత మార్గదర్శకాల ప్రకారం నిర్దేశించిన విధంగా చర్యలు తీసుకోబడును. |

**2. ప్రామాణిక షరతులు**

| క్ర.సంఖ్య | షరతులు |
|---|---|
| 2.1 | రోడ్డు వెడల్పు వెలుపల ఓవర్ బర్డెన్ వేయకూడదు. మట్టి త్రవ్వకాలలో వచ్చే బురద తగిన స్థలాలలో వేయవలెను మరియు ఎట్టి పరిస్థితులలోనూ బురద/ వ్యర్థాలు గుట్టల ఏటవాలులో దిగువన వేయుటకు అనుమతించబడదు. |
| 2.2 | ఏవేని కల్వర్టులు/బ్రిడ్జిల యొక్క నిర్మాణం సహజ స్ట్రీమ్స్/నదులు/కాలువలలో నీటి యొక్క సహజ విధానాలకు అటంకంలేని పద్ధతిలో చేపట్టాలి. వాటర్ లాగింగ్‌నకు పెంపు చేయకూడదు మరియు వన్యప్రాణుల యొక్క కదలికలకు హాని కూడా తలపెట్టకూడదు. |
| 2.3 | వినియోగదారు ఏజెన్సీ రాష్ట్ర అటవీ శాఖ వారితో సంప్రదింపుల మేరకు ప్రాజెక్టు వ్యయంలో సమగ్ర భూసంరక్షణ చర్యలు చేపట్టాలి. |
| 2.4 | వినియోగదారు ఏజెన్సీ స్లోప్ నిలకడగా చేయుటకు అవసరమైన విధంగా రిటైనింగ్ గోడలు, బ్రస్ట్ వాల్స్ మరియు డ్రైనేజి ఏర్పాటు చేయాలి. |

**3. నిర్దిష్టమైన షరతులు**

| క్ర.సంఖ్య | షరతులు |
|---|---|
| 3.1 | లెటర్ నెం.5- 3/2011 - ఎఫ్‌సి(వాల్యూమ్-I) తేదీ 06/01/2022లో మంత్రిత్వ శాఖ వారిచే జారీ చేయబడిన మార్గదర్శకాల ప్రకారం ఈ ప్రతిపాదన కింద మార్చబడిన అటవీ భూమి యొక్క నికర ప్రస్తుత విలువ(ఎన్‌పివి) ఆన్‌లైన్‌లో బదలాయించాలి. అవసరమైన నిధులు సంబంధిత రాష్ట్రం యొక్క కాంపా(CAMPA) ఖాతాలోకి ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా బదలాయించాలి. |
| 3.2 | వైఎస్‌ఆర్ కడప జిల్లాలోని సావిసెట్టిపల్లె, ప్లాట్ నెం./కార్సా నెం.1178, 12.14 హెక్టార్ల విస్తీర్ణంలో గుర్తించబడిన అటవీయేతర భూమి కంపెన్సేటరీ అఫోరెస్టేషన్ కోసం వినియోగించబడునట్లుగా ఆ యొక్క అటవీ సర్వే భూమిని రాష్ట్ర అటవీ శాఖకు బదిలీ చేయబడి మ్యూటేషన్ చేయబడాలి. |
| 3.3 | రాష్ట్ర అటవీ శాఖకు బదిలీ మ్యూటేట్ చేయబడిన అటవీయేతర భూమిని రాష్ట్ర ప్రభుత్వం..భారత అటవీ చట్టం, 1927 యొక్క సెక్షన్ 29 కింద లేదా స్థానిక అటవీ చట్టం యొక్క సంబంధిత సెక్షన్ల కింద రక్షిత అటవీ ప్రాంతంగా ప్రకటించాలి. అటవీ భూమిని వినియోగదారు ఏజెన్సీకి రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసే ముందు ఈ ప్రకటన చేయబడాలి. సంబంధిత నోడల్ అధికారి, ఆ అటవీయేతర భూముల ప్రకటన తర్వాత, ఆ ప్రకటనను పరివేశ్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలి. |
| 3.4 | గుర్తించబడిన అటవీయేతర భూమిలో కంపెన్సేటరీ అఫోరెస్టేషన్‌ను నిర్వహించి పటిష్టపరిచేందుకు అవసరమైన వ్యయం, ఆమోదించిన కాంపిటెంట్ అథారిటీ పథకం ప్రకారం వినియోగదారుల ఏజెన్సీ నుండి వసూలు చేయబడుతుంది. |
| 3.5 | ప్రత్యామ్నాయ అటవీ సంరక్షణ పథకం ఆమోదించబడిన విధంగా సంబంధిత అటవీ భూమి మళ్లింపునకు ఆదేశాలు జారీ అయిన తేదీ నుండి రెండు సంవత్సరాలలోపు ప్రాజెక్ట్ వ్యయంతో రాష్ట్ర అటవీ శాఖ ద్వారా అమలు చేయబడుతుంది. |
| 3.6 | నిర్దేశిత రహదారి ప్రణాళిక, ఎయిమ్స్ మధ్య మిగిలిన భూభాగంలో ఆక్రమణలను నివారించేందుకు పట్టణ అటవీకరణ ప్రాంతంగా అభివృద్ధి చేసే పనులను రాష్ట్ర అటవీ శాఖ చేపట్టాలి. దీనికి సంబంధించిన ఖర్చును వినియోగదారు ఏజెన్సీ నుండి వసూలు చేయాలి. |
| 3.7 | అటవీ ప్రాణుల సంరక్షణ ప్రణాళికలో అండర్‌పాస్‌లు/ఇతర కట్టడాల వలన, అదేవిధంగా వీటి యొక్క రూపకల్పనను, మౌలిక సదుపాయాల వల్ల అటవీ ప్రాణుల మరణాన్ని నివారించేందుకు 2021 ఫిబ్రవరి 12న వన్యప్రాణి సంరక్షణ శాఖ వారు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం నిర్దేశించబడిన విధానంలో అమలు చేయాలి. ఈ ప్రణాళికను ప్రధాన వన్యప్రాణి సంరక్షణాధికారి ఆమోదించాలి. అటవీ ప్రాణుల సంరక్షణ ప్రణాళికను అమలు చేసే ఖర్చును వినియోగదారు ఏజెన్సీ నుండి వసూలు చేయాలి. |
| 3.8 | ఈ ప్రాజెక్టు క్రింద వినియోగదారు ఏజెన్సీ నుంచి స్వీకరించిన నిధులు అన్నీ ఇ-పోర్టల్ (https://parivesh.nic.in/) ద్వారా మాత్రమే కాంపా (CAMPA) ఫండ్‌నకు బదలాయించాలి /జమచేయాలి. |
| 3.9 | మార్పు చేయనున్న అటవీ ఏరియా మరియు సిఏ ఏరియా యొక్క కెఎంఎల్ ఫైల్ అన్ని అవసరమైన వివరాలతో ఇ-గ్రీన్ వాచ్ పోర్టల్‌లో అవసరమైనటువంటి పూర్తి వివరాలతో అప్‌లోడ్ చేయాలి. |
| 3.10 | ప్రభావిత అటవీ ప్రాంతాన్ని సమీక్షించి గుర్తించేందుకు, సంబంధిత అటవీ అధికారి(DFO) నిర్ణయించిన అనువైన దూరంలో, 4 అడుగుల ఎత్తైన సిమెంట్ కాంక్రీట్ స్తంభాలను సంఖ్యలు సూచిస్తూ ఏర్పాటు చేయాలి. దీనికి సంబంధించిన ఖర్చును వినియోగదారు ఏజెన్సీ భరించాలి. |
| 3.11 | రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత ప్రాజెక్టుకై అవసరమైన 0.21 హెక్టార్ల అటవీ భూమి రీ డైవర్షన్ కొరకు ఒక ప్రత్యేక ప్రతిపాదనను సమర్పించాలి. ఈ భూభాగం గతంలో 0.941 హెక్టార్ల అటవీ భూమిగా మళ్లించబడిన భాగంగా ఈఈ, ఆర్&బీ డివిజన్, గుంటూరు కొరకు తాడేపల్లి రిజర్వ్ ఫారెస్ట్ యొక్క కంపార్ట్మెంట్ నం.132లో, NH 16 నుండి ఎయిమ్స్ స్థలానికి రహదారి నిర్మాణానికి మంజూరు చేయబడింది. ఇది MoEF&CC,GoI,RO, చెన్నై F.No. 4-AP B038/2017-CHN/376, తేది 11.06.2024 ప్రకారం, వన సంరక్షణ ఎవం సమవర్దన్ అధినియం, 1980 కింద జారీ చేసిన నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం అమలు చేయాలి. |

పైన పేర్కొన్న నిబంధనలు అమలైనట్లుగా నివేదిక అందిన అనంతరం, ఈ ప్రతిపాదనను 1980 వనం సంరక్షణ ఎవం సంవర్దన్ అధినియం యొక్క విభాగం 2 (1) ప్రకారం తుది అనుమతికి పరిశీలించబడుతుంది. అదనంగా, ఈ ప్రాథమిక అనుమతి ఈ లేఖ జారీ తేదీ నుండి 2 సంవత్సరాల పాటు మాత్రమే చెల్లుబాటుగా ఉంటుందని గమనించాలి. నిర్దేశించిన 2 సంవత్సరాల్లో పై నిబంధనలను పాటించకపోతే, ఈ ప్రాథమిక అనుమతి దానికదే రద్దయినదిగా పరిగణించబడుతుంది.

సం/- కమిషనర్, ఎపిసిఆర్‌డిఏ, విజయవాడ

# విజయవంతంగా సాగిన తెలంగాణ అసెంబ్లీ

**డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు**

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈసారి దద్దరిల్లాయి. అధికార,విపక్షాలు అమీతుమీ అన్నట్లుగానే సభ చర్చల్లో పాల్గొన్నాయి. గతం కంటే మరింత ప్రజాస్వామికంగా సభలు జరిగాయి. విపక్షసభ్యులు ఈసారి సభలోనినాదాలతో, ధర్నాలతో హోరెత్తించకుండా సుదీర్ఘ ప్రసంగాలు చేసేందుకే యత్నించారు. గతపదేళ్ల పాలనపై అధికార పక్షసభ్యులు, మంత్రులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తగా, విపక్ష సభ్యులు కాంగ్రెస్ 15 నెలల పాలన తీరుపై విమర్శలు సంధించారు. ఈసారి సిఎం రేవంత్‌రెడ్డి సభలో రాజకీయ ఆసక్తికరమైన, సుదీర్ఘమైన ప్రసంగాలు రెండు,మూడు దళల్లో చేశారు. విపక్షాలు సంధించిన ప్రశ్నలకు ఆయనే స్వయంగా సమాధానాలు చెప్పేందుకు యత్నించారు.పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా ఆ అంశాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఉపఎన్నికలు రావనిసభలో సిఎం రేవంత్ రెడ్డి చెప్పడంతో విపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. మొత్తంగా ఈసారి సభలు ఆసక్తిగానే సాగాయి. ఈనెల 12న ప్రారంభమైన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈసారి 11రోజుల పాటు కొనసాగాయి. మొత్తం 97గంటల పాటు సమావేశాలు జరిగాయి.16 స్టార్డ్ కశ్చన్లకు మంత్రులు మౌఖికంగా సమాధానం ఇచ్చారు. 27స్టార్ట్ క్వశ్చన్లకు రాత పూర్వక సమాధానాలు ఇచ్చారు.79 అన్‌స్టార్డ్ క్వశ్చన్లకు సమాధానాలు ఇచ్చారు. 22 మంది సభ్యులు సప్లిమెంటరీ ప్రశ్నలు వేశారు. సభ్యులు 146 ప్రసంగాలు చేశారు. మొత్తం మూడు తీర్మానాలను అసెంబ్లీ ఆమోదించింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న డీలిమిటేషన్ విధానానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. బంజారాలు,లంబాడాల మాతృభాష 'గోర్‌బోలి'ని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం అమోదింపజేసినందుకు పలువురు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క, సిఎం రేవంత్‌రెడ్డి ఒకరోజు ఢిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడు అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు సభను సమన్వయం చేశారు. అసెంబ్లీ కార్యదర్శి డా.వి.నరసింహాచార్యులు ఉభయ సభల నిర్వహణకు సమన్వయం చేశారు. లంబాడా,బంజారాల చిరకాల ఆకాంక్ష ఆయన 'గోర్‌బోలి' భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్రాన్ని కోరుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు సభలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభఏకగ్రీవంగా ఆమోదించింది. అసెంబ్లీ రికార్డుల ప్రకారం సభలో సభ్యులుగా ఇప్పటి వరకు కాంగ్రెస్ సభ్యులు 65 మంది, బిఆర్‌ఎస్ 38మంది, బిజెపి 8మంది, ఎంఐఎం 7 మంది, సిపిఐ ఒకరు ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర మూడవ శాసనసభ 5వ సమావేశాలు సజావుగా జరగడానికి సహకరించిన శాసనసభ సభ్యులకు, రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రతిపక్షాల



సభ్యులకు, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఉద్యోగులు, పోలీసుశాఖ అధికారులు, సిబ్బంది, శాసనసభ అధికారులు, సిబ్బంది,మీడియా ప్రతినిధులకు అసెంబ్లీ స్పీకర్‌గడ్డం ప్రసాద్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చర్చలు అర్థవంతంగా జరిగాయని పేర్కొన్నారు. తమ నియోజకవర్గాలలోని సమస్యలను సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. సమావేశాలు ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రతిఫలించాయని సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈసారి అసెంబ్లీలో 38పద్దులపై సంపూర్ణంగా చర్చలు జరిగాయి, ఒక దశలో 5,6సార్లు రాత్రి పొద్దుపోయేవరకు చర్చలు సాగాయి. సభలో మంత్రులు అన్ని పద్దులపై సమాధానాలు ఇచ్చారు. సభ ప్రారంభం రోజు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించారు. తర్వాత రెండు రోజులపాటు గవర్నర్ ప్రసంగంపై చర్చసాగింది.ధన్యవాద తీర్మానంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సమాధానం ఇచ్చారు. తర్వాత 17,18 తేదీలలో ఒక స్థానిక సంస్థల్లో 42శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు, రెండు విద్యా,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లులపై చర్చ ఆమోదం జరిగాయి. ఇలా మొత్తం 12బిల్లులను ప్రవేశపెట్టగా, అందులో అవయవమార్పిడి చట్టసవరణ బిల్లు కూడా ఆమోదంపొందింది. ఈసారిప్రశ్నోత్తరాలు రెండుసార్లుమాత్రమే ఉన్నప్పటికీ, జీరో అవర్‌లో దాదాపు 270సార్లు సభ్యులు మాట్లాడారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మూడో రోజు (శనివారం) హట్ హాట్‌గా జరిగింది. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శనివారం చర్చ జరిగింది. రుణమాఫీ, బకాయిల చెల్లింపు తదితర అంశాలపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్‌ఎస్ మధ్య పోటాపోటీగా మాటల యుద్ధం సాగింది. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గవర్నర్ ప్రసంగ తీర్మానంపై సుదర్ఘీంగా సమాధానమిచ్చారు. తదుపరి తెలంగాణ శాసనసభలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సవరణ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. తెలుగు విశ్వవిద్యాలయం ఇక నుంచి సురవరం ప్రతాప్‌రెడ్డి విశ్వవిద్యాలయంగా మారనుంది. ఉభయసభలు ఆమోదించాయి. శాసనమండలి సభ సమావేశాలు 8రోజులపాటు జరగ్గా, అందులో 51గంటల పాటు 9నిమిషాల పాటు కొనసాగింది. సభ్యులు 130సార్లు ప్రసంగించారు. 12బిల్లులను ఆమోదించింది. డిలిమిటేషన్ వ్యతిరేక తీర్మానాన్ని మండలి ఆమోదించింది. రిటైర్డ్ అయిన 8 మంది ఎమ్మెల్సీలకు, మేలో రిటైర్ కాబోయే మరొక ఎమ్మెల్సీకి సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి సన్మానం చేయించారు. తెలంగాణలో చారిత్రాత్మకమైన బిల్లులు ఆమోదం పొందాయి. బీసీలకు మేలు జరిగే బీసీ రిజర్వేషన్లకు సంబంధించి రెండు బిల్లులకు తెలంగాణ శాసనసభ ఆమోదం లభించింది. బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లులను శాసనసభ,శాసనమండలి ఆమోదించింది. అలాగే, తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లునుసైతం అసెంబ్లీ ఆమోదంతెలిపింది. 1979లో మండల్ కమిషన్ వేశారని, మండల్ కమిషన్‌తోనే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత ప్రారంభమైందని సీఎంఅన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కేంద్రం నుంచి అంగీకారం కోసం పోరాడుతామని, ప్రధాని మోడీని కలిసేందుకు అన్నిపార్టీల నేతలు ముందుకురావాలని పిలుపు నిచ్చారు. దీనికి సంబంధించి ఏప్రిల్ తొలివారంలో అఖిల పక్షాన్ని వెంటతీసుకుని సిఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లే అవకా శంఉంది. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించేలా అవసరమైన రాజ్యాంగ సవరణ జరిగేలా అందరం కలిసి పోరాడుదామని, పార్లమెంటులో చట్టంకోసం మోదీ, రాహుల్‌గాంధీని కలుద్దామన్నారు. రాష్ట్రంలో మొత్తం జనాభాలో బలహీనవర్గాలకు చెంది న జనాభా 56.36శాతం ఉన్నట్లు పక్కాగా లెక్కతేలిందని తెలియచేశా రు.బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం ప్రకటన చేసిన ప్పటినుండి, కమిషన్‌ఏర్పాటు, మంత్రివర్గం, శాసనసభ ఆమోదంవరకూ జరిగిన ప్రక్రియను వివరిస్తూ దీనికి గుర్తుగా ఫిబ్రవరి 4వ తేదీన సామాజిక న్యాయదినోత్సవం కింద ప్రకటించినట్లు చెప్పారు. పార్లమెంట్‌లో బిసి రిజర్వేషన్లబిల్లు ప్రస్తావనకువచ్చేలాతమ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీని కూడా కలుస్తామన్నారు. రాహుల్‌గాంధీ అప్పాయింట్‌మెంట్ తీసుకోవాల్సిందిగా టిపిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను కోరుతున్నానని, ప్రధాని మోడీ అప్పాయింట్‌మెంట్ ఇప్పించే బాధ్యత తీసుకోవాలని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్,బిజెపి సభాపక్ష నాయకుడిని కోరుతున్నట్లు సభలో ప్రకటించారు. కాగా వారం రోజుల క్రితమే ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ప్రధానికి లేఖ రాశారు. కాంగ్రెస్,బిఆర్‌ఎస్, బిజెపి, ఎంఐఎం,సిపిఐ నాయకులతో ప్రధానిని కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరుతూ లేఖ రాశారు. స్థానికసంస్థలతో పాటు విద్య,ఉద్యోగ రంగాల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు 42శాతానికి పెంచాలని రెండు బిల్లులను ఏకగ్రీవంగా శాసనసభ అమోదించినట్లుగా ప్రధానికి లేఖలోతెలిపారు. ఈనేపథ్యంలో బిల్లులకు కేంద్ర మద్దతు కోరేందుకు అపాయింట్ మెంట్ఇవ్వాలని ఆ లేఖలో ప్రధానిని కోరారు. ఇదిలా ఉండగా, అపాయింట్‌మెంట్ కోసం ప్రధానికి రాసిన లేఖ కాపీలను కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు సిఎం పంపినట్లు సమాచారం. ●

డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తీర్మానాన్ని సీఎం రేవంత్‌రెడ్డి సభలో ప్రవేశపెట్టి ఆమోదింప చేయడంతో అసెంబ్లీ సమావేశాలపై జాతీయ దృష్టి పడింది. డీలిమిటేషన్ వల్ల జనాభా తగ్గించిన రాష్ట్రాలు నష్టపోకూడదని సిఎం అన్నారు. ప్రస్తుతం ఉన్నలోక్‌సభ నియోజకవర్గాలనే కొనసాగించాలని చెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాలను 153కుపెంచాలని సూచించారు. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలని తెలిపారు. డీలిమిటేషన్ పై కేంద్రం ఇంకానిర్ణయం తీసుకోలేదని కొందరు అంటున్నారని సీఎంరేవంత్ రెడ్డి చెప్పారు. జనాభా నియంత్రణపైకేంద్రం ఆదేశాలను దక్షిణాది రాష్ట్రాలు పాటించాయని గుర్తు చేశారు. ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించలేదన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు ప్రస్తుతం లోక్‌సభలో 24 శాతం ప్రాతినిధ్యం ఉందని చెప్పుకొచ్చారు. డీలిమిటేషన్‌జరిగితే లోక్ సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 19 శాతానికి పడిపోతుందని ఆందోళన చెందారు. డీలిమిటేషన్ అనేది దక్షిణాది రాష్ట్రాలను లిమిట్‌లో పెట్టడానికే, దీనిపై అందరూ ఒకేమాటపై ఉండాలని సూచించారు. ప్రభుత్వం పెట్టే తీర్మానానికి పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వాలని వివరించారు.ఏపీ, తెలంగాణ శాసనసభ నియోజకవర్గాలను పెంచాలని పునర్విభజన చట్టంలోఉందన్నారు.జనాభా లెక్కలతర్వాత నియోజక వర్గాలు పెంచుతామని కేంద్రం చెప్పిందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. 2011జనాభా ప్రకారమే సిక్కిం, జమ్ముకశ్మీర్ నియోజక వర్గాలను పెంచారు. రాజకీయ ప్రయోజనం లేకపోవడంతోనే తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ సీట్లు పెంచలేదు. 24శాతం ప్రాతినిధ్యం ఉన్నదక్షిణాదిరాష్ట్రాలు కేంద్రానికి 36శాతం పన్నులుకడుతున్నాయి. ఆర్థిక ప్రయోజనాలను వదులుకున్నా రాజకీయ ప్రయోజనాలను వదులుకోబోం. డీలిమిటేషన్‌పై ఆనాడు వాజపేయి చేసిన తీర్మానానికి బీజేపీ కట్టుబడి ఉందా? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

---

తమిళనాడు

# కొత్త 'దళ 'పతి!

**ఎ.వి.వి ప్రసాద్**

ఇల్లు అలకాలి. ముగ్గులు పెట్టాలి, పండుగరావాలి. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ 'సమరోత్సాహం' చూస్తుంటే ఇల్లు అలకడం పూర్తికాకుండానే పండుగ వచ్చేసినట్లు భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. తాను జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనుకోవడంలో తప్పులేదుకానీ, 'విభజన' రేఖలపై నిలబడి ఆ చక్రాన్ని వేలికి ధరించాలనుకోవడంలోనే కొంత 'అత్యాశ' పేరుకు పోయినట్లుగా కూడా కనిపిస్తోంది.తండ్రి, డిఎంకె పార్టీ వ్యవస్థాపక అధినేత కరుణానిధి కంటె తాను ఒక మెట్టుపైన నిలబడాలనే ధోరణి కూడా స్టాలిన్ వ్యవహారశైలిలో ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా యేడాది వ్యవధి ఉంది. పార్లమెంటుకు ఇంకా నాలుగేళ్ల వ్యవధి ఉంది. ఈ పరిస్థితిలో ఇప్పటి నుంచి రంగం సిద్ధం చేసుకోవడం అవసరమని ఆయన భావించి ఉండవచ్చు. త్రిభాషా సూత్రం, నియోజక వర్గాల పునర్విభజన (డీ లిమిటేషన్) అందుకు మెట్లుగా ఆయన భావించి ఉండవచ్చు. అయితే తానొక్కడే యుద్ధంలోకి దిగకుండా తనతోపాటు మొత్తం దక్షిణాదిని, ఉత్తరాదిలో కూడా భావసా రూప్యతగల ఇద్దరు, ముగ్గురిని కలుపుకొని బరిలోకి దిగడంలోనే ఆయన విస్తృత రాజకీయ వ్యూహం ఏమిటో అర్థమవుతోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలకు అది కాంగ్రెస్ కావచ్చు, బిజెపి కావచ్చు. దక్షిణాది రాష్ట్రాలలోని ప్రాంతీయ పార్టీలు ఎంతోకొంత మద్దతు నివ్వడం, ఫలితంగా అప్పటి వాటి డిమాండ్లు కొంత వరకైనా సాధించుకోవడం ఇప్పటి దాకా జరుగుతోంది. బహుశా ఆ కారణంగానే కేంద్రంతో యుద్ధం ప్రకటించే సాహసం దక్షిణాదిలోని ఏ పార్టీ చేయలేకపోతోంది. కానీ ఇప్పుడున్న కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ మినహా ఇతర ఏ రాష్ట్రం నుంచి మద్దతు లేకపోవడంతో దానిని తాను ఉపయోగించుకోవాలని కూడా స్టాలిన్ భావించి ఉండవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాలలో రెండు చోట్ల కాంగ్రెస్, ఒకచోట డిఎంకె అధికారంలో ఉన్నాయి. ఈ రెండు పార్టీలు పరస్పరం పొత్తు కొనసాగిస్తున్నవే. ఏపిలోని టిడిపి జనసేన కూటమి ఎన్‌డిఎలో భాగస్వామ్య పక్షాలు గనుక అక్కడి నుండి మినహా మిగిలిన నాలుగు రాష్ట్రాల నుంచి సిఎంలు స్టాలిన్ బాటపట్టడంతో ఇప్పుడు అదో పెద్ద కూటమిగా మారినట్లు కనిపిస్తోంది. కొన్ని దశాబ్దాలుగా డిఎంకె పార్టీ హిందీ వ్యతిరేక విధానాన్నే అనుసరిస్తోంది గనుక ఇప్పుడు ఆ వివాదాన్ని తిరిగి లేవనెత్త డంలో ఆశ్చర్యమేమీ లేదు. అయితే ఆ అంశం లో స్టాలిన్ ఒంటరి వాడు కావచ్చు. మిగిలిన రాష్ట్రాలు త్రిభాషా సూత్రాన్ని ఎక్కువ వ్యతిరేకించకపోవడంతో దానిపై 'ఇతరుల' మద్దతు ఆయనక లభించకపోవచ్చు. అందుకే 'డీలిమిటేషన్' జెండాను అందుకొన్నట్లుగా కనిపిస్తోంది. స్టాలిన్ పిలుపుని వ్యగానే మార్చి 22న చెన్నైలో జరిగిన 'మహాసదస్సు'కు నలుగురు సిఎంలు, ఇద్దరు డిప్యూటీ సిఎంలు,



ఎంకె స్టాలిన్

ఏడు రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరై స్టాలిన్‌కు పూర్తి మద్దతు ప్రకటించారు. ఆ వార్త సహజంగానే జాతీయ రాజకీయాల్లో పెను సంచలనం కలిగించింది. అక్కడితో స్టాలిన్ వ్యూహం చాలావరకు ఫలించి నట్లేనని చెప్పాలి. తెలంగాణ అసెంబ్లీలో గత గురువారం (27,మార్చి) చెన్నై చర్చల డీ లిమిటేషన్ తీర్మానాన్ని ప్రతిపాదించి ఆమోదించడంతో మరోమెట్టు ఎక్కినట్లయింది. వెంటనే స్టాలిన్ తన హర్షాన్ని ప్రకటించారు కూడా. లభించిన మద్దతుతో డీలిమిటేషన్‌తోపాటు మరికొన్ని అంశాలు కూడా స్టాలిన్ బృందం తెరపైకి తెచ్చింది. వాటిలో ప్రధానం రాజకీయంగా దక్షిణాదికి తగిన ప్రాధాన్యం లభించాలనీ, లేకుంటే 'దక్షిణాది జెండా' ఎగరేస్తామనీ పరోక్షంగా హెచ్చరించి నట్లయింది. రాజకీయ ప్రాధాన్యమంటే ప్రధాని, లేదా రాష్ట్రపతి పదవుల్లో ఒకటి ఉత్తరాదికి ఉంటే, రెండోది దక్షిణాదికి లభించాలని. ఈ వాదం కూడా పాతదే అయినా స్టాలిన్ కొత్తగా తలకెత్తుకోవడంతో తర్వాత 'డీలిమిటేషన్' చప్పబడినా, రెండోది ప్రధానంగా 'లైవ్'లో ఉంటుంది. అంటే స్టాలిన్ దక్షిణాది రాజకీయ వ్యూహాలకు కేంద్ర బిందువుగా జాతీయ స్థాయిలో కొనసాగుతారను కోవాలి. దక్షిణాదిలో ప్రాంతీయ పార్టీల ప్రభావం ఎక్కువ గనుక, ఆ పార్టీలకు ప్రతినిధిగా చెలామణి కావాలని కూడా స్టాలిన్ భావించి ఉండవచ్చు. దేశ జనాభాలో దక్షిణాది వాటా దాదాపు 20శాతంగా ఉండడంతో కేంద్రంలో తగిన రాజకీయ ప్రాతినిధ్యం లభించాలని కోరుకోవడం సబబే అయినా దానికోసం 'విభజన రేఖలు' తెరపైకి తేవడమే ఆశ్చర్యం కలిగిస్తుంది. తమిళనాడును ప్రత్యేక దేశంగా పరిగణించాలనే డిమాండ్లు కూడాగతంలో వచ్చాయి. ఇప్పుడటు వంటిది కాకపోయినా, దక్షిణాదికి తగిన ప్రాతినిధ్యం కేంద్రంలో లభించాలన్న డిమాండ్ స్టాలిన్ ప్రభృతుల నుంచి గట్టిగా వినిపిస్తోంది. ఉమ్మడి ఎపి నుంచి పూర్తిస్థాయి రాష్ట్రపతి,ప్రధానిగా గతంలో నీలం సంజీవరెడ్డి, పివి నరసింహారావుకు మాత్రమే అగ్రస్థానం లభించింది. గతంలో ఎమ్జిఆర్, ఎన్టీఆర్, జయలలిత ముఖ్యమంత్రి స్థాయి దాటి ప్రధాని పదవినలంకరించాలని గట్టిగా యత్నించినా రకరకాల కారణాల వల్ల వారు అందుకోలేకపోయారు. ఇప్పుడు స్టాలిన్‌కు ఆ ఆలోచన ఉన్నట్లు గట్టిగా కనిపిస్తోంది. అయితే రాష్ట్రపతి పదవిమీద ఎపి సిఎం చంద్రబాబు కన్నుకూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత దక్షిణాది నేతల కూటమిలోని తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డికి ఆ అవకాశం లేదు. ఎందుకంటే ఆయన పార్టీ అధినేత రాహుల్‌గాంధీ ప్రధాని పదవికి పోటీలో ఉన్నారు గనుక. తాజాగా ఏర్పడిన 'దక్షిణాది కూటమి'లో ప్రస్తుతం తొలి స్థానంలో ఉన్నది స్టాలిన్ గనుక రానున్న ఎన్నికల్లో ఆయన ఆ పాత్రను రక్తి కట్టించగలరనే అనుకోవాలి. ఏదిఏమైనా ఈ కొత్త కూటమి ఇల్లు అలకడం పూర్తి చేస్తోంది. త్వరలో జరిగే బహిరంగ సభతో 'ప్రాసెస్' ముందుకు కదిలి పండుగ ఎప్పటికి వస్తుందో చూడాలి. ●

---

నేపాల్

# రాచరికం వైపు!

**గన్ని మోహన్**

భారత్‌కు సరిహద్దుల్లోనే ఉన్న హిమాలయదేశంలో రాజకీయ సంక్షోభం పెరిగిపోయింది. గణతంత్ర రాజ్యంగా కొనసాగుతున్న నేపాల్‌లో రాచరిక వ్యవస్థకే ప్రజలు మొగ్గు చూపిస్తున్నారు. ఇందుకు తగ్గట్టుగానే ఆందోళనలు పెరిగిపోయాయి.2008వ సంవత్సరంలో రాచరికపాలనలో అణిచివేతను సహించలేని ప్రజలనుంచి లేచిన నిరసన ఉద్యమంతో రాచరిక వ్యవస్థను రద్దుచేసి నేపాల్‌లో లౌకిక, సమాఖ్య, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యం స్థాపించారు. అప్పటి ప్రధానమంత్రి మాజీ తిరుగుబాటు కమాండర్ పుష్పకమల్‌దహల్ నేతృత్వంలో రాజ్యాంగసభను ఏర్పాటుచేసారు. 48 నెలల్లోపు కొత్తరాజ్యాంగం రూపొందించే పని అప్పగించినా అది పూర్తికాలేదు. 2015లో సంభవించిన భూకంపంలో తొమ్మిదివేలమంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. అప్పటి నుంచి పునర్నిర్మాణ కార్యాచరణ అంతంతమాత్రంగానే ఉంది. దివంగత ప్రధాని సుశీల్‌కొయిరాలా ఆధ్వర్యంలో రాజ్యాంగం ఎట్టకేలకు ఆమోదించారు. కానీ ఇప్పటికీ కొత్తరాజ్యాంగం అమలుకు రాలేదు. అప్పటినుంచి ప్రజల జీవన స్థితిగతుల్లో పెద్దగా మార్పులేమీ రాలేదు. రాజకీయంగా అవినీతి, ఆర్థికఅస్థిరత, తరచూ ప్రభుత్వాలు మారుతుండటం, కొన్ని పార్టీలు చైనావైపు, మెజార్టీ భారత్‌వైపు మొగ్గుచూపించడం వంటి పరిస్థితుల్లో మళ్లీ రాజరిక వ్యవస్థవైపే ప్రజలు మొగ్గు చూపిస్తున్నారు.సుమారు 17ఏళ్ల తర్వాత నేపాల రాజు ఖాట్మండు అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చినప్పుడు ఆయనకు ఎదురైన స్వాగతమే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనంగా మారడంతో నేపాల్ రాజకీయ పార్టీల్లో గుబులు బయల్దేరింది.గత నెల 19వ తేదీ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా మాజీ రాజు జ్ఞానేంద్రషా ప్రజలనుంచి మద్దతుకోరారు. ఇది ఉద్యమానికి బీజంవేసింది. దేశవ్యాప్తంగా రాజరికవ్యవస్థకు మద్దతు పలుకుతూ ప్రస్తుత పాలకులపై నిరసనలు పెల్లుబుకుతున్నాయి. ఈ పరి స్థితిని అణిచివేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం ఏకంగా జ్ఞానేంద్రషాపైనే ఫోకస్‌పెట్టింది. ఇప్పటి పరిస్థితులన్నింటికీ ఆయనే కారణమని పేర్కొంటూ ఆయన్ను అరెస్టుచేసేందుకు ఉపక్రమిస్తోంది అందుకు సంబంధించి న్యాయపరంగానూ, రాజ్యాంగపరంగానూ నిపుణుల సలహాలు తీసుకున్న హోంశాఖ నేపాల్ రాజును అరెస్టు చేయాలని నిర్ణయించింది. ఖాట్మండులో ఉవ్వెత్తున ఎగిసిపడిన ఆందోళనల్లో రాచరిక మద్దతుదారులు, భద్రతా దళాలమధ్య హింసాత్మక ఘర్షణలు పెరిగిపోయాయి. నిరసనకారులు బారికేడ్లు బద్దలుకొట్టి దూసుకువచ్చారు. దీనితో భద్రతాదళాలు భాష్పవాయుగోళాలను ప్రయోగించడంతో ఆందోళన కారులు మరింత రెచ్చిపోయారు. ప్రముఖ రాజకీయ పార్టీ కేంద్ర కార్యాలయంతోపాటు ఒక వాణిజ్య కాంప్లెక్స్, మీడియాహౌస్ భవనాలకు నిప్పుపెట్టారు.ఈ ఘటనల్లో 12 మందికిపైగా పోలీసులు గాయపడ్డారు. నేపాల్ ప్రధాని కెపిశర్మ ఓలి ఈపరిస్థితిని సమీక్షించేందుకు అత్యవసర కేబినెట్ సమావేశంఏర్పాటు చేసారు. ఈ పరిస్థితికి అంతటికీ మాజీ రాజు



జ్ఞానేంద్రషా


జ్ఞానేంద్రషాయే బాధ్యుడని ఆయన్ను అరెస్టుచేస్తే ఆందోళన సర్దుకుంటుందని నిర్ణయించారు.ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో నేపాల్ మాజీరాజు పారిపోకుండా ఉండేందుకు త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కూడా తాత్కాలికంగా మూసివేసారంటే ఇకరాజు అరెస్టు ఒక్కటే తరువాయి అన్నట్లుగా పరిస్థితులున్నాయి. వాస్తవానికి 17ఏళ్లక్రితం 2008 మే 28న నేపాల్ రాజు జ్ఞానేంద్రషా ఆధ్వర్యంలో ఉన్న హిందూ రాచరిక వ్యవస్థను రద్దుచేసారు. 239 సంవత్సరాలుగా ఉన్న రాచరికపాలనకు ఆనాటితో ముగింపు పలికారు. దశాబ్దకాలంగా జరిగిన అంతర్యుద్ధంలో 16వేలమందికిపైగా ప్రాణాలు బలిగొన్న రాచరిక వ్యవస్థ వద్దంటూ ఆనాడుపెద్ద ఉద్యమమే నడిచింది. అయితే రానురాను 13 ప్రభుత్వాలు మారినా దేశంలో ఏమాత్రం అభివృద్ధిలేకపోవడంతో ప్రజలు అసహనంతో రగిలిపోతున్నారు. అందువల్లనే మాజీ రాజు ఇచ్చిన పిలుపుమేరకు రాజా దేశాన్ని రక్షించండి అనే నినాదంతో ఇప్పుడుఆయన మద్దతుదారులు దేశవ్యాప్త ఉద్యమంతో మళ్లీ రాచరిక వ్యవస్థకు మద్దతును కూడగడుతున్నారు. 2005లో షా అధికార పగ్గాలు చేపట్టాక రాచరిక వ్యవస్థకు క్షీణదశ మొదలైంది. రాచరికంలో అణిచివేత పతాకస్థాయికి చేరడంతో జ్ఞానేంద్రషా శకంముగిసేందుకు దారి తీసింది. అంతకుముందు నేపాల్ రాజును ప్రజలు ఆరాధ్యదైవంగా భావించేవారు 2020లో మళ్లీ దిరికార్డ్ నేపాల్ రాచరిక వాదులు, హిందూ సమూహాల సామూహిక ప్రదర్శనలతో రాజరిక వ్యవస్థకు మద్దతుగా ప్రదర్శనలు జరిగాయి. ఈ ఆందోళనల్లో అత్యధిక శాతం అతిపెద్ద హిందూజాతీయ వాద సంస్థ రాష్ట్రీయ ప్రజాతంత్రపార్టీ ఆధ్వర్యంలోనే జరుగుతోంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ గణాంకాల ప్రకారం కొన్ని సంవత్సరాలుగా ఆర్థికవృద్ధి అడుగంటింది. వాస్తవ జిడిపి 2015 లో తొమ్మిదిశాతం గరిష్టానికి చేరింది. గత సంవత్సరం ఐదుశాతం కంటే తక్కువకు పడిపోయింది. రిటైల్ ద్రవ్యోల్బణం గతఏడాదిలో 4.6శాతంగా ఉంది. మౌలిక వనరుల కల్పన లేనేలేదు. కేవలం పర్యాటకమే ఆధారంగా నడిచే ఈ హిమాలయ దేశంలో సొంతరాజ్యాంగం కూడా అమలుకు రాలేదు. అందువల్లనే ఇప్పుడు ప్రజలు తిరగబడుతున్నారు. నేతల అసమర్థ పాలనకు చెక్‌పెడుతున్నారు. అయితే మళ్లీ మాజీ రాజు జ్ఞానేంద్రషాయే వస్తారా లేక మరెవ్వరయినా రాజవంశీకులు వస్తారా అన్నది నిర్ధారణ కావాల్సి ఉంది. ఇటీవలి కాలంలో ఖాట్మండుతో సహా కొన్ని ప్రాంతాల్లో మాజీ రాజుజ్ఞానేంద్రషా విస్తృతంగా పర్యటనలు చేసారు. దీన్ని బట్టిచూస్తే మళ్లీ ఆయన సింహాసనం అధిరోహించాలన్న పట్టుదలతో ఉన్నారని తెలుస్తోంది. అందుకే ఇప్పటి ప్రభుత్వం నేపాల్ రాజును అరెస్టు చేసేందుకు ఉపక్రమిస్తోంది. ఆయన అరెస్టుతో మొత్తం సర్దుకుంటుందని ప్రగాఢ విశ్వాసంతో ఉంది. ●

---

# తరుగుతున్న నీటి వనరులు, పెరుగుతున్న అవసరాలు

**సుంకవల్లి సత్తిరాజు**

ఒకప్పుడు భారతీయ సమాజంలో చెరువులకు,చెట్లకు అధిక ప్రాధాన్యత నిచ్చేవారు. నదులను దైవంగా భావించే వారు. ఇప్పటికీ నదులకు పుష్కరాలు జరుపుతూ నదుల ప్రాధాన్యత చాటి చెబుతున్నారు. మన విశ్వాసాలు ఎలా ఉన్నా, ఎవరు నమ్మినా, నమ్మకపోయినా మన సంస్కృతీ సాంప్రదాయాల్లో దాగి ఉన్న నిగూఢమైన సందేశాన్ని కాదనలేం. పంచభూతాల్లో పరమాత్మను పూజించడం,వనాలు,వృక్షాలు, నదులను దేవతలుగా భావించడంవలన వాటి పరిరక్షించడంలో అధిక శ్రద్ధ చూపడం జరిగింది. గతంలో భూగర్భ జలాలు సమృద్ధిగా ఉండేవి.జనాభా పరిమితంగా ఉండడం వలన ఉన్న జనాభాకు సరిపడా పంటలు పండించడానికి నీరు సమృద్ధిగా లభించేది. చెరువుల క్రింద ఎన్నో ఆయకట్టు భూములుండేవి.వాటికి చెరువుల నుండి నీరు మళ్లించి పంటలను పండించి,భూములను సస్యశ్యామలం చేసేవారు. కేవలం కొన్ని అడుగుల లోతులో నీరు లభ్యమయ్యేది.నాటి కాలంలో బావుల తవ్వకం మానవ శక్తితో ముడిపడిఉండేది. రోజుల తరబడి వర్షంకురిసినా ఇప్పటి మాదిరిగా పరిస్థితులు ఉండేవికావు. కురిసిన ప్రతీ చినుకు నేలలోకి ఇంకిపోవడం వలన భూగర్భజలాలు పుష్కలంగా ఉండేవి.కాలక్రమంలో అనేక మార్పులొచ్చాయి. బావులు మాయమైపోయాయి. బావులను పూడ్చి, డ్రిల్లింగ్ మెషీన్ల సహాయంతో బోర్‌వెల్స్‌ను తవ్వి సబ్‌మెర్సిబుల్ మోటార్లు అమర్చి వందల అడుగుల లోతుల్లో నిక్షిప్తమైన జలరాశులను వెలికితీసి, వ్యవసాయం చేస్తున్నారు. అయితే ఇదే సందర్భంలో వ్యవసాయానికి నీటిని విచ్చలవిడిగా వినియోగించడం వలన భూగర్భ జలాలు తరిగిపోతున్నాయి.భవిష్యత్తులో భూగ్రహం మీద జీవరాశుల మనుగడ దుర్భరంగా మారే ప్రమాదం పొంచి ఉన్న దృష్ట్యా ఇతర గ్రహాలపై స్థిరపడడానికి శాస్త్రవేత్తలు తమ కృషిని ముమ్మరం చేసారు. అంతరిక్ష పరిశోధనలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. నివాసయోగ్యం కాని గ్రహాలపై పరిశోధనలు చేయడం కంటే, భూగ్రహాన్ని సంరక్షించుకోవడంపై దృష్టిసారించడమే ఉత్తమోత్తమం. సకల జీవరాశుల మనుగడకు నీరు అత్యంత ఆవశ్యకం. భూవాతావరణ పరిరక్షణకు పచ్చదనం అవసరం.అలాంటి పచ్చదనం పరిఢవిల్లాలంటే నీరు అవసరం. భారతదేశంలో నదులు, సరస్సులు, చెరువులు వంటి నీటివనరులతో పాటు, భూగర్భజలాల లభ్యత కూడా ఉంది.భూగర్భ జలాలు అత్యంత సహజసిద్ధమైన నీటివనరులు. బోరు బావుల ద్వారా అధిక మొత్తం భూగర్భజలాలను వెలికితీసి వ్యవసాయానికి, త్రాగు నీటికి, ఇంటి పనులకు, పశువులకు, ఇతర అవసరాలకు భూగర్భజలాలను ఉపయోగిస్తున్నాం. సౌదీఅరేబియా వంటి కొన్ని దేశాల్లో నీటి లభ్యత అతిస్వల్పం. కేవలం మూడు శాతంకంటేతక్కువ వర్షపాతంగల ఈ దేశంలోసముద్ర జలాల్లోని ఉప్పును నిర్లవణీకరణ ప్రక్రియ ద్వారా తొలగించి ఉప్పు నీటిని మంచినీరుగా మారుస్తున్నారు.ఎడారి దేశాలైన సౌదీ అరేబియా, ఖతార్‌లు తమ నీటి అవసరాల కోసం ఉప్పునీటిని మంచి నీటిగా మార్చే డీశాలినేషన్ ప్రక్రియను ఎన్నుకోవడం ప్రశంసనీయం. కువైట్ కూడా ఇదే విధమైన పరిజ్ఞానంతో మంచినీటిని సమకూర్చుకుంటున్నది. నదులు, చెరువులు అంతరించిపోయి, భూగర్భజలాలు అడుగంటిపోతున్న నేపథ్యంలో తీవ్రమైన నీటిసమస్యను అధిగమించడానికి నీటికొరత గల దేశాలన్నీ డీశాలినేషన్ టెక్నాలజీ అనుసరించక తప్పదేమో. అయితే ఇందుకు గల అవకాశాలను, సాధ్యాసాధ్యాలను మన దేశం కూడా పరిశీలించాలి. కేంద్ర పాలిత ప్రాంతమైన లక్షదీవుల్లో ఇప్పటికే ఇలాంటి ప్రక్రియ ప్రారంభమైనది. ప్రపంచంలో సహజసిద్ధమైన నీటివనరులు తగ్గిపోతున్నాయి. ప్రపంచంలో అత్యధిక నీటికొరతను ఎదుర్కొనే నగరాల్లో లండన్ కూడా ఉంది. జపాన్ లోని టోక్యో నగరం ప్రపంచంలో అత్యధిక నీటి కొరతగల నగరంగా పేర్కొనబడుతున్నది. భవిష్యత్తులో ప్రజల మధ్య,ప్రాంతాల మధ్య జలజగడాలు హోరెత్తి, భయనక పరిస్థితులు ఏర్పడబోతున్నాయి.సమీప భవిష్యత్తులో నీటికొరత వలన స్నానాలు కూడా చేయలేని పరిస్థితులు దాపురిస్తున్నాయి.అంతరిక్షంలో వ్యోమగాముల తరహాలోనే మానవ జీవితం మారే అవకాశం ఉంది.పారిశ్రామిక,సాంకేతిక ప్రగతితో ముందుకు



దూసుకుపోతూ, అంతరిక్షంలో విహరించాలని ఊహలు కంటూ, భూగోళాన్ని వదలి ఖగోళం వైపు దృష్టి సారించిన మానవ జీవులపై ప్రకృతి ప్రకోపించబోతున్నది.మానవతప్పిదాలే మారణహోమాలై, మానవాళిని మింగేయడానికి సంసిద్ధంగా ఉన్నాయి.జీవించడానికి అనుకూలమైన భూగ్రహాన్ని నీరు లేకుండా చేసి నిర్జీవంగా మార్చే చర్యలతో యావత్ మానవ ప్రపంచం మూల్యం చెల్లించక తప్పని పరిస్థితులు భూమిపై తాండవిస్తున్నాయి. జనానికి జీవనాధారమైన జలాన్ని మాయం చేసి, భవిష్యత్తును శాసించాలని చేసే ప్రయత్నాలు భీతి గొల్పుతున్నాయి. ఈ సమస్త సృష్టి జలం అనే ఇంధనంతో ముడిపడి ఉంది.సకల జీవరాశుల మనుగడకు వివిధ రూపాల్లో నీరు అవసరం.ప్రపంచంలో సగటున ప్రతీవ్యక్తి వివిధ అవసరాల కోసం 300లీటర్ల వరకు నీటిని వినియోగిస్తున్నాడు. భారతదేశంలో సగటున ఒకవ్యక్తివివిధ అవసరాల కోసం రోజుకి 135లీటర్ల నీటిని వినియోగిస్తున్నాడు. నీటిని శుద్ధి చేయడానికి మనం వాడే ఆర్వో ప్యూరిఫైయర్ల ద్వారా 75శాతం నీరు వృథా అవుతుంది.800కోట్ల జనాభాగల ప్రపంచంలో సుమారు 400కోట్ల జనాభా ప్రతీ ఏటా కనీసం ఒకనెలలో తీవ్ర నీటికొరతను ఎదుర్కొంటున్నారు. నీరు లేకుండా ఈప్రపంచంలో మానవ అవసరాలు తీరవు.పెరుగుతున్న పారిశ్రామీకరణ, అర్బనైజేషన్ వలన ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురౌతున్నారు. పరిశుభ్రమైన నీటిని వినియోగించేవారు ప్రపంచంలో అధికంగా ఉన్నారు. ప్రపంచంలో చైనా, అమెరికా, బ్రెజిల్, రష్యా, మెక్సికో, భారత్, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాలు ప్రతిఏటా 878ట్రిలియన్ గ్యాలన్ల నీటిని ఉపయోగిస్తూ అధిక నీటిని ఉపయోగించే దేశాల జాబితాలో ఉన్నాయి. చైనా,అమెరికా దేశాలు రెండూ 673 ట్రిలియన్ గ్యాలన్ల నీటిని ఉపయోగిస్తున్నాయి. ఇండియా ప్రతీ ఏటా 30 ట్రిలియన్ గ్యాలన్ల నీటిని వినియోగిస్తూ నీటి వినియోగంలో ఆరవ స్థానంలో ఉంది.ప్రపంచం మొత్తం మీద ప్రతీఏటా సుమారు 4 ట్రిలియన్ క్యూబిక్ మీటర్ల స్వచ్ఛమైన నీటిని వినియోగిస్తున్నారు. గత వందసంవత్సరాల్లో నీటి వినియోగం విపరీతంగా పెరిగింది. జనాభా పెరుగుదల, పారిశ్రామీకరణ, వ్యవసాయం, పశుపోషణ వంటి వివిధ రంగాలతో పాటు అనేక రంగాలకు నీటి అవసరం ఏర్పడింది. ప్రపంచంలో ప్రతీవ్యక్తికి సగటున ప్రతీ రోజు 5 లీటర్ల నీరు అవసరం. అయితే కొన్నిదేశాల ప్రజలు విచ్చలవిడిగా త్రాగు నీటిని వినియోగిస్తున్నారు. మన దేశంలో బెంగళూరు, ఢిల్లీ, జైపూర్, చెన్నై, ఇండోర్, ముంబై, హైదరాబాద్, లక్నో వంటి భారతీయ నగరాలు నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. యమునా నది కలుషితం కావడం వలన ఢిల్లీ నగరవాసులు నీటికోసం భూగర్భ జలాలపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇటీవల జరిగిన ఢిల్లీఅసెంబ్లీ ఎన్నికల్లో యమునా నదీజలాలు కలుషితం కావడం కూడా ఆమ్ ఆద్మీ పార్టీ అపజయానికి చాలావరకు కారణభూతమైన విషయాన్ని కాదనలేం. దేశవ్యాప్తంగా ఒకప్పటిచెరువులు, నాలాలు చరిత్రలో ముగిసిన అధ్యాయంగా మిగిలిపోతున్నాయి. ఇప్పుడు నగరాలు కాంక్రీటు అరణ్యాల్లా మారిపోయాయి. నీరుపోయేమార్గం లేక జనావాసాలు మునిగిపోతున్నాయి. వర్షపు నీరు వృథాగా మారి, భూగర్భ జలాలు స్థాయి పెరగడం లేదు. నీటి వాడకం విపరీతంగాపెరిగింది. సాగునీటికి,త్రాగునీటికి భూగర్భజలాలపై ఆధారపడడం,వందల అడుగుల లోతునుండి నీటిని తోడడం వలన భూగర్భ జలాలన్నీ అడుగంటిపోతున్నాయి. నీటివాడకం విపరీతంగా పెరిగిపోయింది. నదులన్నీ వరదలొస్తే పొంగిపొర్లుతున్నాయి. వరదొస్తే జలమయం,కరువొస్తే అయోమయం. ఇదీ మన నీటి నిర్వహణా సామర్థ్యంలో తొంగి చూస్తున్న లోపభూయిష్టమైన విధానం.చెరువుల ఆక్రమణ అరికట్టాలి. చెరువుల్లో పూడికతీయాలి. చెరువులను నీటితో నిండే పరిస్థితులను సృష్టించాలి. వర్షపు నీరురోడ్లపై ప్రవహించకుండా భూమిలో ఇంకిపోయేలా చేయాలి. నదీజలాలు వృథాకాకుండా ఆనకట్టలు నిర్మించాలి. వేసవికాలంలో నీటి కొరత లేకుండా రిజర్వాయర్లలోనీరునిల్వ ఉండేలా చూడాలి. నీటిని విచ్చలవిడిగా వినియోగించకుండా, పొదుపు చర్యలు పాటించాలి. పటిష్టమైన నీటి నిర్వహణా సామర్థ్యాన్ని పెంచాలి. నదుల అనుసంధానం వలన జల సమస్యలను పరిష్కరించవచ్చు. ప్రకృతిని పరిరక్షించడం ద్వారా వాతావరణంలోని అవాంఛనీయ పరిణామాలను అరికట్టవచ్చు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నీటి యాజమాన్య పద్ధతులు చేపట్టాలి. ●

# జిల్లా ప్రజలకు శ్రీవిశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు తెలిపిన నేతలు

**- ఎంపీ మాగుంట, మంత్రి స్వామి, ఎమ్మెల్యే దామచర్ల, మాజీ మంత్రులు బాలినేని, శిద్దా**

**ఒంగోలు, ప్రభాతవార్త**







జిల్లా ప్రజలకు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, మాజీ మంత్రులు బాలినేని శ్రీనివాసరెడ్డి, శిద్దా రాఘవరావులు వేర్వేరు ప్రకటనలో శ్రీవిశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన తెలుగు సంవత్సరం ప్రారంభానికి చిహ్నంగా జరుపుకొనే తెలుగువారి మొదటి పండుగ ఉగాది. నూతన తెలుగు సంవత్సరాది, చైత్రమాసం, పాడ్యమి తిథి, శుక్లపక్షం అన్ని ఈ పండుగతోనే వస్తాయి. సృష్టికర్త బ్రహ్మ దేవుడు ఈ రోజు నుంచే సృష్టిని ప్రారంభించినట్లు పురాణాలు తెలియజేస్తున్నాయి. జీవితంలో కష్టనష్టాలు సుఖ సంతోషాలు తప్పక ఉంటాయని అన్నింటిని స్వీకరించాలనేదే ఉగాది పచ్చడి సందేశం. ఈ ఉగాది జిల్లా ప్రజలకు శ్రీ విశ్వావసు నామ సంవత్సరమంతా సుఖ సంతోషాలు అందించాలని కోరుకుంటున్నాను. శ్రీ విశ్వావసు నామ ఉగాది పండుగను పంచాంగ శ్రవణం తదితర సాంప్రదాయ కార్యక్రమాలతో, మంచి కొత్త లక్ష్యాలతో సంతోషంగా జరుపుకోవాలని కోరుతూ జిల్లా ప్రజలందరికి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఐఐఎం ఇండోర్ నుంచి మాస్టర్స్ డిగ్రీ అందుకున్న ఆదిమూలపు విశాల్

**మార్కాపురం, మార్చి 29, ప్రభాతవార్త**



మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ కుమారుడు జార్జి విద్యా సంస్థల కార్యదర్శి ఆదిమూలపు విశాల్ ప్రతిష్టాత్మక మేనేజ్మెంట్ విద్యాసంస్థ ఐఐఎం ఇండోర్ నుంచి మేనేజ్మెంట్లో మాస్టర్స్ డిగ్రీ పట్టాను అందుకున్నారు. శనివారం జరిగిన ఐఐఎం ఇండోర్ జాతీయ విద్యా సంస్థ 26వ స్నాతకోత్సవంలో ఆయన ఈ ఘనతను సాధించారు. ఐఐఎం బోర్డు ఆఫ్ గవర్నర్స్, చైర్మన్ మురుగప్ప గ్రూప్ ఆఫ్ కంపెనీస్ డాక్టర్ ఎం. ఎం మురుగన్ చేతులమీదుగా ఈ యొక్క మాస్టర్స్ డిగ్రీని ఆయన అందుకున్నారు. అంతేకాకుండా కార్పొరేట్ ఇంటరాక్షన్ కమిటీ సెక్రటరీగా అందించిన సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జార్జి విద్యా సంస్థల సాంకేతిక సలహాదారు మరియు మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు. ప్రతిష్టాత్మక ఐఐఎం ఇండోర్ నుంచి మాస్టర్స్ డిగ్రీని సాధించిన జార్జి విద్యా సంస్థల కార్యదర్శి ఆదిమూలపు విశాల్ కు జార్జి విద్యాసంస్థలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అభినందించిన వారిలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య,అధ్యాపక అధ్యపకేతర సిబ్బందితోపాటు విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## ఎంపీ మాగుంటను కలిసిన ఏపీ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించటం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ మజ్దూర్ సంఘ్ 70వ వార్షికోత్సవ వేడుకలు సంబంధించి బీఎంఎస్ కరపత్రాన్ని వారికి అందజేయడం జరిగింది. ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ డైరీని వారికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించుటలో ఎల్లప్పుడూ అండగా ఉంటానని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ టంగా సాంబశివరావు, సీపీడీసీఎల్ కంపెనీ సెక్రటరీ పి.ప్రసాద్, కంపెనీ ట్రెజరర్ ఏ.దుర్గా ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ రమేష్, ఆర్గనైజేషన్ సెక్రటరీ రంగమన్నార్, కే.ప్రతాప్, గోపి, ఏఈ శ్రీనివాసరెడ్డి, కృష్ణ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలతో జనం ఆందోళన

**- ఎన్‌హెచ్ఎఐ అధికారితో కాటమాల**

**ఒంగోలు టౌన్, మార్చి 29, ప్రభాతవార్త**



కంభం-బేస్తవారిపేట జాతీయ రహదారిపై బాణం గుర్తు డివైడర్ వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు కాటమాల చెన్నకేశవరావు మంగళగిరిలో ఎన్‌హెచ్ఎఐ అధికారిని కలసి వివరించారు. రాత్రివేళల్లో డివైడర్ అర్థం కాక వాహనాల డ్రైవర్స్ ప్రమాదాల బారిన పడుతున్నారని, రోడ్డు సేఫ్టీ ఇంజనీర్స్‌చే ఇన్‌స్పెక్షన్ జరిపి ప్రమాద సూచిక బోర్డు ఏర్పాటు చేయాలనా న్నరు. రోడ్డు ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ సమస్యను నివారించాలన్నారు.

## చేనేత వస్త్రాలపై 30 శాతం తగ్గింపు - మేనేజర్ వరూధిని వెల్లడి

**ఒంగోలు టౌన్, మార్చి 29, ప్రభాతవార్త**

ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా ఆప్కో చేనేత వ స్త్రాలపై 30 శాతం ప్రత్యేక తగ్గింపు ఇస్తున్నట్లు ఆప్కో హ్యాండ్‌లూమ్ హౌస్ మేనేజర్ పి.వరూధిని ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని రకాల చేనేత వ స్త్రాలపై 50 శాతం వరకు తగ్గింపు వుందని తెలిపారు. స్థానిక ట్రంక్‌రోడ్డు లోని ఆప్కో షోరూమ్ సందర్శించి వెంకటగిరి, మాధవరం, బందర్, ఉప్పాడ చీరలు, ధోవతులు తదితర చేనేత వస్త్రాలు కొనుగోలు చేసి చేనేత పరిశ్రమను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.

## క్విస్ కళాశాలలో ఉగాది, రంజాన్ సంబరాలు

**ఒంగోలు టౌన్, మార్చి 29, ప్రభాతవార్త**



క్విస్ కళాశాలలో ఉగాది, రంజాన్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులతో వచ్చి ఉగాది పచ్చడి చేయగా ఉగాది విశిష్టతను అధ్యాపకులు వివరించారు. ముస్లిం విద్యార్థులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఆటల పోటీలు, క్విజ్‌లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

## 29వ డివిజన్‌లో ఘనంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు

**ఒంగోలు, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ ఆదేశాల మేరకు శనివారం 29వ డివిజన్లో పెద్దిశెట్టి చంద్ర వరలక్ష్మి ఆధ్వర్యంలో 43 వసంతాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న నందమూరి తారక రామారావు చిత్రపటానికి నివాళులు అర్పించి, జెండా ఎగరవేసి అనంతరం కేక్ కట్ చేశారు. డివిజన్లో తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు స్వీట్ హాట్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు షైనీ,గుంజి విజయలక్ష్మి, ఎండ్లూరి నాగేశ్వరరావు, డీలక్స్ మస్తాన్, ఆటో మస్తాన్, సయ్యద్ రబ్బాని,షేక్ సుభాని, పోతంశెట్టి దుర్గాప్రసాద్, పోతంశెట్టి ఈశ్వర్, పోతంశెట్టి శ్రీనివాసరావు,నగర పార్టీ ఉపాధ్యక్షుడు కసుకుర్తి అంకరాజు, మేరీ రత్నకుమారి, 28 వ డివిజన్ అధ్యక్షులు కత్తుల శివశంకర్,తోట శ్రీధర్,తోట నారాయణ,ముత్యాల రమణమ్మ,పాపిశెట్టి శంకరమ్మ,అయినా బత్తిన నాగలక్ష్మి,గోపిశెట్టి వరలక్ష్మి, నాగలింగేశ్వరరావు,షేక్ కాలీషా,షేక్ సర్దార్, చెన్ను ప్రసాద్, రాయల వెంకట్రావు, పాపిశెట్టి బాబి, కండ్లగుంట మస్తాన్ బాబు,పాపిశెట్టి సుబ్బారావు, నున్నా రామాంజనేయులు, బేతిరెడ్డి సాయి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## వైవీని పరామర్శించిన ఎంపీ మాగుంట

**ఒంగోలు, ప్రభాతవార్త**



పార్లమెంటు సభ్యులు వైవీ సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ ఇటీవల స్వర్గస్తులైనందున ఒంగోలులోని వారి స్వగృహం నందు వైవీ సుబ్బారెడ్డిని వారి కుటుంబ సభ్యులను ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాత, అయినా బత్తిన ఘన శ్యామ్, తాతా ప్రసాద్‌లు శనివారం పరామర్శించారు.

# సామాజిక న్యాయం టీడీపీతోనే సాధ్యం

- పార్టీ ఆవిర్భావం నుంచి సేవలందించిన సీనియర్ కార్యకర్తలకు సన్మానం
- కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం
- పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తల కష్టాన్ని విస్మరించని టీడీపీ
- ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి

**ఒంగోలు, ప్రభాతవార్త**




ప్రజల ఆత్మగౌరవం కోసం స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపిస్తే తెలుగు ప్రజల ప్రతిభకు విశ్వవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఘనత మాత్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుదే ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. శనివారం ఒంగోలు నగరంలో జరుగుతున్న టీడీపీ 43వ ఆవిర్భావ వేడుకలను నగరంలో అత్యంత వైభవంగా జరుపుకున్నారు. తొలుత ఒంగోలు నగరంలోని రామ్‌నగర్‌లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వర్గీయ ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట మాట్లాడుతూ రాష్ట్రం కోసం మహనీయుడు ఎన్టీఆర్ పెట్టిన పార్టీనే టీడీపీ అని కొనియాడారు. పార్టీ ఆవిర్భావానికి చారిత్రక అవసరం ఏర్పడిందన్నారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడం ఆషామాషి విషయం కాదని ఆ ఘనత ఒక్క టీడీపీకే దక్కిందన్నారు. యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చింది ఎన్టీఆర్ అని ఆయన గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమం సమపాలలో అమలు చేస్తూ తెలుగు నాట సామాజిక విప్లవానికి తెలుగుదేశం పార్టీ నాంది పలికిందన్నారు. ఒకప్పుడు ఓటర్లుగా మాత్రమే ఉన్న బడుగు, బలహీన వర్గాలను లీడర్లుగా మార్చిన ఘనత అన్న ఎన్టీఆర్‌దే అన్నారు. దేశంలోనే తొలి సారిగా మహిళలకు ఆస్తిలో హక్కు పేదవాడు కడుపు నింపే రూ.2లకే కిలో బియ్యం, నిరుపేదలకు పక్కా ఇళ్లు ఇలాంటి ఎన్నో జనహిత కార్యక్రమాలతో దేశంలోనే సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన పార్టీ ఏదైనా ఉంటే అది ఒక తెలుగుదేశం పార్టీ అని మాగుంట పేర్కొన్నారు. ఏపీ టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ 1995లో పార్టీ పగ్గాలు చేపట్టిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో నేటికి బడుగు, బలహీన వర్గాల వారికి పెద్ద పీట వేస్తున్నారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటి నిర్మాణం ద్వారా తెలుగు వారి ప్రతిభను ప్రపంచ నలు మూలలకు విస్తరింపచేశారని ఆయన కొనియాడారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు యువతరం పేరిట సుదీర్ఘ పాదయాత్ర చేపట్టి తండ్రికి తగ్గ తనయుడిగా నిరూపించుకున్నారని లోకేష్‌ను ప్రశంసించారు. ఇటు పార్టీలోనూ, అటు పాలన పరంగానూ విప్లవాత్మక మార్పులు తెస్తున్న మంత్రి లోకేష్‌ను ఆయన అభినందించారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ పార్టీ కోసం కష్ట పడ్డ ఏ కార్యకర్తకు అన్యాయం లేకుండా చూడటం తెలుగుదేశం పార్టీదని అన్నారు. విలువలతో కూడిన రాజకీయం తెలుగుదేశం పార్టీకిమాత్రమే సాధ్యమని అన్నారు. టీడీపీ బలమే కార్యకర్తలు అని, తెలుగుదేశం జెండాను అజెండాను నిలబెట్టేది, ముందుకు తీసుకెళ్లేది కార్యకర్తలే అని అన్నారు. వారి అంకితభావమే పార్టీకి శ్రీరామ రక్ష అని, టీడీపీ కార్యకర్తలకు పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఐవీ సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మహిళలు స్వయంగా వ్యాపారాలతో ఉన్నత స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సబ్సిడీ రుణాలు అందజేస్తున్నామని తద్వారా మహిళలలో ఆత్మస్థైర్యాన్ని నింపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. 43 సంవత్సరాల క్రితం పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం టీడీపీని స్థాపించిన అన్న ఎన్టీఆర్ ముందు చూపుతో చంద్రబాబు పాలన దక్షతతో ఇప్పటికే టీడీపీ అధికారంలో కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. నగరంలోని రిమ్స్ ఆసుపత్రితో పాటు పలు డివిజన్లలో 43వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# బంగారు బాల్యం... భేష్ !!

- జిల్లాలో అమలవుతున్న ప్రత్యేక కార్యక్రమానికి ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు ప్రదానం
- నిర్వాహకుల చేతుల మీదగా అందుకున్న జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

**ఒంగోలు, ప్రభాతవార్త**



గ్రామాల్లోనూ... మండలాల్లోనూ... డివిజన్లలోనూ... జిల్లా కేంద్రంలోనూ... మొత్తంగా... జిల్లావ్యాప్తంగా... గత 7 నెలలుగా వినిపిస్తున్న పేరు బంగారు బాల్యం !.. ప్రకాశం జిల్లాలో అమలవుతున్న ఈ కార్యక్రమం డిసెంబరులో సి.ఎం. నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్సులోనూ ప్రతిధ్వనించింది. ముఖ్యమంత్రి సైతం మెచ్చుకున్నారు. ఇప్పుడు ఏకంగా స్కోచ్ అవార్డును సైతం కైవసం చేసుకుంది! శనివారం ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో స్కోచ్ నిర్వాహకుల చేతుల మీదగా జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఈ అవార్డును అందుకున్నారు. తద్వారా యావత్ దేశాన్నీ బంగారు బాల్యం ఆకర్షించింది !.. ప్రతి ఒక్కరికీ చర్చనీయ అంశంగా మారింది!!.

కలెక్టర్ మానస పుత్రిక !

జిల్లా కలెక్టరుగా ఏ.తమీమ్ అన్సారియా గత ఏడాది జూన్ 27 వ తేదీన బాధ్యతలు చేపట్టారు. భౌగోళికంగా, సామాజికంగా భిన్న పరిస్థితులు ఉన్న జిల్లాపై అవగాహన కోసం జూలై నెలలో ఆమె విస్తృతముగా క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ క్రమంలో జిల్లాలో, ముఖ్యంగా పశ్చిమ ప్రాంతంలో బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతుండడాన్ని గమనించారు. ఇలాంటి బాలికలలో పోషకాహార లోపాన్నీ గుర్తించారు. అదే నెల 27వ తేదీన ఒంగోలులోని బాల సదన్, శిశుగృహను కూడా కలెక్టర్ సందర్శించారు. ముద్దులొలికే పాలబుగ్గల చిన్నారులు తల్లిప్రేమకు నోచుకోలేక, తండ్రి ఆదరణ లభించక అనాథలుగా ఉండడాన్ని చూసి చలించిపోయారు. ఒక స్త్రీగా, ఇద్దరు బిడ్డల తల్లిగా ఉన్న ఆమె హృదయం ద్రవించింది !. పసిబిడ్డలను ప్రేమతో ఎత్తుకొని హత్తుకున్నారు. జిల్లా పరిపాలనా అధికారిగా ఉన్న ఆమెకు తన ప్రథమ కర్తవ్యం ఏమిటో బోధపడింది!. బాల్య వివాహాలలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్న ప్రకాశం జిల్లాను ఈ రుగ్మతతోపాటు పోషకాహార లోపం నుంచీ, బాల కార్మిక సమస్యల నుంచీ విడిపించి, ప్రతి బిడ్డ బాల్యం బంగారుమయం చేయాలని తలపోశారు. ఆమె మదిలో మెదిలిన ఈ ఆలోచనకు బంగారుబాల్యం అని నామకరణం చేశారు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రివర్యులు డా.డోలా బాల వీరాంజనేయ స్వామి !. వెన్నుతట్టి ప్రోత్సహించారు నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి !. అంతే... వీరిరువురి ప్రత్యక్ష సమక్షంలో ఒంగోలులోని రిమ్స్ ఆడిటోరియంలో ఆగష్టు 29న బంగారుబాల్యం కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా !!.

## చీమకుర్తి పట్టణంలో రూ.16 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు

**- చీమకుర్తి మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం**

**చీమకుర్తి, మార్చి 29, ప్రభాతవార్త**



చీమకుర్తి పట్టణంలో మౌలిక వసతుల కల్పన కోసం సుమారు 16 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేయడానికి మున్సిపల్ పాలకవర్గం ఆమోదం తెలిపింది. చీమకుర్తి మున్సిపల్ కార్యాలయపు సమావేశపు హాలులో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశానికి చైర్ పర్సన్ గోపరపు రాజ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. కమిషనర్ వై.రామకృష్ణ ఆధ్వర్యంలో అధికారులు ఆయా శాఖల గూర్చి నివేదికను సమర్పించారు. చీమకుర్తిలోని పలు వార్డుల పరిధిలో సిమెంటు రోడ్లు, మురుగు కాలువలు కల్వర్టుల నిర్మాణం కోసం 2.60 కోట్ల రూపాయలు అవసరమని కలెక్టర్ ఆధ్వర్యంలో డి ఎం ఎఫ్ టి సంస్థను కోరుతూ తీర్మానం తెలిపారు. పట్టణంలో అందరికీ మంచినీటి సరఫరా పథకం కోసం గతంలో ప్రభుత్వం 61.20 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసింది. ఈ ప్రాజెక్టును నిర్వహిస్తున్న కాంట్రాక్టర్కు సదరు పనికి సంబంధించి బిల్లును ప్రభుత్వం చెల్లింపు చేయనందున ఆ కాంట్రాక్టర్ పనిని నిలుపుదల చేసియున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చీమకుర్తి పురపాలక సంఘం నకు మంచినీటి పథకం పనులకు రివైజ్ చేస్తూ 73.94 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి ఉన్నారు. ఈ పథకం నిర్వహణ కోసం అదనంగా మరో 12 కోట్ల రూపాయల నిధులు ప్రభుత్వ మంజూరు చేసినట్లు అయింది. చీమకుర్తి లోని 11, 12, 13 వార్డులలో 15వ ఆర్థిక సంఘం నిధులు ద్వారా సమకూరిన 49 లక్షల రూపాయలను ఖర్చు చేయడం కోసం తయారు చేయబడిన ఏడిపి ని కౌన్సిల్ ఆమోదం తెలిపింది. చీమకుర్తి లోని గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల ప్రహరీ గోడ, వాటర్ ట్యాంక్, ఆట స్థలము, చిన్న తరహా మరమ్మత్తులు కోసం డిఎంఎఫ్టి నుంచి కోటి రూపాయల నిధులు విడుదల కాగా దీన్ని ఏర్పాటు చేయడం కోసం కౌన్సిల్ సభ్యులు ఆవాదం తెలిపారు. చీమకుర్తి ఎస్ఎస్సి కాలనీ వద్ద కొత్తగా నిర్మిస్తున్న అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి గతంలో 80లక్షల రూపాయలు నిధులు విడుదల కాగా, అదనంగా 27.29 లక్షల రూపాయలు ప్రభుత్వ మంజూరుచేసి ఉన్నది. ఈ నిధులతో కొరవ పనులను పూర్తి చేయడం కోసం సభ్యులు ఆమోదం తెలిపారు. సమావేశంలో కౌన్సిలర్లు తప్పెట బాబురావు,పాటిబండ్ల గంగయ్య,భీమన వెంకట్రావు మాట్లాడుతూ ఏడాది నుంచి సభ్యుల గౌరవ ఎత్తరు రావడంలేదని ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ వేతనాలను త్వరగా విడుదల చేయాలని కోరారు. చీమకుర్తి మున్సిపాలిటీలో తాత్కాలిక పద్ధతిపై పనిచేస్తున్న 36 మంది పారిశుద్ధ కార్మికులు ఇంజనీరింగ్ సిబ్బందిని పనిచేయడానికి అంగీకరిస్తూ మరొకతీర్మానాన్ని ఆమోదించారు.మాజీచైర్మన్ చల్లా అంకులు,వైస్‌చైర్మన్ నలమోలు మాణిక్యం ఇతరకౌన్సిలర్లు పాల్గొన్నారు.

## సెయింట్ మార్క్స్ స్కూల్‌లో ముందస్తు ఉగాది, రంజాన్ వేడుకలు

**పామూరు,మార్చి29, ప్రభాతవార్త**



శ్రీ విశ్వనామ నూతన తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకుని స్థానిక సెయింట్ మార్క్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉగాది, రంజాన్ వేడుకలు శనివారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎం.జయకుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగాది పండుగ, రంజాన్ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కండే శ్రీనివాసులును పరామర్శించిన ఒంగోలు ఎంపీ మాగుంట

**ఒంగోలు, ప్రభాతవార్త**



పి డి సి సి బ్యాంక్ మాజీ చైర్మన్ కండే శ్రీనివాసులును ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పరామర్శించారు. శనివారం ఒంగోలు నగర పరిధిలోని త్రోవగుంట కండే శ్రీనివాసులు స్వగృహంలో ఆయన సతీమణి కండే ఝాన్సీరాణి చిత్రపటానికి ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కండే ఝాన్సీ రాణి మరణ వార్త తనని ఎంతో కలచేసిందని ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరారు. కుటుంబ సభ్య లకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు .కడే శ్రీనివాసులు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ అయినాబత్తిన ఘనశ్యాం, సూపర్ బజార్ మాజీ చైర్మన్ తాతా ప్రసాద్, పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, చీమకుర్తి జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, అయినాబత్తిన కృష్ణారావు, 50 డివిజన్ కార్పొరేటర్ అంబటి ప్రసాద్ రావు, కొండపి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీపతి సతీష్ , టిడిపి ఒకటవ డివిజన్ అధ్యక్షులు వై లక్ష్మీనారాయణ మండవ రాఘవరావు, విశ్రాంత ఎంఈఓ జొన్నాడ సామ్యేల్ కండే బాబురావు మాజీ కౌన్సిలర్ కట్టా సుధాకర్, పాలేటి సురేంద్ర, కండే శ్రీనివాసులు కుమార్తె నీలిమారాణి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## సహాయక స్వయం సహాయక గ్రూపు సభ్యుల సర్వే పూర్తిచేయాలి

**- పీడీ నారాయణ**

**కొత్తపట్నం, మార్చి 29. ప్రభాతవార్త**

కొత్తపట్నం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు జరిగిన వివోఏ, ఎనిమినేటర్స్ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ స్వయం సహాయక సభ్యుల సర్వేను వేగవంతం చేయాలని ప్రతి సభ్యురాలు యొక్క జీవన ,ఆర్థిక సామాజిక అంశాలు ఈ సర్వేలో ఉండాలని తెలియజేశారు. సంవత్సర వార్షిక జీవన ఉపాధి ప్రణాళిక సభ్యులకు కావలసిన వివరాలను తెలుసుకోవాలని తెలిపారు. ప్రతి గ్రూపుకు ఇస్తున్నటువంటి రుణాలను సకాలంలో రికవరీ చేయాలని తెలియజేశారు. ఈ సర్వే ప్రతి ఆరు గ్రూపులకు ఒక యనిమినేటర్ ఉంటారని వారి ద్వారా ఈ సర్వే యాప్ ద్వారా జరుగుతుందని తెలియజేశారు ఎలిమినేటర్ కు గత మూడు రోజుల నుండి శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సూచన కార్యక్రమంలో ఈ శిక్షణ కార్యక్రమంలో ఏపీఎం విజయ కుమారి, మండల అధ్యక్షులు ఏసమ్మ, సీసీలు. రామారావు, సుధాకర్, ఝాన్సీ, వివో ఏ లు,ఎనిమినేటర్స్ తదితరులు పాల్గొన్నారు



# ఉపాధి కూలీల కనీస వేతనం రూ.307

## - 202425లో కంటే అదనంగా రూ.7 పెంచిన కేంద్రం..

**దొనకొండ,మార్చి 29,ప్రభాతవార్త**



ఏప్రిల్ 1నుంచి అమలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులకు హాజరయ్యే కూలీలకు 202526 ఆర్థిక సంవత్సరంలో కనీస వేతనం రూ.307గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 202425 సంవత్సరం కంటే రూ.7 అదనంగా పెంచింది. రాష్ట్రంలో ఏప్రిల్ 1 నుంచి పెంచిన కొత్త వేతనం అమల్లోకి వస్తుందని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఉపాధి పథకంలో కూలీలకు కేంద్రం ఏటా కనీస వేతనం రాష్ట్రాల వారీగా ప్రకటిస్తుంది. ఈ మొత్తాన్ని చేరుకునే కూలీల సంఖ్య వేళ్లపై లెక్కించే పరిస్థితి. 202425లో కనీస వేతనం 300గా ప్రకటించారు. రాష్ట్రంలో ఇప్పటిరకు సగటున రూ.260గా ఉంది.

# ఘనంగా టీడీపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బల్లికురవ, మార్చి29, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లష్టర్ ఇన్‌ఛార్జ్ మలినీడి గోవిందరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం అనేది తెలుగు జాతి గర్వానికి, స్వాభిమానానికి ప్రతీక అని, 1982 మార్చి 29న నందమూరి తారక రామారావు స్థాపించిన ఈ పార్టీ తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి బీజం వేసిన గొప్ప సంస్థ అని అన్నారు.ఈ రోజు మనం 43సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానాన్ని గుర్తు చేసుకుంటున్నామని, నారా చంద్రబాబునాయుడు దీర్ఘదృష్టి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభివృద్ధి కాంక్షతో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు. ఈ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి, ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నక్కబొక్కలపాడులో తెలుగు యువత అధ్యక్షుడు దూళిపాల హనుమంతరావు, బల్లికురవలో గొట్టిపాటి లక్ష్మయ్య, చెన్నుపల్లిలో ఆళ్ల చంద్రమౌళి, యాగంటి సింగరయ్య, అంబడి పూడిలో దద్దాల అంజయ్య, మందలపు సుధాకర్, వైదనలో పోగుల కృష్ణ, పోగుల శేఖర్, మల్లయ్యపాలెంలో జూపల్లి రాఘవ, శేషగిరిరావు, ఉప్పుమాగులూరులో చెడిపోతునరేంద్ర,అమర్‌నేని సుబ్బారావు,కొప్పెరపాలెంలో కందుల సాంబశివరావు, చల్లగుండ్ల వీరాంజనేయులు తదితరులు ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు.

## అధికారుల నివేదికలతోనే మండల సమావేశం ముగిసిపోయింది

**బల్లికురవ, మార్చి29, ప్రభాతవార్త**



ప్రజా సమస్యల గురించి వాటి పరిష్కార మార్గాల గురించి ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం ఉమ్మడిగా నిర్ణయాధికారాలు తీసుకునే మండల సర్వసభ్య సమావేశాలు కేవలం అధికారుల సమావేశంగానే ముగిసిపోతున్నాయి. శనివారం ఉదయం 11గంటలకు ప్రారంభం కావాల్సిన మండల సర్వసభ్య సమావేశం ఎంపీటీసీ సభ్యులు హాజరు కాక కోరం లేక 12.30గంటలకు ప్రారంభమైంది. మండల స్థాయి నేతలతో సమాచారం సంప్రదింపులు జరిపిన తర్వాతనే ఐదుగురు ఎంపీటీసీలు అతి కష్టం మీద హాజరయ్యారు. వీరిలో ఇరువురు సంతకాలు చేసి ఇంటికి వెళ్ళిపోయారు. ఇక మిగిలింది ముగ్గురు ఎంపీటీసీలు 15 మంది అధికార యంత్రాంగం. మండలంలోని మిగిలిన గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లకు కనీసం తమ గ్రామాల సమస్యలను అధికార యంత్రాంగం దృష్టికి తీసుకురావడానికి సమావేశానికి హాజరు కావాలన్న సంకల్పం లేకపోవడం వారిని ఎన్నుకున్న ప్రజలు చేసుకున్న దురదృష్టం. దీంతో చేసేది ఏమి లేక ఎవరికి వారు తమ శాఖల పరిదిలో తయారు చేసుకున్న నివేదికలను చదివి వినిపించి మండల సమావేశాన్ని ముగించేశారు. వేసవి ఆరంభంలోనే వడగాల్పులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజానీకం, గ్రామాలలో తాగునీటి సమస్యలు, అసంపూర్తిగా మిగిలిపోయిన అభివృద్ధి పనులు, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ ఫలాల ప్రతిస్పందన, ఇలా చెప్పుకుంటూ పోతే సమస్యల గురించి అధికారుల దృష్టికి తీసుకొచ్చే వారే కరువయ్యారు. ఫలితంగా మండల మావేశాన్ని మమ అంటూ ముగించేశారు. ఈ మొక్కబడి సమావేశానికి ఎంపీపీ బడుగు శ్రీ లక్ష్మి అధ్యక్షత వహించగా ఎంపీడీఓ కుసుమకుమారి, తహశీల్దార్ రవి నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీవిశ్వావసునామ ఉగాది శుభాకాంక్షలు

## - విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**బల్లికురవ, మార్చి29, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రజలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. నూతన తెలుగు సంవత్సరం ప్రారంభానికి చిహ్నంగా జరుపుకునే తెలుగువారి మొదటి పండుగ ఉగాది. నూతన తెలుగు సంవత్సరాది, చైత్రమాసం, పాడ్యమి తిథి, శుక్లపక్షం అన్నీ ఈ పండుగతోనే వస్తాయి. సృష్టికర్త బ్రహ్మదేవుడు ఈ రోజు నుంచే సృష్టిని ప్రారంభించినట్లు పురాణాలు తెలియజేస్తున్నాయి. జీవితంలో కష్టనష్టాలు- సుఖసంతోషాలు తప్పక ఉంటాయని అన్నింటిని స్వీకరించాలనేదే ఉగాది పచ్చడి సందేశం.ఈ ఉగాది రాష్ట్ర ప్రజలకు శ్రీ విశ్వావసు నామ సంవత్సరమంతా సుఖ సంతోషాలు అందించాలని కోరుకుంటున్నాను. శ్రీ విశ్వావసు నామ ఉగాది పండుగను పంచాంగ శ్రవణం తదితర సాంప్రదాయ కార్యక్రమాలతో మంచి కొత్త లక్ష్యాలతో సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటూ రాష్ట్ర ప్రజలందరికి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# సంక్షేమ సారధి ఎన్టీఆర్ .. అభివృద్ధి ప్రదాత చంద్రన్న

## - ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య

**జరుగుమల్లి, మార్చి29, ప్రభాతవార్త**




పసుపు జెండా మనకు ముఖ్యం.. 43 ఏళ్ల ప్రయాణం ఎన్నో విజయాలు చూశాం, మరెన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నాం, ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన పసుపు జెండా మాత్రం దించని కోట్లాది మంది మనకు మాత్రమే సొంతని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికారు. ముందుగా జెండా ఆవిష్కరణ కేక్ కటింగ్ అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం ఒక సంచలనం, మొదటి గెలుపు ఒక చరిత్ర, రాజకీయాల్లో రికార్డులు కొల్లగొట్టాం, వాటిని తిరిగిరాయాలన్నా అది మనకే సాధ్యం, మూడు అక్షరాలు తెలుగువారి ఆత్మగౌరవం కోసం తొడకొట్టాయి. ఆ మూడు అక్షరాలే తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారాయి. అవి మూడు లక్షరాలు కాదు ఒక ప్రభంజనం. ఆ ప్రభంజనం పేరే ఎన్టీఆర్.

**కరుడుగట్టిన పసుపు సైన్యమే మన బలం :**

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 43ఏళ్ల క్రితం తెలుగుదేశంపార్టీ పునాది వేశారు. ఆ ముహూర్తబలం గొప్పది. పునాది గట్టిది. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగుజాతి సత్తా ఏంటో ఢిల్లీకి తెలిసేలా చేసిన చరిత్ర మన నాయకుడు అన్న ఎన్టీఆర్. 43 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాం. ప్రత్యర్థులు మీద పడుతున్నా మీసం మెలేసి తొడకొట్టిన కార్యకర్తలు మన ధైర్యం. మెడ మీద కత్తి పెట్టి వాళ్ల నాయకుడి పేరు చెప్పమంటే జై టీడీపీ, జై చంద్రబాబు అంటూ ప్రాణాలొదిలిన చంద్రయ్య లాంటి కరుడుగట్టిన కార్యకర్తలు మన పౌరుషం. ప్రత్యర్థుల కత్తులతో దాడి చేసి రక్తమోడుతున్నా పోలింగ్ బూత్ నుంచి కదలని మంజుల లాంటి కార్యకర్తలు మన దమ్ము. 43 ఏళ్లుగా పార్టీకి, పసుపు జెండాకు కాపలా కాస్తున్న పసుపు సైన్యానికి నా పాదాభివందనం. అధికారంలో ఉన్నా లేకున్నా ఇవే గర్వం వద్దు, ఇగో వద్దు, అందరం కలిసి ప్రజల కోసం పనిచేద్దాం, ప్రజల ఆశీస్సులు ఉంటేనే మనం ఉంటామన్న విషయాన్ని కార్యకర్తలు గుర్తు పెట్టుకోవాలి. ప్రజల మనసు గెలవడంతోట ప్రతి కార్యకర్త, నాయకుడు నిరంతరం శ్రమించాలని, ఈ కొండపి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు నేను సైతం వెనుకడుగువేయనని కార్యకర్తలకు నూతన జోష్ నింపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు పోటు పెద్దబాబు, దగ్గుమాటి సుబ్బారెడ్డి, ఏలూరి రాంబాబు, కోట, నలమోతు వెంకటేశ్వర్లు, నరాల సోమయ్య, జి.వెంకటేశ్వర్లు, బలరాం రెడ్డి, కొండూరు శివకోటిరెడ్డి, శివాజీ, పూర్ణ, డీవీ చంద్, డి.ప్రసాద్, ఆర్.శేషయ్య, కొమ్మలపాటి కృష్ణ, మక్కెన శ్రీనివాసరావు, బైరాగిరెడ్డి, బాలిరెడ్డి, మండలంలోని టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కంభంరూరల్, మార్చి 29, ప్రభాతవార్త**



గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని పెద్దనల్లకాల్వ గ్రామంలో శనివారం తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపి నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశంపార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు బొట్ల రంగస్వామి, దూదేకుల దీనావలి, పోదారి వెంకటరత్నం, పెద్దిబోయిన కిట్టయ్య, పెద్దిబోయిన ఖాశిం, పెద్దిబోయిన వస్సయ్య, తోట వెంకటేశ్వర్లు, పీటర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవంలోంచి పుట్టిందే తెలుగుదేశం పార్టీ

**పొన్నలూరు, మార్చి29, ప్రభాతవార్త**



తెలుగువారి ఆత్మగౌరవంలోంచి పుట్టిందే తెలుగుదేశం పార్టీ అనిరాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురష్కరించు కుని పొన్నలూరులో జరిగిన కార్యక్రమం లో మంత్రి స్వామి పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు మంత్రి స్వామి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు అనుములు సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి స్వామి మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశంపార్టీ స్థాపించి తొమ్మిది నెలల కాలంలోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని సమాజంలో అనేక విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారనిఅన్నారు. గడిచిన 43 ఏళ్ల కాలంలో పార్టీ కొన్ని సందర్భాలలో ఎన్నో ఆటుపోట్లకు లోనైనా కార్యకర్తల అండదండలతో తిరుగులేని పార్టీగా రూపాంతరం చెందిందని అన్నారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం అన్న నందమూరి తారక రామారావు పరిపాలనలో తనదైన ముద్ర వేస్తూ మధ్యాహ్న భోజన పథకం, రెండు రూపాయలకే కిలో బియ్యం, సింగల్ విండో విధానం, మహిళలకు ఆస్తిలో సమాన వాటా, పేదలకు పక్కా ఇల్లు, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, విద్య, ఉద్యోగాలలో మహిళలకు రిజర్వేషన్లు వంటి పథకాలతో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని మంత్రి స్వామి అన్నారు. అనంతరం చంద్రబాబునాయుడు నేతృత్వంలో తెలుగుదేశం ప్రభుత్వం సాంకేతికత ఉపయోగించి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచిందని అందుకు ఉదాహరణ లోక్‌సభ స్పీకర్, రాష్ట్రపతి వంటి అత్యున్నత పదవులకు దళితులకు ఎంపిక చేసేందుకు చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేశారని మంత్రి స్వామి అన్నారు. తెలుగువారు ప్రపంచంలో ఎక్కడున్నా నెంబర్ వన్‌గా ఉండాలన్నదే చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అని మంత్రి బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, పొన్నలూరు ఎంపీటీసీ గంధం స్వప్న, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షులు మండవ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి, పిల్లి వెంకట నారాయణరెడ్డి, మన్నెం రమణయ్య,మండలంలోని అన్ని గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్లతో సోదర భావంతో మెలగాలి

**బల్లికురవ, మార్చి29, ప్రభాతవార్త**



ఓటర్లతో సోదరభావంతో మెలుగుతూ వారి సమస్యల పరిష్కారానికి డీఎల్ఓలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తహశీల్దార్ రవినాయక్ అన్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో బీఎల్ఓలతో నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడారు. పూర్తి స్థాయిలో ఫారం సిక్స్ ఫారం సెవెన్,నూతన ఓటర్ల నమోదు ప్రక్రియ అంశాలపై ప్రముఖంగా చర్చించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేయించుకునేలా వీఆర్వోలు తమ వంతు పాత్రను ప్రత్యేకంగా పోషించాలన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్లు ప్రహర్ష,రవికుమార్,ఆర్ఐ పోతురాజు, వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ యోగివేమన రెడ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ మంచినీరు పంపిణీ

**కంభం రూరల్, మార్చి 29, ప్రభాతవార్త**



కంభం, అర్ధవీడు మండలాల యోగివేమన రెడ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉగాది పర్వదినం సందర్భంగా కాటమరాజు వెళ్ళే భక్తులకు స్థానిక కందులాపురం సెంటర్ నందు శనివారం ఉచిత మజ్జిగ, మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని దాతల సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఉగాది సందర్భంగా ఉచిత మంచినీరు, మజ్జిగ పంపిణీ కార్యక్రమం సహకారం అందించిన సంఘం సభ్యులకు, దాతలకు, గౌతమి డిగ్రీ కళాశాల ఎన్‌సిసి విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు.

# పోటాపోటీగా తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవం

**యర్రగొండపాలెం రూరల్, మార్చి 29, ప్రభాతవార్త**






యర్రగొండపాలెం నియోజకవర్గ హెడ్ కాటర్‌లో తెలుగుదేశంపార్టీలో గ్రూపు రాజకీయాలు మరోమారు రోడ్డెక్కాయి. తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రెండు గ్రూపులు పోటాపోటీగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి పార్టీ పిలుపు మేరకు జరిగే ప్రతి పార్టీ కార్యక్రమాలు ఘర్షణ వాతావరణంలో రెండు గ్రూపులకు చెందిన వారు పోటాపోటీగా నిర్వహిసునతన్న సంగతి తెలిసిందే. అయితే ఈసారి ఎన్‌టిఆర్ విగ్రహం టార్గెట్‌గా చర్చకు రావడం చర్చణీయాంశంగా మారింది. ప్రముఖ వైద్యులు మన్నె రవీంద్ర వర్గాన్ని విగ్రహం దగ్గర ఆపేయాలని చర్చ జరిగినట్లు అందుకు ఎరిక్షన్ బాబు వర్గం పావులు కదిపినట్లు పుకార్లు రావడంతో అసలు యర్రగొండపాలెంలో ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణకు మూల కారకుడు మన్నె రవీంద్ర అని రవీంద్ర లేనిది యర్రగొండపాలెంలో ఎన్‌టిఆర్ విగ్రహం ఎక్కడిదనే చర్చకూడా సాగింది. విగ్రహానికి నయాపైసా ఇవ్వని వారు కూడా మాట్లాడడం శోచనీయమంటూ రవీంద్ర వర్గం మాటల దాడికి దిగడం పట్టణంలో చర్చకు దారితీసింది. ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడిన 9మాసాలుగా రెండు గ్రూపుల మధ్య రాజకీయ రచ్చ జరుగుతూనే ఉంది. ఇప్పటికే మన్నె రవీంద్ర వర్గం, ఎరిక్షన్ బాబు మీద మండలాల వారీగా పలుమార్లు అధిష్టానానికి ఫిర్యాదులు చేస్తూనే ఉంది. సందు దొరికినప్పుడల్లా ఇరువర్గాలు పార్టీలో నువ్వా నేనా అనే చందంగా ఇరు గ్రూపులలో ఘర్షణ వాతావరణం నెలకొని నడుస్తున్న విషయం విధితమే.

**రవీంద్రపై అవాకులు చెవాకులు పేలుతుండడంతపై పలువురు ఆగ్రహం :**

ప్రముఖ వైద్యులు మన్నె రవీంద్రపై అవాకులు చెవాకులు పేలుతుండడంపై పలువురు రవీంద్ర వర్గం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ పుట్టుక నుంచి పార్టీ బలోపేతం కోసమే పాఅటుపడిన విషయం గుర్తుచేశారు. తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రెండు గ్రూపులు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పోటాపోటీగా ఘనంగా నిర్వహించాయి. తొలుత ప్రముఖ వైద్యులు తెలుగుదేశంపార్టీ నాయకులు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయనతోపాటు ఆయన అనుచరులు షేక్ జిలాని, చేకూరి ఆంజనేయులు, వడ్లమూడి లింగయ్య, మేకల బాదరయ్య, పోతిరెడ్డి రమణారెడ్డిలు ఉన్నారు. అనంతరం ఎరిక్షన్ బాబు పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వచ్చి ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షులు చేకూరి సుబ్బయ్య, పట్టణ అధ్యక్షులు మస్తాన్ వలి, తోట మహేష్ నాయుడు, కొత్తమాసు సుబ్రమణ్యం, తదితర నాయకులు ఉన్నారు.

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

**కొనకనమిట్ల,మార్చి29, ప్రభాతవార్త**



మండలంలోని పలు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం శనివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. గొటగట్లు బస్టాండ్ సెటర్లో టీడీపీ జెండాను ఆవిష్కరించి,సంబరాలు నిర్వహించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల టీడీపీ కన్వీనర్ మోరబోయిన బాబురావు, మాజీ మండల కన్వీనర్ తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డిలు టీడీపీ సాధించిన విజయాలు, పాలనపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌పెరికేసుఖదేవ్, నాయకులు పరిటాలసుబ్బయ్య, తిరుపతయ్య,వేముల శ్రీను, ఎం.కాటంరాజు, చిన్నారికట్ల నీటిసంఘం అధ్యక్షులుడి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పెద్దారికట్ల, వాగుమడుగు, చినమనగుండం, ఎదురాళ్లపాడు గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం గ్రామాల పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు.

# బసాపురంలో టీడీపి జెండా ఆవిష్కరణ

**కొనకనమట్ల, మార్చి29, ప్రభాతవార్త**

మండలంలోని బసాపురంలో శనివారం టీడీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. టీడీపీ జెండాను ఎగురవేసి స్వీట్లు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు అంకాల రోశయ్య, నాయకులు ఎంబడి నారాయణ, పెద్దన్న, కైపు అంజిరెడ్డి, కప్పల యోగి లక్ష్మీనారాయణ, అంకాలమల్లి ఎంబాడి నాగయ్య, భరణి గోపి, అంకాల శివ, నాగరాజు, కొండన్న, పకీరయ్య, నాగేశ్వరరావు, మిడతల వెంకట్, రమణయ్య, చిట్ల పెద్దన్నలు పాల్గొన్నారు.

# సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళుగా ఆవిర్భవించిన పార్టీ టీడీపి

## - మండల టీడీపి అధ్యక్షులు కటికె యోగానంద్



**రాచర్ల, మార్చి 29, ప్రభాతవార్త**

సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఆవిర్భవించిన పార్టీ తెలుగుదేశంపార్టీ అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కటిక యోగానంద్ అన్నారు. మండల కేంద్రమైన రాచర్ల తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించి అనంతరం కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ళు తరబడి కాంగ్రేస్ దేశాన్ని పరిపాలిస్తున్న అభివృద్ధి మాత్రం ఆశించిన స్థాయిలో జరగకపోవడం అదేవిధంగా పెత్తందారీ వ్యవస్థలో అమాయక ప్రజలు అభివృద్ధికి నోచుకోకపోవడం ఇలా ఎన్నో సమస్యలతో రాష్ట్రం కొట్టుమిట్టాడుతున్న పరిస్థితుల్లో తెలుగు ప్రజల ఆరాధ్య దైవంగా పిలవబడుతున్న అన్న ఎన్‌టి రామారావు కాంగ్రేస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా పార్టీ స్థాపించి రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కొరకు శ్రీకారం చుట్టారని అన్నారు. అణగారిపోతున్న పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పార్టీ స్థాపించి పార్టీలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పించి అందరి ఆశీస్సులు, దేవుడు దయతో రాష్ట్రంలో తిరుగులేని రాజకీయ శక్తిగా తెలుగుదేశంపార్టీ ఉద్భవించిందన్నారు. రాజకీయం అంటే ఏమిటో తెలియని వారికి కూడా రాజకీయాలు నేర్పిన తెలియజేసిన పార్టీ తెలుగుదేశంపార్టీ అన్నారు. పార్టీ వ్యవస్థాపకులు అన్న ఎన్‌టిఆర్ మన మధ్యలో లేకపోయినా ఆయన ఆశయాలను ఉనికిపుచ్చుకొని పార్టీ పగ్గాలు చేపట్టి పార్టీని మూడు పూవులు, ఆరు కాయలుగా అభివృద్ధి చేసి ప్రజలందరి ఆశీస్సులతో అధికారం చేపట్టి ప్రజా సంక్షేమం, విధేయత పనిచేస్తున్న మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మనం ఎల్లవేళలా అండదండలు అందించాలని, పార్టీ అభివృద్ధికి మనవంతు కృషిచేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు గోపిరెడ్డి జీవనేశ్వర్ రెడ్డి, పఠాన్ సనావుల్లా ఖాన్, దప్పిలి కాశిరెడ్డి, రెడ్డి కాశిరెడ్డి, యాసం లక్ష్మీరెడ్డి, పాపిశెట్టి శ్రీనివాసులు, మహేశ్వర బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ఆకవీడు గ్రామంలో యాసం లక్ష్మీరెడ్డి, సూరా ఆదినారాయణ రెడ్డి, చోళ్ళవీడు గ్రామంలో బత్తిని వెంకటేశ్వరరావు, బత్తిని రామకృష్ణ, చిన్నగానిపల్లి గ్రామంలో కరిపిరెడ్డి శివారెడ్డి, జేపి చెరువు గ్రామంలో కన్నసాని గోపాలరావు, బొల్లవరం ఆదినారాయణ, అనుములపల్లి గ్రామంలో శిరిగిరి వెంకటపతి, భూపని చిన్నకాశయ్య, గౌతవరం గ్రామంలో పాపిశెట్టి శ్రీనివాసులు, పాలకవీడు గ్రామంలో నల్లపోతుల శ్రీనివాసులు, అనుములవీడు గ్రామంలో అంబవరం శ్రీనివాసరెడ్డి, సోమిదేవిపల్లి బుడమ నాగేశ్వరరెడ్డి, రెడగాని రమణ, కప్పెట వెంకటేశ్వరరెడ్డి, యడవల్లి గ్రామంలో భవనం పుల్లారెడ్డి, భవనం శ్రీధర్ రెడ్డి, సత్యవోలు గ్రామంలో దూదేకుల సయ్యద్ మియా, గుడిమెట్ట గ్రామంలో రెడ్డి కాశిరెడ్డి, ఒద్దులవాగుపల్లి గ్రామంలో అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, కాల్వపల్లి గ్రామంలో ముత్తుముల రాజశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ జెండాలు ఆవిష్కరించి కేకులు కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు, ప్రజలకు పంచిపెట్టారు.

# పేదల సంక్షేమం కోసం ఏర్పడిన పార్టీ తెలుగుదేశం పార్టీ

## - ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

**వెలిగండ్ల, మార్చి29, ప్రభాతవార్త**



పేదల సంక్షేమం కోసం ఏర్పడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అది పేదల కోసం పని చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. వెలిగండ్లలో తెలుగుదేశం పార్టీ ఏర్పడి 43 సంవత్సరాలు అయిన సందర్భంగా పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహం వద్ద జెండాను ఆవిష్కరించి అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు. కిలో రెండు రూపాయల బియ్యం, పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, ముస్లిం మైనార్టీ సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తి, మహిళల కోసం పరితపించిన వ్యక్తి, తెలుగు జాతిని ప్రపంచ వ్యాప్తంగా తెలియజేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. మార్చి 2వ తేదీన పీసీపల్లి మండలం దివాకరపల్లిలో రిలయన్స్ వారి ఆధ్వర్యంలో బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు కొరకు రాష్ట్ర మంత్రి లోకేష్, రిలయన్స్ అదినేత అనంత అంబానీలు హాజరై శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఈ బయో గ్యాస్ వల్ల నియోజకవర్గంలోని అనేక మంది యువతకు ఉపాధి లభిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి ప్రతి పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ కర్తలు తమ కుటుంబంతో సహా హాజరై జయప్రదం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎక్కువ మంది కార్యకర్తలు హాజరైతే భవిష్యత్తులో మరిన్ని కంపెనీలు తీసుకురావడానికి అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు ముక్కు పెద్దిరెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గవదకట్ల హరికృష్ణ, జిల్లా మాజీ డీసీఎంఎస్ అధ్యక్షుడు బీరం వెంకటేశ్వరరెడ్డి, రైతు అధ్యక్షుడు ఇంద్ర భూపాల్‌రెడ్డి, మీనిగ కాశయ్య, కారంపూడి వెంకటేశ్వర్లు, జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్, యేరువ చెంచిరెడ్డి, మోటాటి వెంకట సుబ్బారెడ్డి, ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వరరెడ్డి, కేసరి రమణారెడ్డి, ముక్కు శ్రీనివాసరెడ్డి, సంపతి రాజగోపాల్, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, గుంటక జయరామిరెడ్డి, కంద్రిక శ్రీనివాసరెడ్డి, బొబ్బ రమణారెడ్డి, దేవిరెడ్డి రామిరెడ్డి, కొండ్రు విజయభాస్కర్, ముత్తిరెడ్డి శ్రీను, సానా జైపాల్‌రెడ్డి, గజ్జల పెద్ద లక్ష్మణ్‌రెడ్డి, గంజి రాజశేఖర్‌రెడ్డి, మేడం మహేష్‌రెడ్డి, సందడి మస్తాన్‌రెడ్డి, బైసాని సుబ్రహ్మణ్యం, సోమిశెట్టి వెంకట సుబ్బారావు, గోన వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

**మద్దిపాడు, మార్చి29, ప్రభాతవార్త**



రాష్ట్ర సంక్షేమంతో పాటు కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యమని సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ శ్రేణులు ఘనంగా వేడుకలను నిర్వహించారు. ముందుగా స్తానిక ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్, మండల అధ్యక్షులు మండవ జయంతిబాబు, తెలుగుదేశం ఆర్టీ సీనియర్ నాయకులు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, పలువురు నాయకులు సినీ నటుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం జెండాను స్థానిక ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తొమ్మిది నెలలోనే పార్టీని ఏర్పాటు చేసి అధికారంలో తీసుకొచ్చినంటువంటి ఘనత ఎన్టీఆర్‌కే సాధ్యమైందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామని, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో అందరూ సమానమేనని పాలకవర్గంలో ఉన్నా కూడా కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటామని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలోనే కాకుండా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు కీలకంగా నిలిచిందని, కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానని ధైర్యం అందించారు. నియోజకవర్గం అభివృద్ధి నా లక్ష్యమని, ఈ 9 నెలల కాలంలోనే గత 5 సంవత్సరాలు లేని అభివృద్ధి చేసి చూపించామని కార్యకర్తలకు తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కడియాల రఘుబాబు, బీసీ సెల్ అధ్యక్షులు శుద్దపల్లి అనీల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రెబ్బవరపు ప్రభాకర్, టీడీపీ సీనియర్ నాయకులు గోరంట్ల చిరంజీవి, నారిపెద్ది వరహాల చౌదరి, నూనె వెంకటేశ్వర్లు, బాపట్ల వెంకయ్య, చుంచు హరిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


## జిల్లా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మంత్రి స్వామి

**సింగరాయకొండ, మార్చి 29,ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా ప్రజలందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు. ఉగాది అనేది కొత్త ప్రారంభానికి సంకేతం. ఈ ఏడాది మీరు చేపట్టే ధర్మబద్ధమైన కార్యాల్లో విజయం సాధించాలి.కొత్త సంవత్సరంలో సమృద్ధిగా వానలు కురిసి, పాడి పంటలతో రైతు కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలి. మన పల్లె సీమలు, పట్టణాలు అభివృద్ధి చెందాలి. మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా ప్రతి ఒక్కరు ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలి. ఈ ఉగాది మీ కుటుంబాల్లో సరికొత్త ఆనందాలు,విజయాలుతీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జిల్లా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు

# కటకానిపల్లిలో ఇద్దరు పేకాట రాయుళ్లు అరెస్టు

**పెద్దదోర్నాల, మార్చి29, ప్రభాతవార్త**



పెద్దదోర్నాల మండలం కటకానిపల్లి గ్రామ పొలాల్లో పేకాట ఆడుతున్న ఇద్దరిని పోలీసులు శనివారం అదుపులోకి తీసుకుని అరెస్టు చేసిన సంఘటన జరిగింది. వారి వద్ద ఉన్న 9 వేల 700 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. కటకానిపల్లిలో జూదమాడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్సై వి.మహేష్ తన సిబ్బందితో కటకానిపల్లి వెళ్లి గాలించారు. ఓ పొలంలో పేకాట ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను చాకచక్యంగా అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.9700లు నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గ్రామాల్లో ఎవరైనా జూదం ఆడితే చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# నేరాల నియంత్రణకే పల్లె నిద్ర

**- గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై మాధవరావు**



**హనుమంతునిపాడు ,మార్చి29, ప్రభాతవార్త**

నేరాల నియంత్రణకే పోలీసులు పల్లె నిద్ర చేస్తున్నారని ఎస్సై కే.మాధవరావు అన్నారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు మండలంలోని వేములపాడు గ్రామంలో శుక్రవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు .గ్రామ ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అసాంఘిక కార్యకలాపాలు, వివాదాలు, నేరాలు, స్థానిక సమస్యల గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. సైబర్ నేరాలు, మహిళల భద్రత, శక్తి యాప్, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను, శాంతి భద్రతల సమస్యలను గుర్తిస్తూ,వాటి పరిష్కారానికి సత్వరం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గంజాయి, అక్రమ మద్యం రవాణా విక్రయాలకు పాల్పడితే నూతన చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే స్థానిక పోలీసు అధికారులకు లేదా 100, 112 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. గ్రామాలకు అనుమానస్పద వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు, వ్యాపారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**హనుమంతునిపాడు, మార్చి29, ప్రభాతవార్త**

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలో గ్రామ గ్రామాన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్‌కు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. ఈ ఆవిర్భావ వేడుకలలో ఆయా గ్రామాలటీడీపీ నాయకులు, పలు గ్రామాలలో సర్పంచ్‌లు జెండాలు ఎగురవేసి, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

**- ఎమ్మెల్యే ఏలూరి**



**మార్టూరు,మార్చి29, ప్రభాతవార్త**

పేదరికం లేనిసమాజమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని తెలుగు దేశంపార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం నాయకులు ,కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడారు. తెలుగు వారి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం అనే ఆశయాలతో తెలుగుదేశం పుట్టిందన్నారు. పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో తెలుగు ప్రజల ఆరాధ్య దైవం అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చి ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. ఎన్టీఆర్ వారసత్వాన్ని కొనసాగిస్తూ నారా చంద్రబాబునాయుడు ఆయన ఆశయాల సాధన కోసం ప్రతినిత్యం శ్రమిస్తున్నారని కొనియాడారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం ఒక్క టీడీపీకే సొంతం అన్నారు. మరో శతాబ్దం పాటు తెలుగుదేశం పార్టీ దేశానికి రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు.ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలకు, నాయకులకు సభ్యత్వం కార్డులను అందజేశారు. చంద్రబాబు పర్యటన ఏర్పాట్లపై నాయకులతో చర్చించారు.

## శ్రీహర్షిణిలో ఉగాది, రంజాన్ వేడుకలు



**మార్టూరు, మార్చి29, ప్రభాతవార్త**

మార్టూరులోని హర్షిణి స్కూల్‌లో ముందస్తు ఉగాది, రంజాన్ వేడుకలను ప్రిన్సిపాల్ అజయ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అజయ్ విద్యార్థులకు పండుగల పట్ల అవగాహన కల్పించారు. పంచంగ శ్రవణము విశిష్టతను వివరించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కే.నిర్మల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పియం అజయ్ ఉన్నతి రుణాల చెక్కులు పంపిణీ



**యర్రగొండపాలెం,మార్చి29,ప్రభాతవార్త**

య ర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రం లోని వెలుగు కార్యాలయంలో శనివారం పియం అజయ్ ఉన్నతి రుణాల చెక్కులు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యర్రగొండ పాలెం నియోజకర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి,స్వయంగా వ్యాపారాలతో ఉన్నత స్ధాయికి ఎదగాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అధ్వర్యంలో సబ్సిడి రుణాలను అందజేస్తుందని ఆయన అన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో 11 మంది మహిళలకు 19 లక్షల వడ్డీలేని రుణాలు అందజేయడం జరిగిందిని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు చేకూరి సుబ్బారావు, వేగినాటి శ్రీను,యం.మంత్రునాయక్, చిట్యాళ వెంగల్‌రెడ్డి,వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**యర్రగొండపాలెం,మార్చి29,ప్రభాతవార్త**

టీడీపీ జాతీయ అధ్యక్షులు,ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు య ర్రగొండపాలెం నియోజకవర్గంలో తెలుగు దేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు హాజరైనారు.ముంగా పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ కార్యకర్తలకు తెలుగుదేశంపార్టీ అండా ఉంటుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ది చెందుతుంది అంటే కూటమి ప్రభుత్వ ముఖ్యఉదే ్యశం అన్నారు.ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయులు చేకూరి సుబ్బారావు,కామేపల్లె వెంకటేశ్వర్లు,వేగినాటి శ్రీను,తోటమహేష్‌నాయుడు,చిట్యాల వెంగళ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**పెద్దదోర్నాల, మార్చి29, ప్రభాతవార్త**

తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత ఎన్టీ రామారావు అని, ఆయన స్థాపించిన టీడీపీ 43 సంవత్సరాలుగా ప్రజల హృదయాల్లో నిలిచిందని, 3 మహానేతను స్మరిస్తూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం పెద్దదోర్నాలలో ఘనంగా నిర్వహించారు. కార్మికుల కష్టముల నుండి ఎన్టీఆర్ ఆలోచనలకు అనుగుణంగా పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని పలువురు అభివర్ణించారు. యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ గూడూరి ఎరిక్షన్‌బాబు ఆదేశాల మేరకు పెద్దదోర్నాల్లో టీడీపీ శ్రేణులు పెద్ద దోర్నాల ప్రభుత్వ హైస్కూల్‌కు ఎదురుగా శ్రీశైలం రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి టీడీపీ పార్టీ జెండాను ఎగురవేసి ఆవిష్కరించారు. ఈ మేరకు టీడీపీ నాయకులు స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి పట్టు

**- ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం**



**మార్కాపురం, మార్చి29, ప్రభాతవార్త**

కార్యకర్తలు పార్టీకి పట్టు అని, కార్యకర్తల నుండి పుట్టుకొచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కందుల రోహిత్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని దోర్నాల బస్టాండ్ కూడలిలో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగిన తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించారని తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ ప్రాముఖ్యతను లక్ష్యాన్ని ఆయన వివరించారు. ఎన్టీఆర్ ఆశయాలను సంకల్పాన్ని అందిపుచ్చుకున్న నారా చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీని బలమైన పార్టీగా తీర్చిదిద్ది జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చారని ప్రస్తుత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా దోర్నాల బస్టాండ్ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేపించారు. అనంతరం 43వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కేక్‌ను ఆయన కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ మౌలాలి, మండల అధ్యక్షులు జవ్వాజి రామానుజులరెడ్డి, ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, యువ నాయకులు దొడ్డ రవికుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు తాళ్లపల్లి సత్యనారాయణ, కనిగిరి బాల వెంకట రమణ, సయ్యద్ వలి,గఫూర్,మయూరికాశీం,హుస్సేన్ ఖాన్,ఎం.మల్లిఖార్జునశర్మ, కొప్పులశ్రీను పాల్గొన్నారు.

**పలు వార్డులలో పార్టీ పతాకాల ఆవిష్కరణ :**

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పలు వార్డులలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ జెండాను ఆవిష్కరించారు. పండుగ వాతావరణంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కేక్‌లను కట్ చేసి వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాలపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- పట్టణంలో క్రైస్తవులు భారీ నిరసన ర్యాలీ**



**మార్కాపురం, మార్చి29, ప్రభాతవార్త**

పాస్టర్ ప్రవీణ్ పగడాలపై దాడి చేసిన వారు ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాలని మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం మార్కాపురం డివిజన్ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కాలేజీ రోడ్డులోని తెలుగు బాప్టిస్టు నగర్ చర్చి నుండి ప్రారంభమైన నిరసన ర్యాలీ పట్టణ పుర వీధుల గుండా సాగింది. ఈ సందర్భంగా కోర్టు సెంటర్ కూడలిలో మానవహారం ఏర్పాటు చేసి ప్రవీణ్ పగడాల కుటుంబానికి న్యాయం చేయాలని నినాదాలు చేశారు.పలువురు పాస్టర్లు ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ క్రైస్తవులు ఎప్పుడు శాంతిని కోరుకుంటారని అలాంటి వారిపై దాడికి దిగి మృతికి కారణం కావడం దిగ్భ్రాంతిని కలిగిస్తుందని అన్నారు. ప్రవీణ్ కుటుంబానికి న్యాయం చేయాలని, పరలోకంలో ఉన్న ప్రవీణ్ పగడాల ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు నందిగం ఫ్రాంక్లిన్, పట్టణ అధ్యక్షుడు పులుకూరి ఆంద్రూస్, పాస్టర్లు ఎం.ఏలియా, పి.అమృత తేజ్, విజయ భాస్కర్ నిరీక్షన్, 16వ వార్డు కౌన్సిలర్ దారి వేముల హర్షిత బాబి, 11వ వార్డు కౌన్సిలర్ ఉత్తమ్ కుమార్, సంద్రపాటి కాలేబు, చాట్ల డానియేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్



**జరుగుమల్లి, మార్చి29, ప్రభాతవార్త**

కొండపి నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలందరికి మాజీ మంత్రి, రాష్ట్ర పీఏసీ సభ్యులు, కొండపి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ ఆదిమూలపు సురేష్ విశ్వావసునామ కొత్త తెలుగు సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరూ పాత, కొత్త సంవత్సరపు చేదు, తీపి, వగరు రుచులను పోలిన ఉగాది పచ్చడిలాంటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ కొత్త ఆశలతో నూతన తెలుగు సంవత్సరంలో అడుగిడుతున్న వేళ ప్రజలందరికి ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని అన్నారు.

# సర్వమతాల సారాంశం ఒక్కటే

**- వాసవిలో ఘనంగా ఉగాది, రంజాన్ వేడుకలు**



**మార్కాపురంమార్చి 29, ప్రభాతవార్త**

వాసవి విద్యానికేతన్‌లో శనివారం ముందస్తుగా రంజాన్ పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరక్టర్ అండ్ ప్రిన్సిపాల్ కే.రంగయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు ఆధ్యాత్మికతను చాటాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రంగయ్య మాట్లాడుతూ కుల,మతాల కుంపటిలో దేశం రగులుతుందని, ఈ గ్రంథం చదివిన శాంతిని ప్రభోదిస్తాయని అన్ని మతాల సారాంశం ఒక్కటేనని అన్నారు. ఒకరిని ఒకరు గౌరవించుకొని విజ్ఞానం వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉందని, చదువు అజ్ఞానాన్ని వీడి విజ్ఞానం వైపు నడిపిస్తుందని విజ్ఞానం కొరవడినప్పుడే మానవుడు మనిషిగా మనుగడను సాధించలేక పోతాడని అన్నారు. కొత్త సంవత్సర ఉగాది వేడుకలలో భాగంగా కొత్త పుస్తకాలను దేవుడి పటాల ముందు ఉంచి సరస్వతి కటాక్షంతో, కొత్త ఆలోచనలతో ఉత్సాహంతో నడవుడు సాగించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిన రంజాన్ మాస వేడుకలను నిర్వహించి ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ ముస్లిం విద్యార్థినీ, విద్యార్థులకు సాంప్రదాయ దుస్తులతో కేక్‌ను కట్ చేసి రంజాన్ మాస ప్రాముఖ్యతను కఠోర ఉపవాస దీక్షల విశిష్టతను విద్యార్థులకు వివరిస్తూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో రంజిత్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, సౌజన్య, ఇమామీ, కల్పనబాబు, జిలాని తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేర్నమిట్టలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సంతనూతలపాడు, మార్చి 29, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలో శనివారం నాడు ఘనంగా టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్థానిక చెన్నకేశవస్వామి ఆలయంలో అర్చకులు పి.రామకృష్ణాచార్యులు ఆధ్వర్యంలో స్వామివాళ్లకు అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం పేర్నమిట్టలోని ఎన్టీఆర్ కళాశాల ప్రాంగణం వద్ద మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు కరిచేటి శ్రీనివాసరావు, ఎస్.రుద్రయ్య, వాసేపల్లి వెంకటేశ్వరరెడ్డి, ఈదర విష్ణువర్ధన్ తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వివరం గోవిందు, టీడీపీ నాయకులు పత్తిపాటి శ్రీనివాసరావు, పి.బ్రహ్మయ్య, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, కైలా శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, తెళ్ళ చిన్న, తన్నీరు లింగాలు, కే.సుధాకర్, మాదాల లక్ష్మణరావు తదితరులు ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## ఘనంగా 43వ టీడీపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**త్రిపురాంతకం, మార్చి 29, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించి, పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి జేజేలు పలికారు. ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీ పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అమలు చేసిన వివిధ రకాల పథకాలను వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలు, ప్రజలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మేకల వలరాజు, మాజీ సర్పంచ్ మోటాకట్ల శ్రీనివాసరెడ్డి, డిసి మెంబర్ దేవినేని చలమయ్య, పార్టీ నాయకులు లక్ష్మణ్ చౌదరి, పార్టీ కార్యకర్తలు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీప్రసన్నాంజనేయస్వామి వారికి ఘనంగా దశసహస్ర కదళీఫల పూజ



**అద్దంకి ,మార్చి 29 ప్రభాతవార్త**

బాపట్ల జిల్లా అద్దంకి మండలం సింగరకొండ క్షేత్రములో కొలువై వున్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారికి ఫాల్గుణమాసం, ఉత్తరాభాద్ర నక్షత్రం శనివారం అమావాస్య సందర్భంగా దశసహస్రకదళీఫల పూజ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ప్రాతః కాల సుప్రభాతం గోపూజ, బిందెతీర్థం అనంతరం స్వామివారికి అభిషేక కార్యక్రమం అలంకరణ తదుపరి వేదపండితులు అర్చకులు ఉభయదాతలు వేదస్వస్తి మంగళవాయిద్యములతో ఆలయ ప్రదక్షిణ వినాయక స్వామి వారికి సుబ్రమణ్యస్వామి వారికి జీవధ్వజ ఉష్ట్రవాహనానికి నారికేళఫల సమర్పణ తదుపరి గణపతి పూజ ఋత్విక్వరుణ తదనంతరం 11 అవృత్తములుగా దేవస్థానం వేదపండితులు అర్చకులు, దశసహస్ర కదళీఫల పూజ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతలుగా గుంటూరు వాస్తవ్యులు న్యూమార్నింగ్ స్టార్ ట్రావెల్స్ అధినేత పొనకాల శ్రీనివాసరావు, యశోద దంపతులు వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. పూజ అనంతరం దేవస్థానం వేదపండితులు అర్చకులు ఉభయదాతలు, భక్తులను అశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## రోటరీ ఆధ్వర్యంలో డాక్టర్ ఫణీంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



**అద్దంకి , మార్చి 29, ప్రభాతవార్త**

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో అద్దంకి పట్టణంలోని ప్రముఖ వైద్యులు రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ చదలవాడ ఫణీంద్రబాబు 66వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఫణీంద్రబాబుని క్రాంతి నర్సింగ్ హోమ్‌లో రోటరీ క్లబ్ సభ్యులు కలిసి బర్త్‌డే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, డాక్టర్ దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, సందిరెడ్డి శ్రీనివాసరావు, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, చన్ని మురళీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపి 44వ అవిర్భావ దినోత్సవం వేడుకలు



**అద్దంకి ,మార్చి 29, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్‌శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ అదేశాలు మేరకు అద్దంకి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు 44వఅవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండా అవిష్కరణ కార్యక్రమం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిన్ని లక్ష్మి శ్రీనివాసరావు జెండా అవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ మాగులూరి తిరుపతమ్మ, 12వ వార్డు కౌన్సిలర్ అత్తులూరి రమేష్, నాగరాజు, చుండూరి మురళీ సుధాకరరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, బెల్లపాటి రామాంజనేయులు, రాములపల్లి వెంకటరావు, ఆదామ్‌వలి, మన్నెం ఏడుకొండలు, బచ్చుల వాసు, సుబ్రమణ్యం, మల్లాది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కాకానిపాలెంలో తెలుగుదేశం పార్టీ 44వ అవిర్భావం వేడుకలు



**అద్దంకి ,మార్చి 29 ప్రభాతవార్త**

ఉత్తర అద్దంకి కాకానిపాలెం మండపం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద శనివారం 44వ తెలుగుదేశం పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నందమూరి కళాపరిషత్ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా మున్సిపల్ ఎక్స్‌కౌన్సిలర్ షేక్ ఖాసిం, మురకొండ శ్రీధర్‌లు జెండా అవిష్కరణ చేశారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి ఘనమైన నివాళులర్పించారు. వేలమూరిపాడు గ్రామానికి చెందిన చెవిటి/మూగ పేద మహిళ ఒర్సు బిందుకు నందమూరి కళాపరిషత్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్‌ను కార్యకర్తల చేతుల మీదగా బహుకరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు నియోజకవర్గ ఉపాధ్యక్షులు నాగినేని రామకృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగువారి కీర్తి ప్రతిష్టను కాపాడాలనే లక్ష్యంతో రూపొందించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. తెలుగుదేశం జెండా అని రామకృష్ణ అన్నారు. మాజీ జడ్‌పిటిసి సందిరెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు ఏదైతే మేలు జరుగుతుందని అనుకుంటే అదే శాసనంగా అమలు చేసే మహానుభావుడు అన్న ఎన్టీఆర్ అని అలాంటి పాలన తెలుగుదేశంతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకాని లక్ష్మి నాగేశ్వరమ్మ, సందిరెడ్డి రమేష్, మురకొండ శ్రీధర్, ధర్మారాపు నాగేశ్వరరావు, షేక్ ఖాసీం, నరిశెట్టి లక్ష్మణ, కాకాని హరిబాబు, శ్రీకాంత్, చేబ్రోలు వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

**రాజీవ్ కాలనీలో తెలుగుదేశం పార్టీ అవిర్భావ దినోత్సవం :**

అద్దంకి పట్టణంలోని 5వ వార్డులో రాజీవ్ కాలనీలో తెలుగుదేశం పార్టీ 44వ అవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిన్ని శ్రీనివాసరావు జెండా అవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో రావులపల్లి వెంకటరావు, రంజిత్, చీమలదిన్నె వెంకటరమణ, షేక్ అదాం,క్యాటరింగ్ అంజయ్య, తన్నీరు అంజయ్య, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తికి రాష్ట్ర సత్కారం



**అద్దంకి ,మార్చి 29 ,ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం అందించే ఉగాది పురస్కారం -2025కు అద్దంకికి చెందిన పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి ఎంపికైనట్లు రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృతిక సమితి వెల్లడించారు. సాహిత్య కళారంగాల్లో విశేష సేవలందించిన మూర్తికి సాహిత్యకారునిగా, పరిశోధనకునిగా,సాంఘిక సేవకునిగా, విశేష కృషిచేసి, పలు ప్రముఖ పురస్కారాలను అందుకున్నారు. ఆయన రచనలు సాహిత్య కార్యక్రమాల్లో దశాబ్దాలుగా అందించిన కృషిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నది. ఈ పురస్కార కార్యక్రమం ఆదివారం విజయవాడ తుమ్మలపల్లి క్షళాక్షేత్రంలో జరగనున్నది. ముఖ్యమంత్రి గారు ముఖ్య అతిధిగా హాజరై పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు.

## రావిపాడులో ఎస్సై నరసింహారావు పల్లెనిద్ర



**కంభం రూరల్, మార్చి 29, ప్రభాతవార్త**

కంభం మండలంలోని రావిపాడు గ్రామంలో ఎస్సై బి నరసింహారావు శనివారం పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై బి నరసింహారావు సైబర్ నేరాలపై రావిపాడు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.అట్టి సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రావిపాడు గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తెదేపా 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కొండపి, మార్చి 29 ప్రభాతవార్త**

తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గఈయ నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించి 43సంవత్సరాలు అయిన సందర్భంగా తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు కొండేపి మండల కేంద్రంలో తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ముందుగా తెలుగుదేశంపార్టీ జెండాను ఎగురవేసి ఎన్‌టిఆర్, దామచర్ల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దామచర్ల సత్య పార్టీ ఆవిర్భావ దినోత్సవం గురించి ప్రజలకు వివరించారు. అలాగే 19పంచాయితీ అన్ని గ్రామాలలో తెదేపా నాయకులు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ జి రామయ్య చౌదరి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండలంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తల శిక్షణా కార్యక్రమం ముగింపు



**కురిచేడు, మార్చి29, ప్రభాతవార్త**

మండలంలోని పొట్లపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో మూడు రోజుల నుండి జరుగుతున్న పోషణ్ బి పడాయి బి శిక్షణా కార్యక్రమాలు శనివారం నాడు ముగిశాయి. ఈ సందర్భంగా ఆరు సంవత్సరాల లోపు వయసు గల పిల్లల ఆరోగ్యం, సంరక్షణ పౌష్టికాహారం,ఆరు సంవత్సరాల వయస్సు గల పిల్లల సమగ్ర అభివృద్ధి గురించి శిక్షణ ఇచ్చారు. చిన్నారులు వయసుకు తగిన బరువు, ఎత్తుకు తగిన బరువు లాంటి విషయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో దోర్నాల ఐసీడీఎస్ సీడీపీఓ సీహెచ్ భారతి, ఐటీసీ ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ వెంకటరావు, సూపర్‌వైజర్లు సుభాషిణి, అనురాధ, జ్యోతి, కురిచేడు, దొనకొండ మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూస్తాం

దర్శి, మార్చి 29, ప్రభాతవార్త



దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశం మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు పాల్గొనగా రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టే విధంగా కౌన్సిల్ ఆమోదించింది. పలు వార్డులలో తాగునీరు అందించలేని పక్షంలో ఆయా వార్డులకు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకునేటట్లు కౌన్సిల్ ఆమోదించింది. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ మహేశ్వరరావు, వార్డు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగ మేళాకు ఎంపికైన 8 మంది నిరుద్యోగ యువకులు

దర్శి,మార్చి29, ప్రభాతవార్త



దర్శి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా శనివారం ముగిసింది. ఇందులో ఇండోసోల్ సోలార్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలో మొత్తం 20 మంది నిరుద్యోగ యువత నమోదు చేయబడ్డారు. ఇందులో 8 మంది నిరుద్యోగ యువతను ఎంపిక చేశారు. ఎంపికైన నిరుద్యోగ యువతను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏవీ కవిత ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.ప్రభుదాసు, కాలేజీ స్కిల్ హబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.నగేష్, స్కిల్ హబ్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ ఎస్.రమేష్, స్కిల్ హబ్ అసిస్టెంటన కే.శివ పాల్గొన్నారు.

## కస్తూరిభా పాఠశాలను సందర్శించిన బాలిక అభివృద్ధి అధికారి హేమలత

ముండ్లమూరు,మార్చి29, ప్రభాతవార్త



కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని శనివారం బాలికా అభివృద్ధి అధికారిణి కే.హేమలత సందర్శించారు. 7వ తరగతి పాల్ ల్యాబ్ పరిశీలించి విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానాలను తెలుసుకోవడం జరిగింది. అలాగే 9వ తరగతి విద్యార్థులకు డిక్టేషన్ పెట్టి వారి సమాధానాలను పరిశీలించి తగిన సూచనలను ఇవ్వడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయునీల తో మాట్లాడి వారికి సూచనలను ఇచ్చారు. మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆవుల సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం

దర్శి,మార్చి29, ప్రభాతవార్త



దర్శి వాస్తవ్యులు సంగా సతీష్ చంద్ర డైరక్టర్ గా ప్రమోషన్ పొందిన సందర్భంగా దర్శిలోని కురిచేడు రోడ్డులో గల శ్రీ షిర్డీ సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, 25 కేజీ లబియ్యం, పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సంగా నారాయణరావు, నారపుశెట్టి వీరాంజనేయులు పాల్గొన్నారు.

## ముండ్లమూరులో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ముండ్లమూరు, మార్చి 29, ప్రభాతవార్త



మండలంలోని ముండ్లమూరులో టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ ఇన్‌చార్జీ గొట్టిపాటి లక్ష్మీ, యువ నాయకులు కడియాల లలిత్ సాగర్‌లు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, మాజీ ఎంపీపీ మందలపు వెంకటరామయ్య, మాజీ జడ్పీటీసీ కే.నాగరాజు, డీసీ మంచుమాటి శ్రీను, టీడీపీ నాయకులు కూపాటి నారాయణస్వామి, సుంకర రాఘవరెడ్డి, ఇందూరి పిచ్చిరెడ్డి, గజ్జల సుబ్బారెడ్డి, బేత కోటిరెడ్డి, సూరా శేషిరెడ్డి, కాసా అంజిరెడ్డి, బిజ్జం సుబ్బారెడ్డి, నాగమల్లి పాలపర్తి సుబ్బారావు, మండలంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగన్నపలెం వద్ద కూలీల ఆటో బోల్తా.. 8 మందికి గాయాలు

ముండ్లమూరు,మార్చి29, ప్రభాతవార్త



ముండ్లమూరు మండలం సింగన్నపాలెం గ్రామ సమీపంలో శనివారం కూలీల ఆటో బోల్తా పడింది. పొలాలలో పనులకు వెళ్లి వస్తున్న క్రమంలో సింగన్నపాలెం గ్రామం సమీపంలో ఎదురుగా వస్తున్న బైక్‌ని ఢీకొట్టి 15 మంది కూలీలతో ప్రయాణిస్తున్న ఆటో బోల్తా పడింది. దీంతో 8 మందికి గాయాలు కాగా.. నలుగురి పరిస్థితి ప్రమాదకంగా ఉన్నట్లు సమాచారం. మొదట దర్శి ఆసుపత్రికి, మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించారు.

## నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మార్చి 29, ప్రభాతవార్త



దర్శి నియోజకవర్గ ప్రజలకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన తెలుగు సంవత్సరం ప్రారంభానికి చిహ్నంగా జరుపుకొనే తెలుగువారి మొదటి పండుగ ఉగాది. ఈ ఉగాది జిల్లా ప్రజలకు శ్రీ విశ్వావసు నామ సంవత్సరమంతా సుఖ సంతోషాలు అందించాలని కోరుకుంటున్నానన్నారు.

## జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన బూచేపల్లి

ఒంగోలు, ప్రభాతవార్త



ప్రకాశం జిల్లా ప్రజలకు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన తెలుగు సంవత్సరం ప్రారంభానికి చిహ్నంగా జరుపుకొనే తెలుగువారి మొదటి పండుగ ఉగాది. ఈ ఉగాది జిల్లా ప్రజలకు శ్రీ విశ్వావసు నామ సంవత్సరమంతా సుఖ సంతోషాలు అందించాలని కోరుకుంటున్నానన్నారు.

## నాగులుప్పలపాడులో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


నాగులుప్పలపాడు, మార్చి 29, ప్రభాతవార్త



మండల కేంద్రమైన నాగులుప్పలపాడు గ్రామంలో 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ మారెళ్ళ వెంకట శేషయ్య ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుక జరిగాయి. ఈ కార్యక్రమంలో మారెళ్ళ కిరణ్ కుమార్, మాజీ సర్పంచ్ దోనేపూడి సుబ్బారాయుడు, ఉప్పుగుండూరు ఎంపీటీసీ మన్నింగ్ వెంకటరావు, తుమ్మల రామారావు, కట్ట కోటేశ్వరరావు, ముల్లంగి వెంకటేశ్వర్లు, కట్ట అనిల్, మారెళ్ళ ఆంజనేయులు, బెల్లం సుబ్బారావు, ఉప్పుటూరి సింగయ్య తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు జనసైనికులు ఎన్టీఆర్ నగర్ వాసులు పాల్గొన్నారు.

## టంగుటూరులో తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

టంగుటూరు,మార్చి29, ప్రభాతవార్త



మండల కేంద్రమైన టంగుటూరులో తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కామిని విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ బెల్లం జయంతిబాబు, నాయకులు పాల్గొన్నారు.

## ఆలకూరపాడు, వల్లూరు క్లష్టర్ సమావేశం

టంగుటూరు,మార్చి29, ప్రభాతవార్త

మండల కేంద్రమైన టంగుటూరులోని వెలుగు కార్యాలయంలో డవలప్‌మెంట్ గురించి సమీక్షా సమావేశం శనివారం నిర్వహించారు. వల్లూరు, ఆలకూరపాడు క్లష్టర్ సమావేశం ఏపీఎం సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళా సమైఖ్య అధ్యక్షురాలు గద్దం కవిత పాల్గొని మాట్లాడారు. గ్రూపులు సక్రమంగా కట్టి సక్రమంగా వినియోగించుకోవాలని, ఆర్థికంగా అభివృద్ధి పొందాలని సూచించారు.కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, క్లష్టర్ సభ్యులు పాల్గొన్నారు.

## తెలుగు పంచాంగము ఆవిష్కరణ

చీరాల, మార్చి 29, ప్రభాతవార్త



ఉగాది పండుగ సందర్భంగా తెలుగు పంచాంగము ఆవిష్కరణ కార్యక్రమం రామన్నపేట పంచాయతీ పరిధిలోని రావూరుపేట పింజల వారి కళ్యాణ మండపంలో శనివారం అత్యంత వైభవంగా జరిగింది. కీ.శే బండారు పిచ్చయ్య ధర్మపత్ని శారదాంబ జ్ఞాపకార్థం వారి కుమారులు బండారు బ్రహ్మం, మోహన్‌రావు వైష్ణోవస్త్ర వ్యాపారులు పందిళ్ళపల్లి వారు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఉగాది పండుగ సందర్భంగా తెలుగు పంచాంగము ముద్రించి పంపిణీ చేయడం జరిగింది. వీరు గత మూడు సంవత్సరాల నుండి తెలుగు పంచాంగం ముద్రించి పందిళ్ళపల్లి నుంచి హస్తినాపురం వరకు పండుగ రోజున అన్ని శివాలయంలో దర్శనం కొరకు వచ్చిన భక్తులకు ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో ఈ రోజు రావూరి పేట పింజల వారి కళ్యాణ మండపంలో తెలుగు పంచాంగము పంపిణీ చేయడం జరిగింది. ముందుగా బండ్ల బాపయ్య విద్యాసంస్థల కరస్పాండెంట్, సెక్రటరీ తెలుగు పాంచాంగము ముద్రించి ఇవ్వడం అనేది చాలా గొప్ప కార్యక్రమాన్ని వారి కుటుంబ సభ్యుల్ని అభినందిస్తూ హాజరైనటువంటి దేవాంగ కుల పెద్దలకు, సంక్షేమ సంఘం కమిటీ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ చల్లా వాసు, డాక్టర్ బట్ట భద్రీనాథ్, డాక్టర్ కర్ణ శ్రీనివాసరావు, నాసిక వీరభద్రయ్య, బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కూర్మా రాహుల్జీ, ప్రధాన కార్యదర్శి యారాసు అరుణ్ బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ బండ్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ బుసం శ్రీనివాసరావు, కోశాధికారి చింతా రాము, ఎర్ర శివ నాగమల్లేశ్వరి, బుద్ధి దుర్గ, గుంటూరు బ్రహ్మం, చలాలన విజయ్, దేవర శివ, దొగుపర్తి రాజేష్, సజ్జా కోటిలింగం, పెంజల సుబ్రహ్మణ్యం, గౌరబత్తుని శంకరరావు, పిచ్చుక భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సరైన బాట వేస్తున్న స్కాట్ అండ్ గైడ్స్

చిన్నగంజాం,మార్చి29, ప్రభాతవార్త



పాఠశాల స్థాయిలోనే బాలల సంపూర్ణ ఎదుగుదలకు భారత స్కాడ్ అండ్ గైడ్స్ సరైన బాటలు వేస్తుందని జడ్పీహెచ్ పాఠశాల పెద్దగంజాం ప్రధానోపాధ్యాయులు డి.నారాయణ రెడ్డి అన్నారు.పాఠశాల నందు నూతనంగా స్కాట్ అండ్ గైడ్స్ యూనిట్‌ను శనివారం ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో బి.నాగేశ్వరరావు, ఏ.వీరాచారి, కే.నాగరాజు, గైడ్స్ కెప్టెన్ కే.సెల్వియా గ్లోరి, స్కాట్ మాస్టర్ ఎం.అనిల్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక టీడీపీ పార్టీ

వేటపాలెం, మార్చి 29, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వేటపాలెం మండల పరిధిలోని అన్ని గ్రామాల యందు చీరాల శాసనసభ్యులు మాలకొండయ్య ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. వేటపాలెం సెంటర్లోని ప్రధాన కూడలి నందు టీడీపీ సీనియర్ నాయకులు నాసిక భద్రయ్య పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండా ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా ఏర్పాటై పేదల జీవితాల్లో వెలుగు నింపిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. పార్టీ ఏర్పడి 43 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా టీడీపీ అభిమానులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా రామన్నపేట గ్రామం రావూరిపేట నందు ఆవిర్భావ వేడుకను నిర్వహించారు.కార్యక్రమంలో కర్ణ శ్రీనివాస్, ఒలుకుల కోటయ్య, సజ్జ సుబ్బారావు, గుత్తి కుమార్‌బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు శివ శంకర్‌రావు, మల్లిఖార్జున, దుర్గ, రాజేశ్వర్ వర్మ, శ్రీనివాసరావు, నరసింహ, కోటేశ్వరరావు, తాతా చార్యులు, యలమంద, జనార్ధన్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సెలవు దినములోను విద్యుత్ ఛార్జీలు చెల్లింపు

వేటపాలెం, మార్చి 29, ప్రభాతవార్త

మార్చి 30,31వ తేదీన ఉగాది, రంజాన్ పర్వదినాల సందర్భంగా ప్రభుత్వం సెలవు దినములను ప్రకటించింది. మార్చి నెల ఆఖరు కావడంతో విద్యుత్ వినియోగదారులు విద్యుత్ బిల్లులను చెల్లించే నిమిత్తం విద్యుత్ శాఖ వినియోగదారులకు సెలవు దినాలలో సైతం విద్యుత్ బకాయిలను చెల్లించు వెసులుబాటును కల్పించింది. కావున విద్యుత్ వినియోగదారులు మార్చి 30,31 సెలవు దినాలు అయినప్పటికిని విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చును, బిల్లులను అన్ని విద్యుత్ ఆఫీసులలో, మీ సేవ, ఈ సేవ కేంద్రాలలో కట్టించుకోబడును అని విద్యుత్ శాఖ తెలియజేశారు.

## కరుడుగట్టిన పసుపు సైన్యమే మన బలం, బలగం

### - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మార్చి 29, ప్రభాతవార్త





43వసంతాలు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం అంటే పేదల పండుగ రోజు, తెలుగోడు వెలుగెత్తిన రోజు. దర్శి నియోజకవర్గంలో శనివారం గ్రామ గ్రామాన తెలుగుదేశం జెండా ఎగిరింది. వాడవాడలా ఉత్సవంలా పండుగ వాతావరణంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవంను మన దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో మన ఈ పండుగను జరుపుకున్నాం. స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు చోట్ల తెలుగుదేశం జెండాలను ఎగురవేసి పండుగ వాతావరణంలో ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నారు. మండల కేంద్రాలైన ముండ్లమూరు, వేంపాడు గ్రామంలో తాళ్లూరు, మాధవరం గ్రామంలో దర్శి పట్టణం, ఎస్సీ కాలనీలో పొదిలి రోడ్డులో, శివరాజ్‌నగర్‌లో, దొనకొండ, కురిచేడు కేంద్రాలలో జెండా పండుగ ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. డాక్టర్ లక్ష్మీతో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీను, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ముండ్లమూరు, తాళ్లూరు, దొనకొండ, కురిచేడు మండలాల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, నాగులపాటి శివకోటేశ్వరరావు, పిడతల నెమిలయ్య, తదితర టీడీపీ సీనియర్ నాయకులు మందలపు వెంకటరావు, సోమేపల్లి శ్రీనివాసరావులు ఉన్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ పసుపు జెండా అంటే మనకు ఒక ఎమోషన్, తెలుగుదేశంపార్టీ అంటే ఒక భరోసా, తెలుగోడికి అండ పేదోడికి అండదండ, 43 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో విజయాలు చూశాం, మరెన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నాం, ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన పసుపు జెండా మాత్రం దించని నైజం మన పసుపు సైనికులైన కేడర్‌కు మాత్రమే సాధ్యమన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం అంటే ఒక సంచలనం, ఒక గెలుపు, చరిత్ర రాజకీయాలలో రికార్డులు కొట్టిన ఘన చరిత్ర మనది, తిరగరాయాలన్న అది మనకే సాధ్యం తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పాటుపడిన పార్టీ మన పార్టీ, కరుడు గట్టిన పసుపు సైన్యం మన బలం మన బలగం ఆనాడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు, ఇదే రోజు 43 ఏళ్ల క్రితం తెలుగుదేశం పార్టీకి పునాది వేశారు. ఈముహూర్త బలం చాలా గొప్పది పార్టీ పునాది గట్టిది. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగువాడి సత్తా ఏంటో ఢిల్లీకి తెలిసే విధంగా చేసిన మహానాయకుడు దమ్మున్న నాయకడు అన్న ఎన్టీఆర్. 43 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాం. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం అన్న నందమూరి తారక రామారావు పరిపాలనలో తనదైన ముద్ర వేస్తూ మధ్యాహ్న భోజన పథకం, రెండు రూపాయలకే కిలో బియ్యం, సింగల్ విండో విధానం, మహిళలకు ఆస్తిలో సమాన వాటా, పేదలకు పక్కా ఇల్లు, విద్య, ఉద్యోగాలలో మహిళలకు రిజర్వేషన్లు వంటి పథకాలతో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని మంత్రి స్వామి అన్నారు. అనంతరం చంద్రబాబునాయుడు నేతృత్వంలో తెలుగుదేశం ప్రభుత్వం సాంకేతికత ఉపయోగించి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచిందని అన్నారు. నన్ను రాజకీయాల్లోకి ప్రోత్సహించిన నేత మన యువనేత లోకేష్‌బాబు, మా గొట్టిపాటి కుటుంబం ఎన్టీఆర్ టీడీపీ ఆవిర్భావం నుండి పార్టీ జెండా భుజాన వేసుకొని మోస్తున్న మా తాత గొట్టిపాటి హనుమంతరావు, మా నాన్న గొట్టిపాటి నరసయ్య, మా బాబాయి గొట్టిపాటి రవికుమార్, నేడు మేము తెలుగుదేశంలో కార్యకర్తలకు అండగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాసేవ కోసం ప్రజల కోసం పని చేస్తున్నాం, నాయకులా స్పూర్తిని ముందుకు తీసుకెళ్లేందుకు మనం దర్శి నియోజకవర్గాన్ని కూడా అభివృద్ధి దర్శిగా మార్చుకొని తిరిగి తెలుగుదేశం జెండాను ఎగురవేద్దాం, బలమైన తెలుగుదేశం క్యాడర్ ఉన్న దర్శిలో తలెత్తుకుని తిరుగుద్దాం, అందుకు నేనున్నా మీరు నాకున్నారు మీ బిడ్డగా ఆడ బిడ్డగా మీ అందరి అభిమానం నాకుంది. మీ అభిమానం మీ ఆశీస్సులతో దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చిచూపిస్తానని మన కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చూపిస్తానని కుల మతాలకు అతీతంగా దర్శినిమార్గదర్శిగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. మళ్లీ దర్శి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఎగిరేదాకా.. నిరంతరం దర్శి నియోజకవర్గ అభివృద్ధి, కార్యకర్తల క్షేమమే లక్ష్యంగా పని చేస్తానని డాక్టర్ లక్ష్మీ ఈ సందర్భంగా మాట ఇచ్చారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన దారపనేని

కనిగిరి, మార్చి29, ప్రభాతవార్త



కనిగిరి నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. వేదాలను తస్కరించిన సోమకుడిని మత్స్యవతారంలో విష్ణువు సంహరించి, వేదాలను బ్రహ్మదేవుడికి అప్పగించిన సందర్భంగా ఉగాది ఆచరణలోకి వచ్చిందని పురాణాలు చెబుతున్నాయన్నారు. ఉగాది పండుగ అంటే తెలుగువారి పండుగ అని, ఉగాది పచ్చడిని తిని కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతారు అన్నారు. ఉగాది అంటే యుగానికి ఆరంభం, ఇది కాస్త కాలక్రమేణ ఉగాదిగా మారింది. ఒక్కో ఏడాది వచ్చే ఉగాదిని ఒక్కో పేరుతో పిలుస్తారు. అంటే ఆ సంవత్సరం పేరుతో ఉగాది పండుగగా మారింది. ఈ ఏడాది అంటే క్రోధి నామ సంవత్సరం మార్చి 29న ముగుస్తుంది. ఆ తరువాత నుండి మార్చి 30నుంచి శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ప్రారంభం అవుతుందని, పురాణాలు చెబుతున్నాయని దారపనేని పేర్కొన్నారు.

## కనిగిరి నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

### - వైసీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ

కనిగిరి, మార్చి29, ప్రభాతవార్త



కనిగిరి నియోజకవర్గ ప్రజలకు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ తెలిపారు. శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు వారి తొలి పండుగ ఉగాది. ఇది మన సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీక. షడ్రుచుల సమ్మేళనంతో కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా మీ అందరి జీవితాల్లో ఆనందం, ఉత్సాహం నింపాలని కోరుకుంటున్నాను. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కొత్త సంవత్సరానికై శుభాకాంక్షలు కలిపించుకున్నారు. ప్రజల సంక్షేమమే తమ పార్టీ లక్ష్యమని, ప్రజా సేవలో తాను ఎప్పుడూ ముందుండే విధంగా పని చేస్తానని నారాయణ తెలిపారు.

## జెన్నెపోగు అచ్చయ్యకు నివాళులర్పించిన ఇన్‌ఛార్జీ దద్దాల

కనిగిరి, మార్చి29, ప్రభాతవార్త



కనిగిరి మండలం చాకిరాల గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన జెన్నెపోగు అచ్చయ్య మరణించిన విషయం తెలుసుకొని ఆయన పార్థివదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించిన కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ యాదవ్. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జీ దద్దాల ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ సెక్రటరీ కటికల వెంకటరత్నం, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలురెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ నారాయణరెడ్డి, దేవర రమణయ్య, వంటిపెంట పిచ్చిరెడ్డి, లింగాల రామకృష్ణ, గంజి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## అభాగ్యుల జీవితాలకు సహాయకరంగా సీఎం సహాయనిధి

### - పెద్ద మొత్తంలో సహాయనిధి అందించిన చంద్రబాబుకి కృతజ్ఞతలు

### - ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి,మార్చి28, ప్రభాతవార్త



అభాగ్యుల జీవితాలకు సహాయకరంగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఈ సీఎం సహాయనిధి పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అనారోగ్య సమస్యలతో వివిధ ప్రైవేటు ఆసుపత్రిలలో వైద్యం పొంది సీఎం సహాయనిధి కొరకు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో దరఖాస్తు చేసుకోగా 115 మంది లబ్ధిదారులకు గాను సుమారు 99,80,103 రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఇప్పటి వరకు కనిగిరి నియోజకవర్గంలో 222 మందికి గాను 2,29,16,214 చెక్కులు లబ్దిదారులకు అందజేసి ఆర్థిక ఇబ్బందులలో వారికి అండగా నిలవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని, ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఇందులో భాగంగా వచ్చే నెల 2వ తేదీన పీసీపల్లి మండలంలో రిలయన్స్ బయో గ్యాస్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలకు మేలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

## టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


కనిగిరి,మార్చి29, ప్రభాతవార్త



ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావం దినోత్సవం వేడుకలు వార్డు అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ ఆధ్వర్యంలో కనిగిరి టౌన్ 20వ వార్డులో పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో, కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసూరెడ్డి, రాచమల్ల శ్రీనివాసులురెడ్డి, షేక్ అబ్దుల్ ఖాదర్, షేక్ అహ్మద్, తమ్మినేని వెంకట్‌రెడ్డి, చిరంజీవి, బుల్లబాలబాబు, చింతలపూడి తిరుపాలు, నీలిశెట్టి అంజినాయుడు, షేక్ మున్నాఫ్, షేక్ ఎలియాజ్, పాతూరు నాగ, షేక్ ఖాజా, బుడబత్తిన నరసింహ, షేక్ యాసిన్, పి.పుల్లారావు, పూర్ణ, ఇండ్ల బ్రహ్మం, నజీముద్దిన్, రాగిపిండి రవి, జిలాని, అలీ, కరణం అరుణ, వాజిద, పార్వతి, తులసి, దొరసాని, నారాయణమ్మ పాల్గొన్నారు.

## ముందస్తు ఉగాది సంబరాలు

కనిగిరి, మార్చి 29, ప్రభాతవార్త



కనిగిరి వనిత మహిళా ట్రైనింగ్ సెంటర్ నందు ఉగాది పండుగను పురష్కరించుకుని ముందస్తు ఉగాది సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలకు సాంప్రదాయ దుస్తులు పోటీ నిర్వహించడం జరిగింది. కుల మతాలకు అతీతంగా మహిళలు ఈ పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వనిత డైరక్టర్ బి.సుమ, న్యాయనిర్ణేతగా వ్యవహరించి పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు, విద్యార్థులు కేరింతలతో ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు.


### టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.03/2025 తేది: 29.03.2025

ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు మండలం, మైనంపాడు గ్రామపంచాయితీ పరిధిలో గ్రామపంచాయితీ మైనర్ ఇరిగేషన్ చెరువులో చేపల వేసి పెంచి పట్టుకొనుటకుగాను 2024-25 సంవత్సరమునకు టెండర్ కం బహిరంగవేలం తేదీ 07/04/2025న ఉదయం 10.00 గంటల నుండి శ్రీయుత డివిజన్ పంచాయితీ అధికారి వారి సమక్షంలో లేదా వారి అనుమతి పొందిన వారి సమక్షంలో మైనంపాడు గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద టెండర్ బహిరంగ వేలం పద్ధతి ద్వారా జరుపబడును.

షరతులు: 1. మైనంపాడు గ్రామ సచివాలయం వద్ద అదే రోజు రూ.1500/-లు చెల్లించి ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 11.00 గంటలలోపు టెండర్ ఫారం పొందవలెను. 2. పూర్తి చేసిన టెండర్ షెడ్యూల్ ఫారం అదే రోజు మధ్యాహ్నం 12.00 గంటల వరకు మాత్రమే స్వీకరించబడును. 3. బహిరంగ వేలములో పాల్గొనవారు ధరావత్తు క్రింద రూ. 1,25,000/-లు చెల్లించి వేలంలో పాల్గొనవలెను. 4. టెండర్ కం వేలంలో పాల్గొనువారు 2,50,000/-లకు సాల్వెన్సీ సర్టిఫికేట్ సమర్పించవలెను. 5. ప్రభుత్వ మద్దతు ధర రాని ఎడల టెండర్ కం బహిరంగ వేలం వాయిదా వేయుటకు మరియు రద్దు పరచుటకు పంచాయితీకి పూర్తి అధికారం కలదు. 6. టెండర్లోని గాని లేదా బహిరంగ వేలంలోని గాని ఏది హెచ్చు మొత్తము అయినచో దానిని మాత్రమే స్వీకరించబడును. 7. రైతుల ప్రయోజనములకు ఎటువంటి నష్టము కలిగించరాదు. 8. టెండర్ కం బహిరంగ వేలం పాట జరిగిన తేదీన 1/3వ వంతు చెల్లించి మిగిలిన మొత్తం ఏడు దినములలో చెల్లించి అగ్రిమెంట్ చేసుకునవలెను. 9. ప్రకృతి వైపరీత్యముల వలన గాని మరియు ఇతర కారణముల వలన గాని చెరువులోని చేపలకు నష్టం కలిగినచో ఆ నష్టమునకు పంచాయతీ వారికి ఎటువంటి బాధ్యతలేదు. అన్నియు పాటదారుడే భరించవలెను. 10. వేలం యొక్క కాలపరిమితి 2024-25 అనగా 01/07/2024 నుండి 30/06/2025 వరకు అనగా ఒక సంవత్సరమునకు మాత్రమే. 11. కిస్తిని పూర్తిగా పంచాయతీ షరతుల మేరకు చెల్లించి పంచాయతీ కార్యదర్శి గారి లిఖిత పూర్వకమైన ఉత్తర్వులు పొంది చెరువులో చేపలను పెంచుకోవలెను. 12. పంచాయతీకి బకాయిలు ఉన్నవారు వేలంపాటలో పాల్గొనుటకు అనర్హులు. 13. టెండర్ షరతులు మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలో వచ్చి తెలుకొనవచ్చును.

సం/- పంచాయితీ కార్యదర్శి

మైనంపాడు గ్రామపంచాయితీ, సంతనూతలపాడు మండలం, ప్రకాశం జిల్లా

30-3Pg5exH.qxd:30-3Pg5exH.qxd 01/01/01 7:17 AM Page 1



# డబ్బు ప్యాకెట్ కేసులో హైకోర్టు మాజీ జడ్జి నిర్దోషి..

## ప్రత్యేక సిబిఐ కోర్టు తీర్పు



**చండీగఢ్, మార్చి 29:** జడ్జి ఇంటివద్దకు డబ్బు ప్యాకెట్ చేరవేత కేసులో పంజాబ్ హర్యానా హైకోర్టు మాజీ న్యాయమూర్తి నిర్మల్ యాదవ్ నిర్దోషిగా తేలారు. చండీగఢ్‌లోని ప్రత్యేక సిబిఐ కోర్టు శనివారం తీర్పునిస్తూ నిర్మల్ యాదవ్‌ను నిర్దోషిగా వెల్లడించింది. మరో ముగ్గురు నిందితులు కూడా నిర్దోషులేనని తేల్చింది. మరొక నిందితుడు సంజీవ్‌బన్సాల్ కేసు విచారణ సమయంలోనే మరణించాడు. 17 ఏళ్లనాటి అవినీతికేసుపై సిబిఐ ప్రత్యేక కోర్టు అదనపు సెషన్స్ జడ్జి జస్టిస్ అల్కామాలిక్ ఈమేరకు ఉత్తర్వులు జారీచేసారు. 2008 ఆగస్టు 13న నాటి పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిర్మల్‌జిత్‌కౌర్ నివాసానికి ప్రకాశ్‌రామ్ అనే వ్యక్తి వచ్చాడు. ఢిల్లీనుంచి వచ్చినపత్రాలు ఉన్నాయంటూ ఒక ప్యాకెట్ ఇచ్చాడు. కాగా ఆప్యాకెట్‌ను తెరిచి చూడాలని తన ప్యూన్‌కు జస్టిస్ నిర్మల్‌జీత్‌కౌర్‌చెప్పారు. దానిని తెరిచి చూడదా రూ.15 లక్షల నోట్లకట్టలు బయట పడ్డాయి. జస్టిస్ నిర్మల్‌యాదవ్‌నివాసానికి బదులు జస్టిస్ నిర్మల్ జిత్‌కౌర్ ఇంటికి ఆ డబ్బుప్యాకెట్ చేరినట్లు తెలిసింది. దీనితో ప్రకాశ్‌రామ్‌ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. కేసు నమోదుచేసారు. నాటి గవర్నర్‌ఎస్ఎఫ్ రోడ్రిగ్స్ పాలనాయంత్రాంగం ఈకేసు దర్యాప్తును సిబిఐకి అప్పగించింది. మరోవైపు హర్యానా మాజీ అదనపు అడ్వకేట్ జనరల్ సంజీవ్‌బన్సాల్ తన ప్యూన్‌ప్రకాశ్‌రామ్ ద్వారా రూ.15లక్షల సొమ్మును జస్టిస్ నిర్మల్ యాదవ్‌కు పంపినట్లు దర్యాప్తులో తేలింది. అనంతరం ఉత్తరాఖండ్ హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ నిర్మల్ యాదవ్ పదవీ విరమణ రోజయిన 2011 మార్చి 4న సిబిఐ ఛార్జిషీటు దాఖలుచేసింది. డబ్బుచేరవేసిన న్యాయవాది సంజీవ్ బన్సాల్,రూ.15 లక్షలు పంపించిన ఢిల్లీ వ్యాపారి రవీందర్‌సింగ్, ఆయన వ్యాపారభాగస్వామి రాజీవ్‌గుప్తా డబ్బుప్యాకెట్ డెలివరీచేసిన మరో వ్యక్తి నిర్మల్ సింగ్‌పై అభియోగాలు మోపింది. జస్టిస్‌నిర్మల్ యాదవ్ అవినీతికి పాల్పడినట్లు సిబిఐ కోర్టు ఆరోపించింది. అవినీతి నిరోధక చట్టం ఐపిసిలోని పలు సెక్షన్లకింద నిందితులపై అభియోగాలునమోదుచేయాలని కోర్టు ఆదేశించింది. జస్టిస్ నిర్మల్‌యాదవ్ ఈఆరోపణలను ఖండించారు. న్యాయవ్యవస్థలోని సహచరులు తనను టార్గెట్‌చేసి ఈ కుట్రకు పాల్పడ్డారని ఆరోపించారు. తనపై జరుగుతున్న సిబిఐ విచారణను హైకోర్టులో సవాల్‌చేసారు. 84 మంది సాక్షుల్లో 69 మందిని సిబిఐ విచారించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో 10 మంది సాక్షులను నాలుగు వారాల్లోగా మళ్లీ విచారించేందుకు సిబిఐకి హైకోర్టు అనుమతినిచ్చింది అలాగే అనవసరంగా వాయిదాలు వేయవద్దని ట్రయల్ కోర్టుకు సూచనలు జారీ చేసింది. ఈక్రమంలోనే ఈకేసులోని నిందితులందరినీ నిర్దోషులుగా సిబిఐ ప్రత్యేక కోర్టు ప్రకటించింది.

# బ్రిటన్ ప్రభుత్వం భారత్‌కు క్షమాపణలు చెప్పాల్సిందే..

## జలియన్ వాలాబాగ్ మారణహోమంపై బ్రిటన్ ఎంపి బాబ్ బ్లాక్‌మాన్

**లండన్, మార్చి 29:** భారత్‌లో శతాబ్దం కిందట చోటుచేసుకున్న జలియన్‌వాలాబాద్ ఊచకోత ఉదంతం ఎప్పటికీ మరిచిపోలేని సంఘటన. భారతీయులపై నాటి బ్రిటిష్ పాలకులు జరిపిన మారణహోమాన్ని ఆదేశ ఎంపి బాబ్ బ్లాక్‌మన్ బ్రిటన్‌పార్లమెంటులో గుర్తుచేసారు. 1919 ఏప్రిల్ 13న జరిగిన ఆ దారుణఘటనను పార్ల



మెంటులో లేవనెత్తిన విపక్ష కన్సర్వేటివ్ పార్టీ ఎంపి భారత ప్రభుత్వానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు. ఆరోజు జరిగిన కాల్పుల్లో వేలాదిమంది అమాయక పౌరులు చనిపోయారని పలువురు గాయపడ్డారని ఎంపి విచారం వ్యక్తంచేసారు. 1919 ఏప్రిల్ 13న జలియన్ వాలాబాద్ వద్దశాంతియుత సమావేశంపై జనరల్ డయ్యర్ బ్రిటిష్ బలగాలను ఆదేశించడంతో బలగాలు తమ వద్ద ఉన్న బుల్లెట్లు పూర్తయ్యేవరకూ కాల్పులు జరిపారన్నారు. 1500మందికిపైగా ప్రాణాలు కోల్పోయారన్నారు. మరో 1200 మంది గాయపడ్డారని తెలిపారు. జనరల్ డయ్యర్ చర్య బ్రిటిష్ సామ్రాజ్యంపై మాయని మచ్చగా మిగిలిపోయిందని, 2019లో అప్పటి ప్రధాని థెరిసా మే ఈ ఘటన ఓ మచ్చగా అభివర్ణించారని గుర్తుచేసారు. ఆసమయంలో ప్రభుత్వం ప్రకటన చేయలేదని, మళ్లీ ఏప్రిల్ 13 రాబోతోందని, దానికంటేముందు ప్రస్తుత ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని కోరారు. భారతప్రజలకు బ్రిటన్ ప్రభుత్వం అధికారికంగా క్షమాపణలు చెప్పాలని ఎంపి బాబ్ బ్లాక్‌మాన్ డిమాండ్ చేసారు.



# ప్రధాని మోడీ ఒక గొప్పనేత

## నాకు మంచి మిత్రుడు: ట్రంప్

**వాషింగ్టన్, మార్చి 29:** భారత ప్రధాని నరేంద్ర మోడీ ఒక గొప్ప ప్రధానమంత్రి అని తనకు మంచి స్నేహితుడని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ కితాబునిచ్చారు. ఆయన చాలా తెలివైన వ్యక్తి అని తనకు అత్యంత మిత్రుడని అన్నారు. మోడీ ఇటీవలే అమెరికాలో పర్యటించారు. ఆయన చాలా తెలివైన వ్యక్తి. మేమిద్దరం మంచి స్నేహితులం. మా మధ్య మంచి చర్చలు జరిగాయి. అవి ఇరుదేశాలకు ఉపయోగకరమైనవిగా భావిస్తున్నానన్నారు. భారత ప్రజలకు గొప్ప ప్రధానమంత్రి ఉన్నారని, ఆదేశంతో నాకు మంచి సంబంధాలున్నాయి. కానీ ఆదేశంతో నాకున్న ఏకైక సమస్య సుంకాలు. ప్రపంచం లోనే అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్‌కూడా ఉంది. వారు బహుశా వాటిని గణ నీయంగా తగ్గించబోతున్నారని తాను విశ్వసిస్తు న్నానన్నారు. ఏప్రిల్ 2న వారు మన దిగుమతులపై ఎంతసుంకాలు వసూలుచేస్తే నేను కూడా వారినుంచి అంతే వసూలుచేస్తానని ట్రంప్ అన్నారు. మోడీ తన అమెరికా పర్య టనలో సుంకాలు, వసలు, ఇరుదేశాల వ్యూహా త్మక అంశాలపై ప్రధానంగా ఇరువురునేతలు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ట్యారిఫ్‌ల విషయంలో ఎవరికీ మినహాయింపులేదని మోడీతో స్వయంగా చెప్పానన్నారు. ఇరు దేశాలకు ఉపయోగకరంగా ఉండేలా వాణిజ్య ఒప్పందంచేసుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు. భారత్ అమెరికా ట్రేడ్ అండ్ ట్యారిఫ్ చర్చల్లో భారత్ ధృఢవైఖరిని ప్రదర్శించింది. కొన్ని వస్తువులపై ట్యారిఫ్ కోతలకు అంగీకరించినప్పటికీ దేశప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యం ఇస్తోంది. సుంకాలు తగ్గించినంత మాత్రాన అమెరికా ఒత్తిడికి లొంగినట్లు కాదని కేంద్ర ప్రభుత్వ అధికారి ఒకరు వెల్లడించిన సంగతి తెలిసిందే.

# పాకిస్థాన్ ఇప్పటికైనా ఉగ్రవాదాన్ని వదులుకోవాలి..

## జమ్మూకాశ్మీర్ డిప్యూటీ సిఎం సురీందర్ చౌధరి

**జమ్మూకశ్మీర్, మార్చి 29:** సరిహద్దు అవతల పన్నుతున్న కుట్రల వల్ల తమ పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారని జమ్మూకశ్మీర్ డిప్యూటీ సిఎం సురీందర్ చౌధరి ఆవేదన వ్యక్తం చేశారు. హింసతో ఏమీ సాధించలేమనే విషయాన్ని తెలుసుకుని పాకిస్థాన్ ఇప్పటికైనా ఉగ్రవాదాన్ని వదులుకోవాలని హితవు పలికారు. మూడు దశాబ్దాలుగా అక్కడ ఉన్న ఉగ్రవాదం అంతమై మంచి పరిస్థితులు రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర, ప్రభుత్వం కానీ, జమ్ముకశ్మీర్ ప్రభుత్వం కానీ మన పిల్లల బలిదానాలను ఎప్పటికీ కోరుకోవు. సరిహద్దు అవతల పనుతున్న కుట్రల కారణంగానే వారు ప్రాణాలు కోల్పోతున్నారు. గత 30 ఏళ్లుగా మనపై దాడులుచేస్తున్నా వారు ఏమీ సాధించలేదని ఉగ్రచర్యలకు భారత్ లొంగదని పాకిస్తాన్ గుర్తుపెట్టుకోవాలి. ఆ దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం వల్ల తనకు తానుగా ప్రమాదాన్ని తెచ్చిపెట్టుకుంటోంది అని సురీందర్ చౌధరి అన్నారు. కథువా జిల్లాలోని సఫియాన్ అడవిలో ఉగ్రవాదులతో రెండు రోజులపాటు జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాకిస్థాన్‌కు చెందిన ఉగ్ర సంస్థ జైష్ ఎ మొహమ్మద్‌తో సంబంధం ఉన్న ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు హతమార్చాయి. ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు పోలీసులు ప్రాణాలు కోల్పోగా, ఒక డిఎస్పీతో పాటు నలుగురు సైనికులు గాయపడ్డారు. ఈ ఆపరేషన్ ఇప్పటికీ కొనసాగుతోంది. మృతిచెందిన పోలీసులకు నివాళులర్పించిన అనంతరం సురీందర్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కథువా జిల్లాలోని అడవుల్లో టెర్రరిస్టులు ఉన్నారన్న సమాచారంతో నేషనల్ సెక్యూరిటీ గార్డ్, బిఎస్ఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్, సెంట్రల్



రిజర్వ్ పోలీస్ బృందాలు గత అయిదు రోజులుగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఇంకా ముగ్గురునలుగురు ఉగ్రవాదులు స్థానికంగా నక్కి ఉన్నట్లు సమాచారం. ఆర్మీ దుస్తుల్లో ఉన్న ఉగ్రవాదులుతమను మంచినీళ్ల అడిగారని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో అప్రమత్తమైన భద్రతా బలగాలు వారికోసం వేట కొనసాగిస్తున్నాయి.

# పార్లమెంటులో చర్చలను అడ్డుకొనేందుకు కేంద్రం వ్యూహం: ప్రియాంకా గాంధీ




**న్యూఢిల్లీ, మార్చి 29:** పార్ల మెంటులో సరైన చర్చలు జరగకుండా బిజెపి అడ్డుకుంటోందని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా విమర్శించారు. చర్చలను ఎలాగైనా నివా రించేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ వ్యూహాలు పన్నుతోందన్నారు. పార్లమెంటు బయట మీడియాతో మాట్లాడిన ప్రియాంక ప్రజాస్వామ్య ప్రక్రియను కేంద్రం చిన్నచూపు చూస్తోందని దుయ్యబట్టారు. గత కొన్ని పార్లమెంటు సమావేశాలను గమనిస్తున్నా ఏ విధంగానైనా చర్చలను అడ్డుకోవడమే వారి విధానంగా కనిపి స్తోందని ప్రియాంకా గాంధీ వాద్రా పేర్కొన్నారు.

# కార్నీతో మాట్లాడా..ఇరువురం చర్చించుకున్నాం

## ఫోన్‌-చాట్ తర్వాత డొనాల్డ్‌ట్రంప్ వెల్లడి

**టొరంటో, మార్చి 29:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ పొరుగుదేశం కెనడాతో సుం కాల పేరుతోకయ్యానికి కాలుదువ్వుతున్నారు. ఈక్రమంలోనే కెనడా ప్రధాని మార్క్ కార్నీ ట్రంప్‌లు ఫోన్‌లో సంభాషించుకన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తన సోషల్‌మీడియా వేదిక ట్రూత్‌లో స్వయంగా వెల్లడించారు. తాను కార్నీతో మాట్లాడానని మామద్య మంచి సంభాషణ జరిగిందన్నారు. చాలా విషయాలపై ఒక అంగీకారానికి వచ్చామని కెనడా ఎన్నికలు ముగిసిన అనంతరం భేటీ అవుతామన్నారు. వాణిజనయం, రాజకీయం వంటి పలు అంశాలపై చర్చిస్తామన్నారు. అది ఇరుదేశాలను గొప్పగా చేస్తోందని ట్రంప్ అన్నారు. అయితే కెనడా ప్రధాని కార్యాలయం మాత్రం స్పందించలేదు. ఏప్రిల్ 28న ఆదేశంలో ఎన్నికలు జరుగుతున్నాయి. ట్రంప్ ఇప్పటికే కెనడా దిగుమతులపై భారీగా ట్యారిఫ్‌లు విదించగా ఇటీవల వాహనదిగుమతులపైనా 25శాతం సుంకం ప్రకటించారు. ఈ కార్యాచరణపై కార్నీ తీవ్రంగా స్పందించారు. ట్రంప్ ట్యారిఫ్ ప్రకటన అనంతరం కార్నీ ఎన్నికల ప్రచారాన్ని అర్థంతరంగా ముగించుకుని కేబినెట్



సభ్యులతో సమావేశం నిర్వహించారు. వాణిజ్య యుద్ధంలో అనుసరించే వ్యూహాలపై చర్చించారు. అమెరికా సుంకాల విధింపు అన్యాయమని ఇరుదేశాలమధ్య ఉన్న స్నేహబంధం నేటితో ముగుస్తోందన్నారు. సుంకాలుప్రతీకార వాణిజ్యచర్యలతోనే ఎదుర్కొంటామన్నారు. వచ్చేనెల 2నుంచి అమెరికాకు దిగుమతిఅయ్యే వాహనాలపై 25శాతంసుంకాలు అమలులోకి వస్తాయని ట్రంప్‌ప్రకటించారు. ఈ నిర్ణయం కెనడా ఆటోపరిశ్రమకు విఘాతం వంటిదని కెనడాపారిశ్రామికవేత్తలు పేర్కొంటున్నారు. సుమారు ఐదు లక్షల ఉద్యోగాలపై ప్రతికూల ప్రభావంపడుతుందని అంచనావేసారు.

# వియత్నాంలో ఉన్న రాహుల్ సభలో ఎలా మాట్లాడతారు?

## అమిత్‌షా ప్రశ్న




**న్యూఢిల్లీ, మార్చి 29:** లోక్‌సభలో తనకు మాట్లాడేందుకు సమయం ఇవ్వడంలేదని విపక్షనేత రాహుల్‌గాంధీ ఆరోపించిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. సభలో మాట్లాడే సమయంలో ఆయన వియత్నాంలో ఉన్నారని వ్యాఖ్యానించారు. సభలో మాట్లాడటానికి నియమాలు ఉన్నాయనే సంగతి బహుశా ప్రతిపక్ష నాయకుడికి తెలియకపోవచ్చు. సభలను ఇష్టానుసారం నడపలేము. బడ్జెట్‌పై చర్చల్లో మొత్తం సమయంలో 42 శాతం సమయం ఆయనకు ఇచ్చారు. పార్లమెంటులో చర్చ జరుగుతున్నప్పుడు ఆయన వియత్నాంలో ఉన్నారు. తిరిగి వచ్చి మాట్లాడతానని పట్టుబట్టారు. పార్లమెంటు అన్నది వారి పార్టీలా కాకుండా, నిబంధనలకు అనుగుణంగా నడుస్తోంది. వారు సభా నియమాలు, నిబంధనలు పాటించాలి అని షా పేర్కొన్నారు. ఇక, దేశంలో ఎమర్జెన్సీ లాంటి పరిస్థితి నెలకొందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల గురించి రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు షా బదులిస్తూ నిజంగా ఎమర్జెన్సీ ఉంటే కాంగ్రెస్ నేతలు జైల్లో ఉండేవారన్నారు. కర్ణాటక ప్రభుత్వం కాంట్రాక్టుల్లో ముస్లింలకు 4 శాతం కోటా ప్రకటించడాన్ని షా తప్పుబట్టారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం హస్తం పార్టీ మతం ప్రాతిపదికన కాంట్రాక్టులు ఇవ్వడం సమంజసం కాదన్నారు. ఈ సందర్భంగా తమిళనాడులో జరిగే ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందన్నారు.

# చైనా ఒక మంచి మిత్రుడే..

## బంగ్లా కేర్‌టేకర్ చీఫ్ మహ్మద్ యూనస్

**బీజింగ్, మార్చి 29:** చైనాను ఒక మంచి మిత్రుడిగా చూడటం తమ దేశానికి ఎంతో ముఖ్యమని బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహ్మద్‌యూనస్ అన్నారు. బంగ్లాదేశ్,చైనాల మధ్యసంబంధాలు కొత్తదశలోకి ప్రవేశిస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా మా బంధం బలంగా ఉంది. ఇరుదేశాలమధ్య వ్యాపారం ఇంకా బలంగా ఉంది.చైనా సహకారం వల్ల మేం చాలాప్రయోజనం పొందుతున్నామని అన్నారు. నాలుగురోజుల పర్యటనలో భాగంగా బుధవారం చైనాకువెళ్లిన యూనస్ పర్యటన ముగించుకుని బిమ్స్‌టెక్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు థాయిలాండ్‌కు వెళ్లనున్నారు. పర్యటనలో భాగంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశం అయిన యూనస్ బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణకోసం చైనానుంచి పెట్టుబడులు పెంచాలని కోరారు. తీస్తానది సమగ్ర నిర్వహణ, పునరుద్ధరణ ప్రాజెక్టుల్లో పాల్గొనేందుకు చైనా కంపెనీలను బంగ్లాదేశ్



ఆహ్వానించింది. చైనా ఇస్తున్న రుణాలకు వడ్డీలను తగ్గించాలని ఆదేశ నిధులు అందుతున్న ప్రాజెక్టులకు కమిట్‌మెంట్ ఫీజును మాఫీ చేయాలని యూనస్ కోరారు. అలాగే పలు అభివృద్ధిపనులకు మద్దతు ఇవ్వాలన్నారు. షేక్ హసీనా పదవిని కోల్పోయిన తర్వాత తాత్కాలికసారథి నేతృత్వంలోని బంగ్లాదేశ్ విదేశాంగ విధానంలో మార్పులు వచ్చా యి. భారత వ్యతిరేక దేశాలయిన పాకిస్థాన్, చైనాలకు బంగ్లాదేశ్ దగ్గరవుతూ వస్తోంది ఆదేశాలతో వాణిజ్యసంబంధాలు బలోపేతం చేస్తోంది. దానిలో భాగంగానే 53 ఏళ్లలో తొలిసారి ఇటీవల పాక్ నుంచి నేరుగా బంగ్లాకు కార్గోషిప్, సరకు రవాణానౌకలు చేరుకున్నాయి. ప్రస్తుతం చైనాతో వాణిజ్యసంబంధాలు బలోపేతం చేసుకోడానికి యూనస్ ఎంతో ఆసక్తితో ఉన్నారు.

# మూసివేత దిశగా 'యుఎస్ ఎయిడ్'!

**వాషింగ్టన్, మార్చి 29:** ప్రపంచంలో అతిపెద్ద సహాయ సంస్థ అయిన అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ మూసివేస్తానని ముందే ప్రకటించిన అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్‌అన్నంత పని చేశారు. ఇప్పటికే అందులోని వేలమంది సిబ్బందిని తొలగించిన అమెరికా అధ్యక్షుడు తాజాగా సంస్థలో మిగిలిన అన్ని ఉద్యోగాలను తొలగిస్తామని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న యుఎస్ ఎయిడ్ మిషన్లను మూసివేస్తామని ప్రకటించారు. కాగా వినాశకరమైన భూకంపం సంభవించిన మయన్మార్‌కు తమ తరఫున సహాయం అందిస్తామని అన్నారు. మయన్మార్‌కు సహాయక సామగ్రి అందచేస్తామని ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలోనే ఈ నిర్ణయాన్ని వెలువరించారు. చట్టం ప్రకారం అవసరంలేని పద



వులను జులై, సెప్టెంబర్‌లలో తొలగిస్తామని ఏజెన్సీ ఉద్యోగులకు మెయిల్స్ అందాయని అధికారిక వర్గాలు పేర్కొన్నట్లు తెలుస్తోంది. దాదాపు 120 దేశాలకు మానవతా దృక్పథంతో సహాయం చేయడానికి, ఆ దేశాల అభివృద్ధికి, భద్రతకు నిధులు సమకూర్చడానికి యుఎస్ ఎయిడ్‌ను నెలకొల్పారు. ఆయా దేశాలకు ఈ సంస్థ వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 60 సంవత్సరాలకు పైగా సేవలందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన ఏజెన్సీని మూసివేస్తే ఎన్నో దేశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని మానవతా సహాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యుఎస్‌ఎయిడ్‌లోని 83 శాతం కార్యక్రమాలకు అధికారికంగా ముగింపు పలుకుతున్నామని విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఇటీవల పేర్కొన్నారు. '5200 కాంట్రాక్టులను రద్దు చేశాం. ఇప్పటివరకు వేలాది కోట్లడాలర్లు ఖర్చు పెట్టినా ఫలితమివ్వకపోగా కొన్ని సందర్భాల్లో ప్రతికూల ఫలితాలు ఇచ్చాయి. ఏదేమైనా అమెరికా జాతీయ ప్రయోజనాలే ముఖ్యం. ఈ సం స్కరణల కోసం తీవ్రంగా శ్రమించిన డోజ్ సిబ్బంది ధన్యవాదాలు అని ఆయన తెలిపారు.

# వివాదాల సుడిలో పెంటగాన్ చీఫ్ పీట్ హెగ్సెత్




**వాషింగ్టన్, మార్చి 29:** అమెరికా బలగాలు ఇటీవల యెమెన్‌పై భీకర దాడులు చేయ డానికి సంబంధించిన ప్రణాళికలు ముందుగానే ఓ పాత్రికేయుడికి తెలియడం అమెరికాలో కలకలం సృష్టిస్తోంది. దీనిపై విచారణకు అధికారులు ఆదేశించారు. ఈ ఆరోపణల వేళ మరో వివాదం తెరపైకి వచ్చింది. సమాచారం లీక్ విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న యుఎస్ రక్షణ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్ తన భార్యతో కలిసి పలు కీలక విదేశీ సమావేశాలకు హాజరవడం ఆరోపణలకు దారితీసింది. రెండు ముఖ్యమైన సమావేశాలకు రక్షణమంత్రి భార్య జెన్నీఫర్ హాజరైనట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. అందులో ఒకటి మార్చి 6న బ్రిటన్ రక్షణమంత్రి జాన్ హీలేతో జరిగిన సమావేశం కావడం గమనార్హం. దేశానికి సంబంధించిన సున్నితమైన అంశాలను చర్చించిన ఆ సమావేశాల్లో జెన్నీఫర్ పాల్గొన్నట్లు సమాచారం. యుకె సాయుధ దళాల అధిపతి అడ్మి రల్ టోనీ రాడాకిన్ కూడా ఇందులో పాల్గొని ఇరుదేశాల మధ్య భవిష్యత్ సైనిక సహ కారంపై చర్చించినట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఉక్రెయిన్‌తో సైనిక నిఘా భాగస్వామ్యాన్ని నిలిపివేసినట్లు అమెరికా ప్రకటించిన ఒకరోజు తర్వాత ఈ సమావేశం జరిగినట్లు తెలిపాయి. గత నెలలో బ్రెస్సెల్స్‌లోని నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (నాటో) ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశానికి కూడా హెగ్సెత్ సతీమణి హాజరైనట్లు తెలుస్తోంది. ఆ సమావేశంలో నాటో దేశాలు ఉక్రెయిన్ యుద్ధం, కీవ్‌కు మద్దతు, ఇతర విషయాల గురించి చర్చించారు. విదేశీ నేతలతో సమావేశం అయ్యే సమయంలో ప్రతినిధులు తమ కుటుంబసభ్యులను వెంట తీసుకెళ్లే అవకాశం ఉంటుంది. అయితే చర్చల స్థాయి, రహస్యం, సున్నితత్వం ఆధారంగా కుటుంబసభ్యులు అందులో పాల్గొనాలా, లేదా అనే విషయం ఆధారపడి ఉంటుంది. అధికారుల కుటుంబసభ్యులు జాతీయ భద్రతా చర్చల్లో పాల్గొనడం చాలా అరుదు. హెగ్సెత్ భార్య జెన్నీఫర్ గతంలో ఫాక్స్‌న్యూస్ ప్రొడ్యూసర్‌గా పనిచేశారు. అదే సమయంలో ఆయనను కలిశారు. 2019లో వీరు వివాహబంధంతో ఒక్కటయ్యారు. అనంతరం కొద్దికాలంపాటు ఆమె ఫాక్స్‌నేషనల్ వైస్‌ప్రెసిడెంట్‌గా వ్యవహరించారు.

# కొత్త పన్ను రేట్లు ఏప్రిల్1 నుంచి అమలు

## యుపిఐ చెల్లింపుల వ్యవస్థలోనూ మార్పులు

**న్యూఢిల్లీ, మార్చి 29:** కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి అమలుకు వస్తోంది. బడ్జెట్‌లోపొందుపరిచిన కొత్త పన్ను శ్లాబ్‌రేట్లు అమలవుతాయి. వీటితోపాటు యుపిఐ చెల్లింపుల వ్యవస్థలోకూడా మార్పులు వస్తున్నాయి. అలాగే యునిఫైడ్ పింఛన్ స్కీం వంటి కొత్త స్కీంలు కూడా అమలుకు రాబోతున్నాయి. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో కొత్తశ్లాబ్‌లను పన్నురేట్లను ప్రకటించిన సంగతి తెలిసిందే. వ్యక్తులు ఎవ్వరైనా 12 లక్షల వరకూ సాలీనా ఆదాయం పొందుతున్నవారిని పన్ను చెల్లింపుల వ్యవస్థనుంచి మినహాయించారు. ఇక వేతన జీవులు మాత్రం ప్రామాణిక తగ్గింపు 75 వేలవరకూ అనుమతులు వచ్చాయి. దీన్నిబట్టిచూస్తే ఎవరైతే సాలీనా 12.75 లక్షల జీతం పొందుతున్నారో వారు ఆదాయపు పన్నునుంచి మినహాయింపు పొందుతారు. ఆదాయపు పన్నులపరంగా నాలుగు లక్షలవరకూ ఎలాంటి పన్నులేదు. నాలుగు నుంచి 8 లక్షలవరకూ ఐదుశాతం,



ఎనిమిదినుంచి 12 లక్షల వరకూ పదిశా తం,12 నుంచి 16 లక్షలవరకూ 15శా తం, 16 నుంచి 20 లక్షలవరకూ 20శా తం, 20 నుంచి 24 లక్షలవరకూ 25శా తం, 24 లక్షలకు మించి ఆదాయం ఉన్న వారు 30శాతం చొప్పున పన్నులు చెల్లించే నిబంధనలు అమలుకు వస్తున్నాయి. గత ఏడాది ఆగస్టులోనే యూనిఫైడ్ పెన్షన్‌స్కీంను కేంద్రం ప్రారంభించింది. అయితే ఏప్రిల్ 2025నుంచి అమలుచేస్తామని ప్రకటించింది. ఈ వ్యవస్థ 23 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకుమేలుచేస్తుందని వెల్లడించింది. 25 ఏళ్ల కనీస సర్వీసు ఉన్న వ్యక్తులు 12నెలల సగటు జీతంలో 50శాతం పదవీవిరమణ అనంతరం పింఛన్‌గా వస్తుంది. మరింత భద్రత, సామర్థ్యంతోకూడినయుపిఐ చెల్లింపులు వ్యవస్థను ఎన్‌పిసిఐ ప్రకటించింది. ఇవన్నీ కూడా ఏప్రిల్ ఒకటినుంచే అమలుకు వస్తున్నాయి. థర్డ్‌పార్టీయుపిఐ ప్రొవైడర్లు అంటే ఫోన్‌పే, గూగుల్‌పే వంటివి ఎన్పీసీఐ నిబంధనలు ఖచ్చితంగా అమలుచేయాలి. అలాగే చెల్లుబాటులోలేని ఫోన్‌నెంబర్లను తొలగించాలన్న ఆదేశాలు అమలుచేస్తాయి. ఇన్ యాక్టివ్ నంబర్లను తొలగించాలని ఆదేశించింది. బ్యాంకులు, పిఎస్‌పి యాప్ మేర మొబైల్‌నంబర్ రద్దు, డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌లు వారి డేటాబేస్‌ను ఎన్పీసీఐ నిబంధనలక అనుగుణంగా అప్‌డేట్‌చేయాలని ఆదేశించింది. సుదీర్ఘకాలంగా ఇనాక్టివ్‌గా ఉన్న నంబర్లన్నింటినీ థర్డ్‌పార్టీ యాప్‌లు కూడా తమ డేటాబేస్‌నుంచి తొలగించాలి. ఇక కొత్త ఆర్థికసంవత్సరంలో జిఎస్టీ వ్యవస్థ కూడా ప్రక్షాళనకు వస్తోంది. పన్ను చెల్లింపుదారులకు మరింతభద్రత కల్పించేందుకు జిఎస్టీపోర్టల్‌లోమల్టీ ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ ప్రవేశపెడుతోంది. ఈవేబిల్లులు 180 రోజులకు మించకుండా జారీ అవుతాయి. మూలవనరులవద్ద పన్ను తగ్గింపునకు సంబంధించి జీఎస్టీఆర్ 7 దాఖలు ద్వారా నెలలతరబడి వేచి ఉండాల్సిన అవసరం లేదు. ప్రమోటర్లు, డైరెక్టర్లు జిఎస్టీ సువిధా కేంద్రానికి వెళ్లి బయోమెట్రిక్ ఆథెంటికేషన్ చేసుకోవచ్చు.

# బంగ్లా మాజీ పిఎం షేక్ హసీనాపై సిఐడి కేసు

**ఢాకా, మార్చి 29:** దేశం విడిచి పారిపోయిన బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. మహ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కుట్ర పన్నుతున్నారనే అభియోగంపై హసీనాతోపాటు మరో 72 మందిపై కేసులు నమోదైనట్లు అక్కడి ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. 'కుట్ర వ్యవహారంలో షేక్ హసీనాపై ఢాకా మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో కేసు నమోదైంది. కోర్టు ఆదేశాల మేరకు దీనిపై క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సిఐడి) విచారణ ప్రారంభించింది' అని పోలీసు ఉన్నతాధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు. గతేడాది డిసెంబరు 19న షేక్ హసీనా ఆన్‌లైన్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సిఐడికి స్పష్టమైన సమాచారం ఉంది. 'జాయ్ బంగ్లా బ్రిగేడ్' పేరుతో వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా బంగ్లాలో మళ్లీ హసీనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్నది ఆ సమావేశం ముఖ్య ఉద్దేశం. ఈ నేపథ్యంలో ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు హసీనా కుట్ర పన్నుతున్నారంటూ



సిఐడి ఆమెపై కేసు నమోదు చేసింది. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటు చేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో గతేడాది ఆగస్టు 5న దేశం వీడిన షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి విదితమే. ఈ క్రమంలో హసీనాతోపాటు ఆమె మంత్రివర్గంలో ఉన్న నేతలు, సలహాదారులు, సైనికాధికారులపైనా నేరారోపణలు నమోదయ్యాయి. ఈ క్రమంలో ఢాకా కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ క్రైమ్స్ట్రైబ్యునల్ (ఐసిటి) ఇప్పటికే ఆమెకు అరెస్టు వారెంట్ జారీ చేసింది.



## ఇంద్రకీలాద్రిలో అమ్మవారికి పుష్పార్చన

**ఇంద్రకీలాద్రి, మార్చి 29, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో 30 నుండి ఏప్రిల్ 7 వరకు వసంత నవ రాత్రోత్సవాలు నిర్వహిస్తామని ఈవో కె రామచంద్రమోహన్ శనివారం తెలిపారు. మార్చి 30న ఉగాది పర్వదినం రోజున ప్రారంభమయ్యే ఈ వసంత నవరాత్రోత్సవాల్లో వర్ణమయ పుష్పాలతో కొండపై కొలువైన కనకదుర్గమ్మకు ప్రత్యేక పుష్పార్చన నిర్వహిస్తామన్నారు. ఉగాది రోజున ఉదయం 3 గంటలకు శ్రీ అమ్మవారికి ఉపాలయాలలోని దేవతామూర్తులకు స్నప నాభిషేకం, అలంకారం, అర్చన, నివేదన, హారతి నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఉగాది పర్వదినాన ఉదయం 9 గంటలకు శ్రీ అమ్మవారి దర్శనం ప్రారంభమవు తుందన్నారు. ఉగాది పర్వదినం ఒక్కరోజు మాత్రం శ్రీ అమ్మవారి ఆర్జిత సేవలు ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతాయన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు నటరాజస్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన పూజా మండపంలో దేవస్థానం ఆస్థాన సిద్ధాంతి బ్రహ్మశ్రీ చల్లా శ్రీనివాస శర్మ పంచాంగం శ్రవణం చేస్తారని, మధ్యాహ్నం 4 గంటలకు మండప పూజ, అగ్ని ప్రతిష్టాపన, రుద్రహోమం (యాగశాలలో), సాయంత్రం 6 గంటలకు వెండి రథోత్సవం ( శ్రీ మల్లిఖార్జున మండపం నుండి ప్రారంభం) జరుగుతాయన్నారు. ఏప్రిల్ 5, చైత్రమాస శుద్ధ అష్టమి రోజున ఉదయం 6 గంటలకు ఇంద్రకీలాద్రి స్థిత క్షేత్రపాలక హనుమకు, ఘాట్‌రోడ్డు శ్రీ అభయాంజనేయ స్వామివార్లకు అభిషేకం, నాగవల్లీ దళార్చన (తమలపాకు అర్చన), ఏప్రిల్ 6న శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ఉదయం 10 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. ఏప్రిల్ 7న ఉదయం 9 గంటలకు పూర్ణాహుతి, ఉదయం 10.30 గంటలకు శ్రీరాముల వారి పట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తామన్నారు. పుష్పార్చన టికెట్లు భక్తులు ఆన్‌లైన్లో, దేవస్థానం ఆర్జిత సేవా టికెట్ల కౌంటర్లో పొందవచ్చన్నారు.

## బియ్యం కార్డుదారుల ఇకెవైసి నమోదుకు ఏప్రిల్ 30 వరకు గడువు పొడిగింపు

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** బియ్యం కార్డుదారుల ఈకేవైసీ నమోదుకు ఏప్రిల్ 30 పౌరసరఫరాలశాఖ వరకు గడువు పొడిగించింది. తొలుత ఈ నెల 31 వరకే సమయం ఉందని అధికారులు చెప్పినా గుంటూరు జిల్లాలో ఇంకా 1.50 లక్షల మంది మిగిలిపోయారు. చాలామందిలో సందేహాలు ఉండడం, ప్రస్తుతం పరీక్షల కారణంగా పిల్లలు అందుబాటులో లేకపోవడంతో ఇది అనివార్యమైంది. రేషన్ లబ్ధిదారులు ఈకేవైసీ నమోదు చేయించాలని కేంద్ర ప్రభుత్వం, సుప్రీం కోర్టు తీర్పుల ద్వారా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఎవరెవరు చేయించుకోవాల్సి ఉందో ఆ వివరాలను అధికారులు డీలర్లు, సచివాలయాల సిబ్బందికి పంపించారు. ప్రతీ సచివాలయం పరిధిలో కార్డుదారులను మ్యాపింగ్ చేశారు. ఒక దుకాణం పరిధిలో ఉన్నవారిని వేరే దుకాణానికి మార్చారు. పౌరసరఫరాల శాఖ అధికారులు మాత్రం లబ్ధిదారులు ఆయా సచివాలయాల పరిధిలోనే ఉంటారని భావించారు. తీరా చాలామంది వేరే ప్రాంతాలకు వెళ్లడం, ఫోన్ నంబర్లు లేకపోవడంతో ఈకేవైసీ పూర్తి కాలేదు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఈ ప్రక్రియను పట్టించుకోలేదు. చిన్నారుల వేలిముద్రలు అప్‌డేట్‌కాక : బియ్యం కార్డులోని వారంతా ఈకేవైసీ నమోదు చేసుకోవాలని చెప్పటంతో కార్డుదారులు పిల్లలను డీలరు వద్దకో, సచివాలయానికో తీసుకెళ్తున్నారు. ఐదేళ్ల లోపు చిన్నపిల్లలకు గతంలో తల్లిదండ్రుల వేలిముద్రలతో ఆధార్ విశిష్ట గుర్తింపు సంఖ్యను కేటాయించారు. ఇందులో చాలామంది ఐదేళ్ల తర్వాత వారు పిల్లల వేలిముద్రలను అప్‌డేట్ చేయలేదు. దీంతో వీరు ఆధార్ కేంద్రాలకు వెళ్లాల్సి వస్తోంది.

## నేషనల్ క్రికెట్ అకాడమీకి ఎంపికైన జగ్గయ్యపేట యువకులు

### - అభినందించిన కేశినేని చిన్ని, నెట్టెం రఘురామ్, శ్రీరాం రాజగోపాల్



వరుణ్ సాత్విక్, రాజేష్‌లను అభినందిస్తున్న విజయవాడ ఎంపి కేశినేని చిన్ని, నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, మార్చి 29, ప్రభాతవార్త :** నేషనల్ క్రికెట్ అకాదమికి (ఎన్‌సిఏ) ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన ఇరువురు యువకులు టి వరుణ్ సాత్విక్, ఎన్ రాజేష్ ఎంపికయ్యారు. ఈసందర్భంగా శనివారం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, విజయవాడ ఎంపి కేశినేని చిన్ని, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అభినందించారు. అండర్ 19 ఆల్ ఇండియా స్థాయి కుచ్ బెహర్ ట్రోఫీలో ఆంధ్ర రాష్ట్ర జట్టు నుండి ఉత్తమ ప్రతిభ కనపర్చిన ఆరుగురు క్రీడాకారులను ఎన్‌సిఏ ఎంపికచేసింది. వీరిలో ఇరువరు సాత్విక్, రాజేష్ జగ్గయ్యపేటకు చెందినవారు. వరుణ్‌సాత్విక్ ఆరు మ్యాచ్‌లలో 470 అత్యధిక పరుగులు చేశాడు. రాజేష్ స్పిన్ బౌలర్‌గా రాణించి ఆరు మ్యాచ్‌లలో అత్యధికంగా 34 వికెట్లు తీయటం ద్వారా ఎన్‌సిఏకి ఎంపికయ్యారు. కాగా ఈకార్య క్రమంలో కోచ్ రాజేంద్రప్రసాద్, బివి సుధీర్, కుంచపు హరి తదితరులు పాల్గొన్నారు జగ్గయ్యపేట పట్టణం లోని అమ్మాణి కళాశాలలో శనివారం ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కేంద్రంను ప్రారంభించారు. ఈకార్యక్రమం లో ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, మాజీ వైస్‌చైర్మన్ నూకల కుమారరాజ, యాజమాన్య ప్రతినిధులు కొత్తమాసు మల్లిఖార్జునరావు, రంగాపురం రాఘవేంద్ర, పెనుగొండ సతీష్, జూటూరి అబ్బులు, కెఎన్ రమేష్, జె తిరుపతిరావు, సుధీర్‌బాబు, రాజు, రామతులసి పాల్గొన్నారు. తెలుగు ప్రజల రుణం తీర్చు కునేందుకు తెలుగుదేశం పార్టీ అవిర్భవిం చిందని పలువురు టిడిపి నాయకులు అన్నారు. పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమాల్లో ప్రధాన నాయకులు రాజగోపాల్, రాఘవేంద్ర, శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## మానవసేవే మాధవ సేవ స్ఫూర్తితో ఎన్టీఆర్ స్మారక ట్రస్ట్

### - సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి



కుప్పంలో ట్రస్ట్ తరపున శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందిస్తున్న నారా భువనేశ్వరి

**కుప్పం, మార్చి 29 ప్రభాతవార్త** మానవసేవే మాధవసేవ అని దివంగత ఎన్టీఆర్ స్ఫూర్తితో ఎన్టీఆర్ స్మారక ట్రస్ట్ పనిచేస్తోందని సిఎం చంద్రబాబునాయుడు సతీ మణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజి ంగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా శనివారం కుప్పం టిటిడి కళ్యాణ మండపంలో చిరువ్యాపారులకు తోపుడుబళ్లు, కుట్టుశిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్లు, పలు వురు దివ్యాం గులకు ట్రైసైకిళ్లను ఆమె ట్రస్ట్ తరపున పంపిణీ చేశారు. ఈసందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ 28 ఏళ్ల క్రితం సిఎం చంద్రబాబు నాయుడు ఆలోచనలు, సహకారంతో ఎన్టీఆర్ ట్రస్ట్ స్థాపించామన్నారు. అప్పటినుంచి పేదలకు, ప్రజలకు ట్రస్ట్ తరపున ఇతోధికసాయంతో పాటు సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఎంతోమంది దాతలు ట్రస్ట్‌కు సహకారం అందిస్తున్నారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు రక ్తదాన శిబిరాలు సైతం నిర్వహిస్తున్నామన్నారు. రక్తదానం ఎంతో గొప్పదన్నారు. రక్తదానం చేసేవారు ఎంతోమంది జీవితాలను వెలిగించవచ్చన్నారు. ట్రస్ట్ తరపున అర్థరా త్రి అయినా ఆపదలో ఉన్న వారికి తమ వాలంటీర్లు రక్తాన్ని ఉచితంగా సరఫరా చేస్తున్నారన్నారు. ట్రస్ట్ ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటుచేసి ఇప్పటిదాకా 7531మందికి శిక్షణ ఇపి ్ంచగా 2500మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య క్లినిక్‌ల ద్వారా 1.60లక్షల మందికి ఉచిత వైద్య సేవలు అందించామన్నారు. ఇందుకై 4.2కోట్లు ఖర్చు చేశామన్నారు. ట్రస్ట్ ద్వారా 14056వైద్య శిబిరాలు నిర్వహించగా 20లక్షలమందికి ప్రయోజనం కలిగిందన్నారు. ఇందుకు 22.43కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్‌చే గండిపేటలో స్కూల్, మహిళా డిగ్రీ కాలేజ్, చల్లపల్లిలో పాఠశాల నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## రాష్ట్ర వ్యాప్తంగా కరువు ప్రభావిత మండలాలుగా ప్రకటించేందుకు సూత్రప్రాయ నిర్ణయం

### రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా



**సిసోడియావిజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా కరువు ప్రభావిత మండలాలుగా ప్రకటించేందుకు సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నామని రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా వెల్లడించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ కార్యాలయంలో శుక్రవారం హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహించిన కరువు ప్రభావ కమిటీ సమావేశంలో ఆయన ఈ ప్రకటన చేశారు. కరువు మండలాలకు సంబంధించి అధికారిక ఉత్తర్వులు రెండు మూడు రోజుల్లో వెలువడనున్నాయన్నారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ.. జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖలు సమర్పించిన నివేదికలను కమిటీ నిశితంగా పరిశీలించిందన్నారు. ప్రభుత్వం ఎండల తీవ్రత ప్రభావిత మండలాల కోసం అవసరమైన చర్యలను తీసుకోవడానికి కట్టుబడి ఉందన్నారు. ఈ సమావేశం పరిస్థితులను సమగ్రంగా అంచనా వేసి, సాంకేతిక పరిశీలన ఆధారంగా నిర్ణయం తీసుకునేందుకు కీలకంగా నిలిచిందన్నారు. అదనంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన నివేదికలను తాము దృష్టిలో ఉంచుకుని, వర్షపాతం లోటు, పంటల నష్టం, భూగర్భ జలాల స్థాయి, వ్యవసాయ స్థితిగతులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 'డ్రౌట్ మేనేజ్‌మెంట్ మాన్యువల్ ప్రకారం, రైతులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం వేసవి తీవ్రతను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తోందని, ఒకసారి అధికారిక ప్రకటన వెలువడిన వెంటనే ప్రభుత్వం తగిన విధంగా సహాయ చర్యలు చేపడుతుందన్నారు. అవసరమైన నిధులు, సబ్సిడీలు, సహాయక కార్యక్రమాలను అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## పార్టీల ఫిరాయింపులు సమకాలీన రాజకీయాల్లో అలవాటుగా మారాయి:మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీల ఫిరాయింపులు సమకాలీన రాజకీయాల్లో ఓ అలవాటు,అభిరుచులుగా మారాయని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో రాజకీయ పార్టీల నేతలు వారి అజెండా ప్రాతిపదికన ఎన్నికలకు వెళ్లేవారని అన్నారు. ఇప్పుడు కేవలం కొంతమంది నాయకుల పేర్లతో వెళ్తున్నారని చెప్పారు. అధికారంలోకి వస్తే ఈ పనులు చేస్తామని చెప్పేవాళ్లు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. ఇప్పుడు పార్టీలు మారడం బాగా అలవాటుగా మారిందన్నారు. పార్టీ ఫిరాయింపులు అనేవి ప్రజాస్వామ్య విరుద్ధం.. ఇటీవల మంచినీళ్లు తాగినంత ఈజీగా పార్టీ మారిపోతున్నారని వెంకయ్యనాయుడు షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆ పార్టీలో వారు ఇటు.. ఈ పార్టీలో వారు అటు.. రావడం పరిపాటిగా మారిందని వెంకయ్యనాయుడు ఆరోపించారు. పార్టీ ఫిరాయింపులను నిషేధిస్తూ... చట్టం తేవాలని కోరారు. ప్రస్తుతం ఉన్న చట్టాల్లో లొసుగులు ఉండటంతో.. వాటిని చూసుకుని మారిపోతున్నారని విమర్శించారు. పార్టీ మారినా పదవులు తీసుకోకుండా ఉంటే... అది ఉల్లంఘన కింద రాదంట అని చెప్పారు. ఎంతమంది పార్టీలు మారినా... ఆ పదవికి రాజీనామా చేయాలనే విధంగా చట్టం చేయాలని అన్నారు.



## పాస్టర్ ప్రవీణ్ సెల్ఫ్ యాక్సిడెంట్

### ఐ.జి అశోక్ కుమార్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో మార్చి 29, ప్రభాతవార్త** ప్రముఖ క్రైస్తవ మత ప్రచారకుడు పగడాల ప్రవీణ్ కుమార్ సెల్ఫ్ యాక్సిడెంట్ వలన మృతి చెంది ఉంటాడని ఐ.జి. అశోక్ కుమార్ తెలిపారు. దీనిపై జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ నర్సింహ కిషోర్ కలిసి ఐజి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. దీనిలో ఐజి మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ కుమార్ 24 హైదరాబాద్‌లో బయలుదేరి విజయవాడ నుండి రాజమహేంద్రవరం రావడా నికి మధ్య మూడు గంటలు ఏమి జరిగింది పూర్తి దర్యాప్తు జరుపుతుందన్నారు. ఆయన మృతదేహంపై రాపిడి గాయాలు ఉన్నట్లుగా పోస్ట్ మార్టం చేసిన వైద్యులు గుర్తించారని చెప్పారు. పోస్ట్ మార్టం వీడియో రికార్డింగ్ చేశామన్నారు. దీనిపై సామాజిక మధ్యమలలో రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ కుమార్ ప్రయాణం ప్రారంభం నుండి ప్రతి టోల్ ప్లాజా లో సీసీటీవీ ఫుటేజ్ లు తీసుకున్నామన్నారు. అయితే ఆయన ముందు వెనుక వెలుతున్న నాలుగు కార్లు వెతికే పనిలో ఉన్నాయని దీనితో పాటు ఇంకా పోస్టుమార్టం సంబంధించి పూర్తి నివేదిక రావాల్సి ఉందని వచ్చిన వెంటనే పూర్తి వివరాలు వస్తాయని చెప్పారు.

## కేంద్ర కార్యాలయానికి చేరిన తిరువూరు టిడిపి పోరు

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తపతినిధి:** తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ వ్యవహారశైలిపై తెలుగుదేశం అధిష్టానం తీవ్ర అసహనం ఉంది.తిరువూరు నియోజకవర్గంలో కొలికపూడి సొంత పార్టీలోనే తీవ్ర అసంతృప్తి ఉంది.ఈ క్రమంలో 48 గంటల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ రమేశ్‌రెడ్డిపై చర్యలు తీసుకోకపోతే తాను పార్టీకి రాజీనామా చేస్తానని కొలికపూడి అల్టిమేటం జారీ చేయడాన్ని అధినాయకత్వం తీవ్రంగా పరిగణించింది. గత 10 నెలలుగా తిరువూరులో చోటుచేసుకున్న ఘటనలు, క్షేత్రస్థాయి పరిస్థితులు, కొలికపూడి వ్యవహారశైలిపై నివేదిక ఇవ్వాల్సిందిగా మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, ఎంపీ కేశినేని శివనాథ్, పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త మంతెన సత్యనారాయణరాజుల్ని అధిష్ఠానం ఆదేశించింది.తిరువూరులో జరుగుతున్న వ్యవహారాలు, పార్టీ కార్యకర్తల అభిప్రాయాలు, కొలికపూడిపై వస్తున్న ఆరోపణలు, తరచూ వివాదాల్లో చిక్కుకుంటున్న ఆయన తీరుపై పార్టీ ఇప్పటికే వివిధ మార్గాల ద్వారా నివేదిక తీసుకున్నట్లు తెలుస్తోంది.

# తిరుమల సమాచారం

## వెంకన్న సన్నిధిలో నేడే 'విశ్వావసు' ఉగాది వేడుకలు - విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు




**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగునూతన సంవత్సరం "విశ్వావసునామ" ఉగాది పర్వదినం వేడుకలు తిరుమల ఆలయంలో ఘనంగా జరగనున్నాయి. ఆదివారం ఉగాది ఆస్థానం శాస్త్రోక్తంగా ఆలయ అర్చకుల నిర్వహించనున్నారు. శీనివాసుడు కొలువైన ఆనందనిలయంలోపల బంగారు వాకిలిలో నేటి తెల్లవారుజామున 3గంటలకు సుప్రభాతం అనంతరం ఆలయ శుద్ధి చేస్తారు. ఉదయం 6గంటలకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారికి ,విశ్వక్సేనుల వారికి విశేష సమర్పణ జరుగుతుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు విమానప్రా కారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత వెంకన్న మూలవిరాట్టుకు ,ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపజేస్తారు. ఆ తరువాత పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలివద్ద ఆగమపండితులు, అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. నేడు ఆలయంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం టిటిడి రద్దు చేసింది. ఉగాది పర్వదినం పురస్కరించుకుని నేటి ఉదయం విఐపి బ్రేక్ దర్శనాలు టిటిడి రద్దు చేసింది.

దర్శనాలకు సంబంధించి సిఫార్సు లేఖలు స్వీకరించలేదు. కేవలం ప్రోటోకాల్ పరిధిలోని విఐపిలను మాత్రమే అనుతిస్తారు. దేవలోకంలో వైకుంఠాన్ని తలపించేలా కలియుగక్షేత్రం తిరుమలను టిటిడి అధికారులు అద్భుతంగా ఫల,పుష్ప అలం కరణలు, విద్యుద్దీపకాంతులతో ఆలయాన్ని చక్కగా తీర్చిదిద్దారు. అన్నిటికంటే మించి తిరుమల ఆలయం ఎదురుగా శ్రీరామచంద్ర మూర్తిని, గజరాజులు, గోమాత వంటి పుష్పాలతో అద్భుతంగా అలంకరిం చారు. ఆలయంలోపల, వెలుపల సువాసనల పుష్పాలతో బంగారువాకిలి, ఆనందనిలయం, వెండివాకిలి, ధ్వజస్తంభం, బలిపీఠం, మహద్వారం ,గోపురం ప్రాంతాలను ఆధ్యా త్మిక అనుభూతి కలిగించేలా తీర్చిదిద్దారు.

## స్వామివారి అనుగ్రహంతో శుభాలు కలగాలి



**తిరుమల,మార్చి 29ప్రభాత వార ప్రతినిధి:** కలియుగప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని శాసనమండలి చైర్మన్ మోషన్‌రాజు ఆకాంక్షించారు. శనివారం ఉదయం ఆయన విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో సినీనటి ఈషారెబ్బ



**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటి ఈసారెబ్బ,సినీ దర్శకుడు తరుణ్‌భాస్కర్ శనివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.తెలుగు నూతన సంవత్సరంలో అంతా శుభాలు కలగలని వేడుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయం వద్దకు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన ఆమెను చూడటానికి అభిమానులు ఉత్సాహం చూపారు.

## వేదాంత గురుకుల మహావిద్యాలయంలో వేదవిద్యకు దరఖాస్తులు

**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** శృంగేరి శారదాపీఠం ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాలోని మాదిపాడు గ్రామంలో వేదవేదాంత గురుకుల మహావిద్యాలయంలో వేదవిద్యనభ్యసించడానికి ఆసక్తి గల వారినుండి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు ధర్మాధికారి ఆచార్య డివిఆర్ శేషాద్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల్లోని తెలుగు విద్యార్థులకు ఇది ఓ సువర్ణ అవకాశమన్నారు. శనివారం తిరుపతిలో మీడియాప్రతినిధుల సమావేశంలో శేషాద్రి మాట్లాడారు. మహావిద్యాలయంలో వేద విద్యకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, వేదవిద్యఅభ్యసించదలచిన విద్యార్థులు 9963057025నంబర్‌కు వాట్సాప్ సందేశం పంపి మరింత సమాచారం పొందవచ్చని తెలిపారు. దరఖాస్తులను కూడా ఈ వాట్సాప్ ద్వారా విద్యార్థులు నమోదు చేసుకోవచ్చ న్నారు. వివిధ శాఖల బోధన అవదుబాటులో ఉంటుందని, పరిశోధన కీలకంగా కొన సాగుతుందన్నారు. కృష్ణ యజుర్వేదం-తైత్తిరీయంశాఖ, శుక్లయజుర్వేదం-కాణ్వశాఖ, రుగ్వేదం-పాకలశాఖ వంటి వేదాలకు సంబంధించిన పూర్తిస్థాయి విద్య అందు బాటులో ఉంటుందన్నారు. ఏడాదికి ఇద్దరు ఘనాపాఠీలు, ముగ్గురు క్రమపాఠులు ఉత్తీర్ణు లవుతారని తెలిపారు. వేదవిద్యవికాసానికి 1993లో శృంగేరి శారదపీఠం ఆశీస్సులతో స్థాపించబడిందన్నారు. ఈ గురుకుల మహా విద్యాలయం వేదజ్ఞానం, సనాతనధర్మ పరిరక్షణ, అభ్యసన లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు.గిరిజన విద్యార్థులకు ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేయనున్నామని ఆచార్య శేషాద్రి తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు హరితవనం, వేదవిద్యార్థులకు ప్రత్యేక వసతులు మహా విద్యాలయంలో కల్పించబడు తాయన్నారు. 2035 నాటికి ప్రపంచస్థాయి విద్యాసంస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా శృంగేరి జగద్గురువు సంకల్పిం చారన్నారు. నిజాయితీ, జవాబుదా రీతనం, కరుణ,పర్యావరణ పరిరక్షణ విలువలను పాటిస్తూ వేదవిద్యను ప్రచారం చేయడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

## గ్రీన్ ఎనర్జీ కారిడార్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహాయం అవసరం

### - విద్యుత్ శాఖ మంత్రుల సమావేశంలో కేంద్రాన్ని కోరిన మంత్రి గొట్టిపాటి



కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ అధ్యక్షతన వివిధ రాష్ట్రాలకు చెందిన ఇంధన శాఖ మంత్రులు సమావేశంలో మంత్రి

**విజయవాడ,మార్చి29.ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే గ్రీన్ ఎనర్జీ కారిడార్ కు కేంద్రం సహాయం చేయాలని కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ కు మంత్రి గొట్టిపాటి రవికుమార్ విజ్ఞప్తి చేశారు. ఇంధన శాఖ కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ అధ్యక్షతన వివిధ రాష్ట్రాలకు చెందిన ఇంధన శాఖ మంత్రులు లక్నోలో శనివారం సమావేశం అయ్యారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో డిస్కంలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి., డిస్కంలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం తీసుకుంటున్న చర్యల్ని కేంద్ర సహాయ మంత్రికి వివరించారు. గడిచిన ఐదేళ్లలో ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ రంగం సర్వనాశనం అయ్యిందని గొట్టిపాటి కేంద్రానికి వివరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ.50,000 కోట్ల అప్పుల భారం డిస్కంలపై పడినట్లు తెలిపారు. జగన్ ప్రభుత్వంలో డిస్కంలకు రావాల్సిన సబ్సిడీలను కూడా సకాలంలో చెల్లించలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 11,352 కోట్లు డిస్కంలకు చెల్లించి వాటికి పునర్జీవం పోసినట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. అంతే కాకుండా ఈ ఏడాది ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కూడా రూ.13,000 కోట్లకు పైగా విద్యుత్ రంగానికి కేటాయించామని తెలిపారు. డిస్కంలను అప్పుల ఊబిలో నుంచి బయట పడేసేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు.రాయలసీమ జిల్లాల్లో ఏర్పాట వుతున్న పునరుత్పాదక ఇంధన యూనిట్లలో ఉత్పత్తి అయిన విద్యుత్ ను ఉత్తరాంధ్ర వరకు వాడుకునేలా సరఫరా చేసేందుకు.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు, బ్యాటరీ స్టోరేజ్ విద్యుత్ ప్రాజెక్ట్ లకూ ఆర్థిక సహాయం చేయాలని కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ ను ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి కోరారు. అదే విధంగా ఇంటర్ స్టేట్ ట్రాన్స్ మిషన్ ఛార్జీలను తగ్గించాలన్నారు. ।ళీగివి ఛార్జీల తగ్గింపుతో ట్రాన్స్ కో బలోపేతం అవుతుందని తద్వారా రాష్ట్ర ఇంధన రంగానికి పునర్వైభవం వస్తుందని గొట్టిపాటి తెలిపారు.

## హైటెక్ సిటీ, ఎయిర్ పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణాలు విజనరీ లీడర్ బాబు చలువే

### టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యురాలు, హోంమంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ, మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీకి బలం, బలగం కార్యకర్తలేనని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు, హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. అవమానాలు, సంక్షోభాలెన్నొచ్చినా పసుపుజెండా రెపరెపలా డుతూనే ఉంటుందని ఆమె స్పష్టవ చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో 43వ టీడీపీ ఆవిర్భావ వేడుకలకు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు అనిత హాజరయ్యారు. అనంతరం ఆమె ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రజలకు 2047 నాటికి ఏం కావాలి.. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రాభివృద్ధి ఎలా జరగాలి అని ప్రణాళికలు వేసుకుంటూ ప్రతి ఒక్కరి భవిష్యత్ మార్చే దిశగా శ్రద్ధగా రాసుకుంటున్నవ్యక్తి చంద్రబాబు అన్నారు. మనకు ఏం కావాలో ఆలోచిస్తూ ఏజ్ ఈజ్ జస్ట్ ఏ నంబర్ అంటూ నడిపిస్తున్న నాయకుడు చంద్రబాబు అని చెప్పారు. "నేను కమ్యూనిస్టునో.. సోషలిస్టునో.. క్యాపిటలిస్టునో కాను.. ప్రజల మేలు కోరే హ్యూమనిస్టును" అని ఆనాడు ఎన్టీఆర్ చెబితే..ఆ మాటలను తూచా తప్పకుండా పాటిస్తూ.. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న చంద్రబాబు తనకి తండ్రి సమానులన్నారు. అమెరికాలోని ఇల్లినాయిస్ గవర్నర్ జిమ్ ఎడ్గార్ చంద్రబాబు దార్శనికతకు నిదర్శనంగా "నాయుడు డే"ని ప్రకటించిన విషయాన్ని హోంమంత్రి గుర్తుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ 2020 అన్నప్పుడు నవ్వారు.. ఇప్పుడు ఫలాలను కళ్లారా చూస్తున్నారన్నారు. హైటెక్ సిటీ,ఎయిర్ పోర్ట్,ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణాలు సహా హైదరాబాద్ అభివృద్ధి విజనరీ లీడర్ బాబు చలువేనన్నారు. పేదరిక నిర్మూలన , తలసరి ఆదాయం పెంపు లక్ష్యంగా పీ4 విధానాన్ని ఉగాది సందర్భంగా ప్రారంభించబోతున్నారని హోంమంత్రి పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 కు అమరావతి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలవడం ఖాయమని తెలిపారు. తరాలు మారినా చరిత్రలో అమరావతి పేరు వినగానే చంద్రబాబే గుర్తొచ్చేలా అభివృద్ధి చేసి చూపుతారన్నారు. 2020 విజన్ గురించి మాట్లాడుకునే సమయానికి తానొక సాధారణ స్టూడెంట్ అని.. ఆ కల తీరే సమయానికి మహిళా అధ్యక్షురాలిగా చంద్రబాబు పక్కన కూర్చునే స్థాయికి ఎదిగానన్నారు.

# అంబరాన్నంటిన తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మాచర్ల, మార్చి 29 ప్రభాతవార్త:** మాచర్ల నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం అంబరాన్నంటాయి. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు వాడవాడలా పార్టీ జెండాను ఎగురవేసి, నాయకులు కార్యకర్తలు అభిమానాన్ని చాటుకున్నారు. పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ పునాదులను పటిష్టం చేయడానికి ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. మాచర్ల పట్టణంలోని 1, 2, 4, 6, 7, 13, 14, 17, 18, 22, 23, 31 వార్డుల్లో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. 13వ వార్డులో జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని సువర్ణాక్షరాలతో లిఖించేందుకు అన్న ఎన్టీఆర్ వేసిన బీజమే నేడు కోట్లాది మంది గుండెల్లో తెదేపా చెరగని ముద్ర వేసుకుందని ఉద్ఘాటించారు. కూడు, గుడ్డ, నీడ నినాదంతో దేశంలోనే తొలిసారిగా పక్కా ప్రభుత్వ గృహాలను పేదలకు అందించిందని గుర్తు చేశారు. 50 రూపాయలకే ఏడాదిపాటు ఉచిత విద్యుత్తు ఇచ్చి రైతులను ఆదుకున్నారన్నారు. పటేల్, పట్వారీ, కరణం, మునసబు వ్యవస్థలను రద్దుచేసి బానిస సంకెళ్ళ తెంచిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. భావితరాన్ని నిర్మించేది తెలుగుదేశం పార్టీ అయితే.. సర్వనాశనం చేసేది వైకాపా అని విమర్శించారు.



**అబద్దాలు సృష్టిస్తే తాట తీస్తాం!**

కూటమి ప్రభుత్వం హయాంలో మాచర్ల నియోజక వర్గం అభివృద్ధి పథంలో పయనిస్తూ ఉంటే, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి నిద్రపట్టడం లేదని ఎమ్మెల్యే జూలకంటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓడితే రాజకీయాల నుంచి తప్పుకుంటానన్న పిన్నెల్లి, సిగ్గులేకుండా నీచ రాజకీయాలకు తెర తీస్తున్నారని మండిపడ్డారు. ప్రతిదీ రాజకీయం చేసి, అలజడి సృష్టించాలని చూస్తున్నారని, పద్ధతి మార్చుకోకుంటే తాట తీస్తామని పిన్నెల్లిని ఉద్దేశించి చురకలు అంటించారు. ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు చూపి ప్రజలను తప్పుదోవ పట్టించేలా రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు. 2024 ఎన్నికల్లో ఓడితే సన్యాసం తీసుకుంటానన్న చేతగాని శపథం నేడు ఏమైందని ప్రశ్నించారు. 15 ఏళ్లపాటు మాచర్లకు ఎమ్మెల్యేగా ఉండి, ప్రజలకు గుక్కెడు నీరు అందించలేని దౌర్భాగ్యుడు పిన్నెల్లి అని, అటువంటి చేతగాని దద్దమ్మకు ఆ పార్టీలో జిల్లా అధ్యక్ష పదవా? అంటూ ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో అమృత్, జలజీవన్ మిషన్ పథకాల ద్వారా రానున్న ఏడాదిలో రూ.100 కోట్లతో మాచర్ల పట్టణానికి రూ.1100 రూరల్ ఏరియాకు తాగునీరు అందించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆయన చెప్పారు. అలాగే వరికపూడిసెల మొదటి ఫేజ్‌ఖ నిర్మాణానికి సంబంధించి రూ.1200 కోట్లు మంజూరు కానున్నాయని, మాచర్ల నియోజకవర్గ రైతాంగానికి సాగునీటి ఎద్దడి నుంచి పూర్తి విముక్తి కల్పించేందుకు కృషి చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెలేట్య వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన బాపట్లజిల్లా ఎస్పీ



**బాపట్ల, మార్చి29,ప్రభాతవార్త:** జిల్లా ప్రజలకు, మీడియా మిత్రులకు, పోలీస్ సిబ్బందికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలను బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. శనివారం స్థానిక జిల్లా ప్రధాన పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉగాది పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. హిందూ చంద్రమాన క్యాలెండర్ ప్రకారం తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగతోనే ఆరంభం అవుతుందన్నారు. ఉగాది పేరులోనే ఏడాది ప్రారంభమనే అర్థం ఉందని తెలిపారు. తీపి, పులుపు, చేదు, వగరు, ఉప్పు, కారం వంటి షడ్రుచుల మేళవింపుతో కలగలసిన ఉగాది పచ్చడి లాగే పోలీసు ఉద్యోగి జీవితంలో కూడా పని ఒత్తిడి, కుటుంబ సమస్యలు, ఆరోగ్య సమస్యలు, ఉద్యోగ సమస్యలు ఉంటాయని వాటిని ధైర్యంగా సమయస్ఫూర్తితో అధిగమించినప్పుడే ఆనందాలు, సుఖ సంతోషాలు దరిచేరుతాయన్నారు. ఈ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో మధురానుభూతులు నింపుతూ సుఖసంతోషాలు తీసుకురావాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

## మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్‌గా యర్రగుంట్ల భాగ్యారావు

-విద్యార్థి దశనుంచి చురుగ్గా రాజకీయాల్లో -టీడీపీ అభివృద్ధికి విశేషమైన కృషి -సేవకు తగిన ప్రతిఫలం

**మంగళగిరి, మార్చి 29,ప్రభాతవార్త :** మంగళగిరి వ్యవసాయ మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్‌గా యర్రగుంట్ల భాగ్యారావు నియమితులయ్యారు.ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆయన విద్యార్థి దశనుంచి రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ వస్తున్నారు.ఎస్సీ సెల్ గుంటూరు జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేశారు.తెలుగు యువత మంగళగిరి మండల అధికార ప్రతినిధిగా,తెలుగుదేశం పార్టీ మండల అధికార ప్రతినిధిగా పనిచేశారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో 2002నుంచి 2004వరకు టీఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించారు.ప్రస్తుతం మంగళగిరి నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. బూత్ కన్వీనర్‌గా సేవలందిస్తున్నారు.ఎం.ఎ,బిఈడి చేశారు.ఉద్యోగాన్ని సైతం కాదనుకుని పార్టీ పటిష్టతే లక్ష్యంగా పనిచేస్తూ క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా గుర్తింపు పొందారు.సేవలకు ప్రతిఫలంగా పార్టీ అధిష్టానం మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పదవిని కేటాయించింది.ఈ సందర్భంగా యర్రగుంట్ల భాగ్యారావు మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల



అభ్యున్నతే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు అన్ని రంగాల్లో దళితులకు పెద్దపీట వేస్తున్నారన్నారు.ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన తనకు మంగళగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవిని కేటాయించి గుర్తింపు ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు సహకరించిన స్థానిక నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.లోకేష్ వలన తన కల సాకారం ఆయిందన్నారు.తనపై ఉంచిన నమ్మకానికి తగినట్లుగా సమర్థవంతంగా మార్కెట్ యార్డు వైస్ చైర్మన్‌గా రైతులకు సేవలందిస్తానని స్పష్టం చేశారు.

## పల్నాడు జూనియర్ కాలేజీలో ముందస్తు ఉగాది వేడుకలు



**మాచర్ల టౌన్, మార్చి 29 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని పల్నాడు జూనియర్ కళాశాలలో ముందస్తు ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తెలుగు సంవత్సరాది విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థినీ విద్యార్థులకు ఉగాది పచ్చడి పంచిపెట్టారు. మామిడి తోరణాలతో, ఆహ్లాదకర వాతావరణంలో, సంప్రదాయ నృత్యాలతో అలరిస్తూ ఉగాదికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పఠాన్ నాగూర్‌వలి మాట్లాడుతూ జీవితంలో సుఖ సంతోషాలతో, అన్ని రకాలైన అనుభవాలతో మంచీ చెడులను గ్రహిస్తూ, అత్యున్నత విద్యాభ్యాసాలతో కీర్తి ప్రతిష్టలు పొందుతూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులనుద్ధేంచి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శివభాస్కర్, అధ్యాపకులు రబ్బాని, కాశి, కళాశాల చైర్మన్ మారేపల్లి లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు వెంకటనారాయణ, ఆంజనేయశాస్త్రి, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఇంట్లో పనిచేస్తూ మున్సిపాలిటీ జీతాలు ఎలా తీసుకుంటారు : ఎమ్మెల్యే జూలకంటి



మాచర్ల, మార్చి 29 ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇంట్లో పనిచేస్తూ మున్సిపాలిటీ నుంచి జీతాలు ఇవ్వాలంటే ఎలా కుదురుతుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలో ఆయన పర్యటించారు. మున్సిపల్ వాటర్ సప్లయి పంప్‌హౌస్‌ను సందర్శించారు. మున్సిపాలిటీలో అవుట్‌సోర్సింగ్ కింద పారిశుద్ధ్య కార్మికులుగా ఉన్న నలుగురిని అధికారులు తొలగించారు. వారు యూనియన్ నాయకులతో కలిసి మున్సిపాలిటీకి వచ్చిన ఎమ్మెల్యే జూలకంటికి వినతిపత్రం అందజేశారు. విధుల్లోకి తిరిగి తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన జూలకంటి మీరు మాజీ ఎమ్మెల్యే ఇంట్లో పనిచేస్తూ, మునిసిపాలిటీ జీతాలు కావాలంటే ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వ ఖజానాకు గండిపడే పనులు నేను చేయనని ఖరాకండిగా తేల్చి చెప్పారు. ఈ క్రమంలో యూనియన్ సభ్యులు ఎమ్మెల్యేకు నచ్చజెప్పడానికి యత్నించగా... ఇలాంటి కార్మికులను కాపాడేందుకేనా మీ యూనియన్లు పనిచేస్తున్నాయని ప్రశ్నించారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు ఉగాది వేడుకలు



**మాచర్ల టౌన్, మార్చి 29 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ హనుమంతరావు, డైరెక్టర్ డా॥ సదాశివరాజు మాట్లాడుతూ షడ్రుచుల సమ్మేళనం ఉగాది అని, తీపి, చేదు కలిసిందే జీవితం. కష్టం, సుఖం తెలిసిందే జీవితం. జీవితంలో ఆనందోత్సవాలను నింపుతూ, మన సంస్కృతి సంప్రదాయాలను గుర్తు చేస్తూ వచ్చిన ఉగాది పండగ అందరి జీవితాల్లో ఎనలేని ఆనందం, ఐశ్వర్యం తీసుకురావాలని విశ్వావసు నామ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఉగాది పచ్చడి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి పునఃనిర్మాణానికై పుట్టిన పార్టీ టీడీపీ: ఎమ్మెల్యే జూలకంటి

**వెల్దుర్తి, మార్చి 29 ప్రభాతవార్త:** తెలుగుజాతి పునఃనిర్మాణం, బడుగు బలహీన, అణగారిన వర్గాల సాధికారితే లక్ష్యంగా పుట్టుకొచ్చిన పార్టీ



తెలుగుదేశం పార్టీ అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. వెల్దుర్తి మండల కేంద్రం బస్టాండ్ సెంటర్లో తెదేపా 43వ ఆవిర్భావ దినోత్స వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవం నినాదంతో ఆనాడు స్వర్గీయ అన్న ఎన్టీఆర్ వేసిన బీజం నేడు దేశ రాజకీయ ముఖచిత్రంలో తెదేపా తనదైన ముద్ర వేసుకుందని చెప్పారు. ఆతర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పార్టీ ఎంతో పటిష్టమైన పునాదులు వేసుకుందని కార్యకర్తలను ప్రజాప్రతినిధులుగా తీర్చే ఘనత తెదేపాకు దక్కుతుందని వివరించారు. పార్టీలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన అధినేత చంద్రబాబు కార్యకర్తల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని గుర్తు చేశారు. యువతను అన్ని రంగాల్లో నైపుణ్యం దిశగా అడుగులు వేయిస్తూ తండ్రి బాటలో తనయుడు అన్నట్లు మంత్రి లోకేష్ అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పలపాడులో ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవం



**వెల్దుర్తి, మార్చి 29 ప్రభాతవార్త:** తెలుగు జాతి ఆత్మగౌరవం, తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వెల్దుర్తి మండలం ఉప్పలపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నర్రా గురవారెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విజయపురిసౌత్‌లో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**విజయపురిసౌత్, మార్చి 29 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయపురిసౌత్‌లో ఘనంగా నిర్వహించారు. మాచర్ల మండల తెదేపా అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వీరాస్వామి మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. అనంతరం పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికి తెదేపా అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు, ఆడెపు కోటయ్య, డా॥ ఎన్.బసివిరెడ్డి, బొబ్బిలి చంద్రశేఖర్, డీలర్ వెంకటేశ్వర్లు, కట్టా రాజు, సీహెచ్ అప్పలరాజు, ఖాసిం, మంగమ్మ, మస్తాన్, రాంచంద్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూళన ప్రతి ఒక్కరి బాధ్యత

-కార్డ్స్ సంస్థ వ్యవస్థాపకురాలు స్వర్ణలతాదేవి

**పిడుగురాళ్ల, మార్చి 29 ప్రభాతవార్త:** బాల్య వివాహాల నిర్మూళన ప్రతి ఒక్కరి బాధ్యతని, వెట్టి చాకిరి 1975లో నిషేదించినప్పటికీ ఇంకా కొనసాగుతోందని కార్డ్స్ సంస్థ వ్యవస్థాపకురాలు స్వర్ణలతాదేవి అన్నారు. పట్టణంలోని లెనిన్ నగర్‌లో గల కార్డ్స్ స్కూల్‌లో కార్డ్స్ సంస్థ డిప్యూటి డైరెక్టర్ తాళ్లూరి అమరనాథ్ అధ్యక్షతన నిర్వహించిన వెట్టి చాకిరి, బాలకార్మిక, బాల్య వివాహాల నిర్మూళన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. సీనియర్ న్యాయవాది రూత్ బనియన్



మాట్లాడుతూ చదువు లేకపోవడం, ధనం లేకపోవడం వల్ల బాలకార్మికులుగా తయారవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ డివిజన్ అధ్యక్షుడు తాళ్లూరి శౌరిబాబు, అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షుడు దేగల అబ్రహం, చిలకా కోటేశ్వరరావు, యాకోబు, డాక్టర్ మేరి, డిప్యూటి డైరెక్టర్ అనిత్, హెచ్ఎం లత తదితరులు పాల్గొన్నారు.

## బోధి పాఠశాలలో ఉగాది, రంజాన్ వేడుకలు

**పిడుగురాళ్ల, మార్చి 29 ప్రభాతవార్త:** మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలోని బోధి పాఠశాలలో శనివారం ఉగాది, రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ మతాలకు చెందిన విద్యార్థులు, పాధ్యాయులు, సిబ్బంది కలిసి కులమతాలకు అతీతంగా ఈ వేడుకలను నిర్వహించడం విశేషం. ఉగాధి ప్రత్యేకతగా షడ్రుచుల పచ్చడిని అందరికీ అందించగా, రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షల ప్రాముఖ్యత, సహనశీలత, దయాబావం వంటి విలువలను విద్యార్థులకు వివరించారు.





సాంస్కృతిక కార్యక్రమాల్లో నృత్యాలు, పాటలు, నాటకాలు ప్రదర్శించి సంబరాలను మరింత రంగరించారు. విద్యార్థులు పరస్పరం అర్థం చేసుకోవడం, మత సామరస్య భావనను పెంపొందించడంలో ఈ వేడుకలు కీలకపాత్ర పోషిస్తాయని కరస్పాండెంట్ సునీతారెడ్డి అన్నారు. బోధి పాఠశాల సంస్కృతులు, మతాల మధ్య మైత్రి సంబదాలను ప్రోత్సహిస్తూ ఆదర్శంగా నిలుస్తుందని పాఠశాల చైర్మన్ భాస్కర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కళ్యాణ్‌రామ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పిడుగురాళ్ల, మార్చి 29 ప్రభాతవార్త:** పట్టణంలో టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పిల్లుట్ల రోడ్డులోని షాధీఖానా ఎదురుగా ఉన్న టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహానికి గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఐల్యాండ్ సెంటర్‌లో టీడీపీ జెండాను ఆవిష్కరించి పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**బడుగు, బలహీన వర్గాల పార్టీ టీడీపీ : ఎమ్మెల్యే యరపతినేని**

బడుగు, బలహీన వర్గాల పార్టీ టీడీపీ అని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యున్నతి ధ్యేయంగా ఏర్పాటు చేసిన పార్టీ టీడీపీ అని గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని ఐల్యాండ్ సెంటర్లో టీడీపీ జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. అన్న నందమూరి తారక రామారావు బలహీన వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా టీడీపీ పార్టీ స్థాపించి రాజకీయంగా అన్ని వర్గాలు ఎదగాలన్న ఉద్దేశ్యంతో పార్టీలో బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పించి ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి



చంద్రబాబునాయుడు రాష్ట్రంను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, పట్టణ అధ్యక్షుడు పాండురంగ శ్రీనివాసరావు, వాణిజ్య విభాగ రాష్ట్ర కార్యదర్శి కనిగిరి శ్రీనివాసరావు, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తురకా వీరాస్వామి, మండల అధ్యక్షుడు గండికోట వెంకటేశ్వరరావు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీ, సీనియ్ నేత షేక్ బాబావలి, డాక్టర్ ఉన్న నాగమల్లేశ్వరరావు, వడ్డవల్లి సర్వేశ్వరరావు, సాంబశివరావు, ఉన్నం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**నూతన సంవత్సరాధి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యరపతినేని**

గురజాల నియోజకవర్గ ప్రజలకు విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో అన్ని వర్గాల ప్రజల బాగుండాలని భగవంతుడ్ని కోరుకుంటున్నట్లు చెప్పారు. విశ్వావసు నామ సంవత్సరం సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు శాంతి, శ్రేస్సు, సామరస్యం, సంతోషాన్ని కలిగించాలని, ఉగాది పచ్చడి జీవితంలోని ఆరు వైవిధ్యమైన అభిరుచులు తీపి, చేతు, కారం, ఉప్పు, పులుపు, వగర వంటి అభిరుచులతోపాటు ఆనందం, బాధ, కోపం, ఉత్సాహం, నేర్పుగా ఉండడం, కొత్త సవాళ్లను ఎదుర్కొనడం వంటి బావోద్వేగాలను సూచిస్తుందన్నారు. నూతన సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురిసి వ్యవసాయం వృద్ధి చెంది రైతులతోపాటు అన్ని వృత్తుల ప్రజలు ఆనందంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఉగాది పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే యరపతినేని చెప్పారు.

**మున్సిపాలిటి అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి:ఎమ్మెల్యే యరపతినేని**

పిడుగురాళ్ల మున్సిపాలిటీలో అభివృద్ధికి అందరూ సూచనలు, సలహాలు అందించాలని గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చా పిడుగురాళ్ల మున్సిపాలిటీకి మొదటిసారి వచ్చిన గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావుకు మున్సిపల్ అధికారులు, కౌన్సిల్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ పిడుగురాళ్ల మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. పట్టణంలోని 33వ వార్డులో రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీరు అందేలా చూడాల్సిన బాధ్యత కౌన్సిలర్‌పై ఉందని, డ్రెయిన్స్, సీసీ రోడ్లను ఏర్పాటు చేసేందుకు కూడా నిధుల్లో ఎలాంటి ఇబ్బంది లేదని అన్నారు. త్వరలో చెరువులో 10 ఎకరాల స్థలంలో రూ. 10 కోట్లతో పార్కును, వాకింగ్ ట్రాక్‌ను, దాని చుట్టూ స్ట్రీట్ లైట్లను, వాటర్ పౌంటెన్లన ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జానపాడు రోడ్డు పిల్లుట్ల రోడ్డు గుంటూరు రోడ్డును కూడా ఆధునీకరిస్తున్నట్లు చతెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన బిల్డింగ్ పూర్తి చేసేందుకు రూ. 89 లక్షలు నిధులు మంజూరు చేశామని, పూర్తి చేసి ప్రజలకు అంకితమిస్తామని, లైన్ సిటీని గ్రీన్‌సిటీగా తీర్చిదిద్ది పిడుగురాళ్ల పట్టణాన్ని సుందరవనంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలని ఎమ్మెల్యే యరపతినేని కోరారు.



## కెఎల్‌యులో ఘనంగా ముగిసిన జాతీయస్థాయి ఈత పోటీలు



**తాడేపల్లి, మార్చి 29,ప్రభాతవార్త :** కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో జాతీయస్థాయి ఈత పోటీలు శనివారం ఘనంగా ముగిసాయి.అంతరాజతీయ ఈత కారిణి గోలి శ్యామల ముఖ్యఅతిథిగా, గౌరవాతిథిగా మాదల భతర్‌కుమార్ హాజరై ఈత పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లక్ష్యం వైపు గురి పెట్టుకొని సాధించాలని ఈతగాళ్ళకు సూచించారు. కెఎల్ వర్సిటీ విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌చార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రకాల ఇంజనీరింగ్ కళాశాలలు,ఆయా విశ్వవిద్యాలయాల నుండి ఈతగాళ్ళు పెద్దసంఖ్యలో పాల్గొనడం సంతోషకరమన్నారు.జాతీయ స్థాయి ఈత పోటీలకు కెఎల్ యూనివర్సిటీ వేదిక కావడం హర్షణీయమన్నారు.100మీటర్ల ఫ్రీస్టైల్ పురుషుల విభాగంలో ఎంవిహెచ్ ఎస్ఎస్ నుంచి జి.సంపత్‌కుమార్ యాదవ్ ప్రథమ, కెఎల్ హైదరాబాదు నుంచి సాయి నిహార్ ద్వితీయ,ఎస్ఆర్ఎం యూనివర్సిటీ నుంచి శరణ్ కె.తృతీయ స్థానాల్లో నిలిచారు.బ్యాక్ స్ట్రోక్ 100మీటర్ల పురుషుల విభాగంలో కెఎల్ హైదరాబాద్ నుండి సాయి నిహార్ ప్రథమస్థానంలో నిలిచారు.సీతాకోకచిలుక 100మీటర్ల పురుషుల విభాగంలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ నుంచి కె.శరణ్ ప్రథమ స్థానంలో నిలిచారు.

## మండలంలో, పట్టణంలో ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చిలకలూరిపేట, మార్చి29,ప్రభాతవార్త:** పట్టణంలో, మండలంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని వేలూరు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహనికి స్థానిక టిడిపి నాయకులు కట్టా వేణు, స్థానిక పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమలో




మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని మానుకొండ వారిపాలెం గ్రామంలో 11వ వార్డు టిడిపి అధ్యక్షుడు కల్లి వీరారెడ్డి ఆధర్వంలో ఎన్టీఆర్ విగ్రహనికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి జెండాను నాయకులు ఆవిష్కరించారు. అదేవిధంగా మండల పరిధిలోని ఈవూరివారి పాలెం, గొట్టిపాడు, మిట్టపాలెం, నాగభైరువారి పాలెం, గోరంట్లవారిపాలెం, పసుమర్రు, మురికిపూడి, బొప్పూడి, రామచంద్రాపురం, రాజాపేట, మద్దిరాల, పోతవరం, కావూరు, లింగంగుంట్ల, యడవల్లి గ్రామాలలోని ఎన్టీఆర్ విగ్రహలకు ఆయా గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా పార్టీ పతాకాలను ఆవిష్కరించారు. పట్టణంలోని 21వ వార్డులో కౌన్సిలర్ లక్ష్మీ తిరుమల ఆధ్వర్యంలో నాయకులు



ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాచుమల్లు సూర్యారావు, కనమర్లపూడి రమేష్,మద్ది శంకరరావు, మల్లిఖార్జునరావు తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మెయిన్‌రోడ్‌లోని మమ్మిడాడి డ్రెసెస్ వద్ద ఉచిత మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ అధ్యక్షుడు కొత్తమాసు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఆరెకట్ల కోటేశ్వరరావు, కోశాధికారి కొప్పురావూరి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని 27వ వార్డు పరిధిలో ఉన్న గుండయ్య తోటలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహనికి ఆ వార్డు నాయకులు బుజ్జిమేస్త్రి ఆధ్వర్యంలో వార్డు మాజీ కౌన్సిలర్లు షేక్ నజీరున్నీసా బేగం, నల్లమోతు వెంకాయమమ్మ, వార్డు పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## హైందవ ధర్మం గురించి జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది : జనసేన రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ



**చిలకలూరిపేటటౌన్, మార్చి29,ప్రభాతవార్త:** హైందవ ధర్మం గురించి వైసిపి అధినేత జగన్ మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. శనివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో కాశినాయన అన్నసత్రం కూల్చివేతపై మంత్రి లోకేష్ గతంలోనే స్పందించారని, అన్నదాన సత్రాన్ని కూల్చడం బాధాకరమని, కట్టడాలను కూల్చిన స్థానంలో తన స్వంత ఖర్చులతో తిరిగి నిర్మాణాలను చేయిస్తానని తెలిపారన్నారు. అత్యుత్సాహం ప్రదర్శించిన అటవీశాఖ అధికారులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించిన సంగతి ఈ సందర్భంగా బాలాజీ గుర్తుచేశారు. ఇది జరిగిన రెండు వారాలకు జగన్ నిద్రలేచి తన గత పాలనలో జరిగిన తప్పులు మరచి సియం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌పై విమర్శలకు దిగటం, తానే హైందవ ధర్మాన్ని కాపాడానని చెపుతూ తన ఉనికిని కాపాడుకోవటానికి ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్లో పార్టీ ప్రతిష్ట దిగజారి, రోజుకొకరు చొప్పున పార్టీని వీడుతుంటే హిందూ ధర్మం అంటూ కొత్త డ్రామాకు తెరతీస్తున్నారని వెల్లడిం చారు. వైసిపి ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై దాడులు జరిగాయని, పలు ఆలయాలు ధ్వంసం అయ్యాయని, దేవాలయాలు వ్యాపార కేంద్రాలుగా మార్చివేశారని, వైసిపి అధినేత జగన్ హింధూధర్మద్రోహిగా చరిత్రలో నిలిచిపోయారని బాలాజీ గుర్తుచేశారు. ఆయన పాలనలో అంతర్వేది రథం దగ్ధం, రామతీర్థంలో శ్రీరాముడి విగ్రహం తల నరికి పడవేసిన ఘటన, పిఠాపురంలోని 17 దేవాలయాలలో ఒకే రోజు దాడులు జరిగాయని అన్నారు. 150 దేవాలయాల వరకు కూల్చబడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిటిడి లాంటి ధార్మిక క్షేత్రాలను వ్యాపార క్షేత్రాలుగా మార్చి భ్రష్టు పట్టించారని దుయ్యబట్టారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసారని, తిరుమల కొండపై అన్యమత ప్రచారం కొనసాగిందని, మంత్రులు, ఎమ్మెల్యేలు తిరుమలలో పార్టీ జెండాలతో వెళ్లి రాజకీయాలు మాట్లాడి తిరుమల ప్రతిష్టను దిగజార్చరని ఆరోపించారు. హందు సమాజం జగన్‌ను క్షమించే పరిస్దితులలో లేదని ఆయన పేర్కొన్నారు. పార్టీ ఉనికిని కాపాడుకునేందుకు జగన్ చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.

30-3pg10.qxd:30-3pg10.qxd 01/01/01 7:42 AM Page 1






# టెన్నిస్ మాస్టర్స్ టోర్నీలో సెమీస్‌కు జోకోవిచ్

**న్యూఢిల్లీ:** సెర్బియా టెన్నిస్ స్టార్ నొవాక్ జోకోవిచ్ సెమీస్‌కు చేరాడు. ఇదే సమయంలో అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. మయామి ఓపెన్ ఏటీపీ-1000 మాస్టర్స్ టోర్నీలో సెమీస్‌కు చేరిన పెద్ద యస్కుడిగా జోకోవిచ్ నిలిచాడు. గతంలో ఈ రికార్డు స్విట్జర్లాండ్‌కు చెందిన రోజర్ ఫెదరర్ పేరిట ఉంది. 37 ఏళ్ల జోకోవిచ్ ఫ్లోరిడాలో జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో 6-3, 7-6 (7/4)తో అమెరికాకు చెందిన సెబాస్టియన్ కోర్డాపై విజయం సాధించాడు. 1 గంట 24 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో నాలుగో సీడ్ జోకోవిచ్ 11 ఏఎస్‌లు కొట్టగా, కోర్డా ఏడు ఏస్‌లకు పరిమితమయ్యాడు. సెర్బియా వీరుడు రెండు బ్రేక్ పాయింట్లు కాచుకోవడంతో పాటు, ఒక దశలో వరుసగా 12 పాయింట్లు సాధించి ఆధిక్యం కనబర్చాడు. ఇప్పటికే ఆరుసార్లు మయామి ఓపెన్ టైటిల్ చేజిక్కించుకున్న జోకోవిచ్ ఏడోసారి ఛాంపియన్‌గా నిలిచేందుకు రెండడుగుల దూరంలో ఉన్నాడు. సీజన్ ఆరంభ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియా ఓపెన్ మధ్యలో గాయం కారణంగా తప్పుకున్న జోకోవిచ్ ఇటీవలే ఇండియన్ వెల్స్ టోర్నీ తొలి రౌండ్‌లో పరాజయం పాలయ్యాడు. గ్రాండ్‌స్లామ్ చాంపియన్ పీటర్ కోర్డా కుమారుడైన సెబాస్టియన్ కోర్డా రెండో సెట్ ఆరంభంలో 4-1తో ఆధిక్యంలో నిలిచినా, దాన్ని చివరి వరకూ కొనసాగించ లేకపోయాడు. మరోవైపు మహిళల సింగిల్స్‌లో ప్రపంచ నంబర్ వన్, బెనారస్‌కు చెందిన సబలెంక 6-2, 6-2తో ఇటలీకి చెందిన జాస్మిన్ పావోలినిపై గెలుపొందింది. తద్వారా తొలిసారి మయామి ఓపెన్ ఫైనల్లో అడుగుపెట్టింది.



## ఇండియన్ అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రీలో..
# గుర్విందర్‌కు పసిడి పతకం

న్యూఢిల్లీ: పంజాబ్ అథ్లెట్, 24 ఏళ్ల స్ప్రింటర్ గురిందర్వీర్ 100 మీటర్ల రేసులో కొత్త జాతీయ రికార్డును నెలకొల్పాడు. అంతే కాకుండా పసిడి పతకంతో మెరిశాడు. బెంగళూరులో జరిగిన ఇండియన్ గ్రాండ్ ప్రిక్స్ 1లో అతను నేషనల్ రికార్డు సాధించాడు. 100 మీటర్ల రేసును 10.20 సెకన్లలో పూర్తి చేసి పసిడి పతకంతో మెరిశాడు. 2023 అక్టోబర్లో మణికంఠ హోబ్లిధర్ నెలకొల్పిన 10.23 సెకన్ల నేషనల్ రికార్డును గురిందర్వీర్ సింగ్ బద్దలుకొట్టాడు. ఈ ప్రదర్శన కంటే ముందు అతనికి 2021లో 10.27 సెకన్లు పర్సనల్ బెస్ట్గా ఉండేది. తాజా ఈవెంట్ ఫైనల్లో గురిందర్వీర్, హోబ్లిదర్ స్వర్ణ పతకం కోసం పోటీపడ్డారు. గురిందర్వీర్ 10.20 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని కొత్త జాతీయ రికార్డు సృష్టించడంతోపాటు స్వర్ణ పతకం సాధించాడు. హోబ్లిదర్ 10.22 సెకన్లతో రెండో స్థానంలో నిలువగా, ఆమ్లాన్ బోర్గోహైన్ 10.43 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. గురిందర్వీర్ సింగ్ 2021, 2024 నేషనల్ ఇంటర్ స్టేట్ చాంపియన్‌షిప్‌తో పాటు, 2024 ఫెడరేషన్ కప్‌లో గోల్డ్ మెడల్ సాధించాడు.



## రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో..
# మనీషాకు స్వర్ణం
### అంతిమ్‌కు కాంస్యం

**న్యూఢిల్లీ:** ఆసియా సీనియర్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ మహిళల ఫ్రీస్టయిల్ విభాగంలో భారత్ రెజ్లర్ మనీషా భన్వల్ పసిడి పతకాన్ని కైవసం చేసుకుంది. అలాగే యువ రెజ్లర్ అంతిమ్ పంఘాల్ కాంస్యాన్ని సాధించిది. జోర్డాన్‌లో హోరాహోరీగా సాగిన మహిళల 62 కేజీల విభాగం ఫైనల్లో మనీషా 8-7 పాయింట్ల తేడాతో కొరియాకు చెందిన ఓక్ జే కిమ్‌పై విజయం సాధించింది. ఒక దశలో 2-7తో వెనుకంజలో నిలిచిన మనీషా చివరి నిముషంలో అసమాన పోరాటంతో వరుసగా 6 పాయింట్లు సాధించి బంగారు పతకాన్ని చేజిక్కించుకుంది. ఆసియా చాంపియన్‌షిప్‌లో 3 కాంస్యలు గెలిచిన మనీషాకు ఇదే తొలి స్వర్ణం కాగా, సెమీ ఫైనల్లో 5-1తో బిలిమ్‌బెక్ కైజీపై విజయం సాధించింది. అంతకు ముందు కజకిస్తాన్‌కు చెందిన టైనిస్ డుబెక్, కొరియాకు చెందిన హన్‌బిట్ లీ పై ఏకపక్ష విజయాలతో మనీషా సెమీస్‌కు దూసుకెళ్లింది. కాగా 2021 ఆసియా చాంపియన్‌షిప్ తర్వాత ఈ పోటీల్లో భారత్‌కు ఇదే తొలి పసిడి పతకం కావడం విశేషం. ఆ పోటీల్లో భారత్ తరపున వినేశ్ ఫోగాట్, సరితా మోర్ భారత్ తరపున సర్వర్ణాలు గెలిచారు. ఈ ఆసియా చాంపియన్‌షిప్‌లో యువ రెజ్లర్ అంతిమ్ పంఘాల్ మహిళల 53 కేజీల విభాగంలో కాంస్యం కైవసం చేసుకుంది. సెమీ ఫైనల్లో జపాన్‌కు చెందిన మోయో కియోకా చేతిలో ఓడిన అంతిమ్ కాస్య పతక పోరులో సత్తా చాటింది. 57 కేజీల విభాగంలో నేహ శర్మ, 65 కేజీ విభాగంలో మోనిక, 72 కేజీల విభాగంలో జ్యోతి వెరివాల్ మెడల్ రౌండ్స్‌కు అర్హత సాధించలేకపోయారు. ఈ టోర్నీలో భారత్ 1 స్వర్ణం, 1 రజతం, 6 కాంస్యాలతో మొత్తం 8 పతకాలు సాధించగా, పురుషుల ఫ్రీస్టయిల్ పోటీలు ఈ నెల 30వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి.

# టాప్ ప్లేస్‌లో ఆర్సీబి

## సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐదో స్థానం
## ఏడో స్థానంలో సీఎస్కే

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజన్ రెండో వారంలో అడుగుపెట్టింది. ఈ సీజన్‌లో అన్ని జట్లలో మార్పులు జరగడంతో మ్యాచ్‌లు కూడా చాలా ఆసక్తికరంగా సాగుతున్నాయి. తొలి మ్యాచ్‌లో గెలిచిన జట్లు రెండో మ్యాచ్‌లో ఓడిపోతుండగా, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు మాత్రం వరుస విజయాలతో దూసుకుపోతోంది. రాజస్థాన్ రాయల్స్ జట్టు ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ ఓడిపోయి పాయింట్ల పట్టికలో లాస్ట్ ప్లేస్‌లో కొనసాగుతోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు వరుస విజయాలతో పాయింట్ల పట్టికలో దూసుకుపోతోంది. ఆర్సీబీ జట్టు ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ విజయం సాధించింది. కోల్‌కతాతో జరిగిన ఆరంభ మ్యాచ్‌లో ఆర్సీబీ గెలుపొందగా, చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో మెమరబుల్ విక్టరీ అందుకుంది. ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ విజయం సాధించి 2.26 నెట్ రన్‌రేట్ నాలుగు పాయింట్లతో టాప్ ప్లేస్‌లో ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై గ్రాండ్ విక్టరీ అందుకున్న లక్నో సూపర్ జెయింట్స్ జట్టు రెండో స్థానంలో ఉంది. రెండు మ్యాచ్‌లు ఆడిన లక్నో 0.93 రన్‌రేట్‌తో ఒక మ్యాచ్‌లో ఓడి, మరో మ్యాచ్‌లో గెలిచింది. శ్రేయాస్ అయ్యర్ సారథ్యంలోని పంజాబ్ కింగ్స్ ఆడిన ఒక్క మ్యాచ్‌లో గెలిచి 0.550 రన్‌రేట్‌తో మూడో స్థానంలో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కూడా ఒక మ్యాచ్ ఆడి అందులో గెలిచింది. 0.371 రన్‌రేట్‌తో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు రెండు మ్యాచ్‌లు ఆడి ఒక మ్యాచ్‌లో ఓడింది. దాంతో 0.128 పాయింట్లతో ఐదో స్థానానికి పడిపోయింది. కోల్‌కతా నైట్ రైడర్స్ రాజస్థాన్ రాయల్స్‌పై విజయంతో ఆరో స్థానానికి వచ్చింది. ఆర్సీబీపై ఘోర పరాజయం పాలయిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఏడో స్థానానికి పడిపోయింది. 1.013 పాయింట్లతో కోల్‌కతా తర్వాత స్థానంలో ఉంది. ముంబయి ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ జట్లు ఆడిన తొలి మ్యాచ్‌లలో ఓడి ఎనిమిది, తొమ్మిది స్థానాల్లో ఉన్నాయి. ప్రతి ఏడాది పాయింట్ల పట్టికలో టాప్‌లో కనిపించే రాజస్థాన్ రాయల్స్ మాత్రం ఈ సీజన్‌లో అట్టడుగున పడి ఉంది. ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ ఓడిపోయి ఆర్ ఆర్ పదో స్థానంలో ఉంది. తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్‌పై, రెండో మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై రాజస్థాన్ రాయల్స్ జట్టు ఓటమిపాలయింది.



# వన్డేల్లోనూ పాక్ ఘోర ఓటమి
## 73 రన్స్ తేడాతో న్యూజిలాండ్ తొలి విజయం

**న్యూఢిల్లీ:** ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను కోల్పోయిన పాకిస్థాన్, తాజాగా వన్డేల్లోనూ అదే పరాజయాన్ని ప్రారంభించింది. పరిమితి ఓవర్ల సిరీస్‌ల కోసం న్యూజిలాండ్‌లో పర్యటిస్తున్న పాకిస్థాన్ జట్టు వరుస పరాజయాలతో దూరుకుపోతోంది. ఈ పర్యటనలో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌న 1-4 తేడాతో కోల్పోయిన పాకిస్థాన్ తదుపరి ప్రారంభమైన వన్డే సిరీస్‌లోని తొలి మ్యాచ్‌ను కూడా ఘోర పరాజయంతో ప్రారంభించింది. న్యూజిలాండ్‌లోని నేపియర్ వేదికగా శనివారం జరిగిన వన్డే తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్ 73 పరుగుల తేడాతో ఓటమిని మూటుగట్టుకుంది. టాస్ గెలిచి తొలుత బౌలింగ్ చేసిన ఆ జట్టు ప్రత్యర్థిని భారీ స్కోర్ చేయనిచ్చింది. టీ20లో రాణించిన హరిస్ రౌఫ్ (10-1-38-2) ఒక్కడే ఈ మ్యాచ్‌లోనూ రాణించాడు. ఇర్ఫాన్ ఖాన్ (5-0-51-3), అకీఫ్ జావెద్ (10-1-55-2), నసీం షా (10-1-60-1), మొహమ్మద్ అలీ (10-0-53-1) వికెట్లు తీసినా ధారళంగా పరుగులు సమర్పించుకున్నారు. ఫలితంగా న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు నష్టానికి 344 పరుగులు చేసింది. న్యూజిలాండ్ బ్యాటర్లలో మార్క్ ఛాప్‌మన్ (111 బంతుల్లో 132, 13 ఫోర్లు, 6 సిక్సర్లు) శతకొట్టాడు. డారిల్ మిచెల్ (84 బంతుల్లో 76, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) అర్ధ సెంచరీతో విరుచుకుపడ్డారు. కెరీర్‌లో తొలి మ్యాచ్ ఆడుతున్న ముహమ్మద్ అబ్బాస్ దుమ్ము రేపాడు. అతడు 26 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 52 పరుగులు చేశాడు. ఇక 50 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉండిన న్యూజిలాండ్‌ఖు చాప్‌మన్, మిచెల్ ఆదుకుని నాలుగో వికెట్‌కు 199 పరుగులు జోడించి భారీ స్కోర్ చేయడానికి దోహదపడ్డారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో పాకిస్థాన్‌కు శుభారంభం లభించింది. ఓపెనర్లు అబ్దుల్లా షఫీక్ (36), ఉస్మాన్ ఖాన్ (39) తొలి వికెట్‌కు 83 పరుగులు జోడించారు. అయితే వీరిద్దరూ 5 పరుగుల వ్యవధిలో ఔటయ్యారు. తర్వాత బాబర్ అజమ్ (76), మొహమ్మద్ రిజ్వాన్ (30), సల్మాన్ అఘా (58) సాయంతో ఇన్నింగ్స్‌ను నిర్మించాడు. బాబర్ 249 పరుగుల స్కోర్ వద్ద నాలుగో వికెట్‌గా వెనుదిరిగాడు. తదుపరి పాక్ ఇన్నింగ్స్ పేకమేడలా కుప్పకూఇంది. 22 పరుగుల వ్యవధిలో మిగిలిన 6 వికెట్లు కోల్పోయి ఘోర పరాజయాన్ని చవిచూసింది. బాబర్ ఔట్ కావడంతో పాక్ ఇన్నింగ్స్ ఒక్కసారిగా పతనమ ఐంది. పాక్ చివరి వరుస ఆటగాళ్లఓ ముగ్గురు ఒక్క పరుగు చేయగా, ఇద్దరు డకౌట్లయ్యారు. చివర్లో నాథన్ స్మిత్ (8-1-0-60-4) చెలరేగి పాక్ ఇన్నింగ్స్‌ను దెబ్బతీశాడు. ఈ సిరీస్‌లో రెండో వన్డే ఏప్రిల్ 2న హ్యామిల్టన్‌లో జరగనుంది.

# గోల్డ్ బాండ్స్ ఉన్న వారికి ఆర్‌బిఐ అలర్ట్..

**న్యూఢిల్లీ, మార్చి 29:** సాధారణంగా భారతదేశంలో బంగారాన్ని ఆభరణాలు కిందే ఎక్కువ మంది కొంటూ ఉంటారు. అందువల్ల దేశంలో బంగారం దిగుమతులు భారీగా పెరిగాయి. బంగారం దిగుమతులను కంట్రోల్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గోల్డ్ బాండ్స్ జారీ మొదలుపెట్టింది. ముఖ్యంగా పెట్టుబడిలా బంగారం కొనుగోలు చేసే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ గోల్డ్ బాండ్స్‌ను కొనుగోలు చేశారు. అయితే ఎస్‌జీబీలో పెట్టుబడి పెట్టి, దానిని ముందస్తుగా రీడీమ్ చేసుకోవాలని ప్లాన్ చేసే ఆర్‌బీఐ గుడ్ న్యూస్ చెప్పింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏప్రిల్ 2025 కోసం ఎస్‌జీబీ ప్రీ మెచ్యూర్ తేదీలను ప్రకటించింది. ఈ ప్రకటన ద్వారా మూడు ఎస్‌జీబీ సిరీస్‌ల మెచ్యూరిటీ కంటేముందే ఉపసంహరించుకునేందుకు అవకాశం ఇచ్చారు. ఆర్‌బీఐ తెలిపిన వివరాల ప్రకారం మూడు సిరీస్‌ల ఎస్‌జీబీ బాండ్రలను ఏప్రిల్ 2025 నాటికి ముందస్తుగా రీడీమ్ చేసుకోవచ్చు. ఎస్‌జీబీ 2017-18 సిరీస్ వి బాండ్లు



అంటే అక్టోబర్ 16, 2017న జారీ చేశారు. ఈ బాండ్లను ఏప్రిల్ 16, 2025న విత్‌డ్రా చేసుకోవచ్చు. ఎస్‌జీబీ 2017-18 సిరీస్ బాండ్లను అక్టోబర్ 23, 2017న జారీ చేశారు. ఈ బాండ్లను ఏప్రిల్ 23, 2025న ప్రీ మెచ్యూర్ స్కీమ్‌లో భాగంగా విత్‌డ్రా చేసుకోవచ్చు. ఎస్‌జీబీ 2017-18 సిరీస్ వి బాండ్లను ఇది అక్టోబర్ 30, 2017న జారీ చేశారు. వీటిని ఏప్రిల్ 30, 2025న ఉపసంహరించుకోవచ్చు. ప్రీ మెచ్యూర్ ధర నిర్ణయం ఇలా ఎస్‌జీబీ పథకం కింద ఇండియా బులియన్ అండ్ జ్యుయెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్ ప్రచురించిన గత మూడు ట్రేడింగ్ రోజుల లో 999స్వచ్ఛత కలిగినబంగారం సగటుధర ఆధారంగా బంగారు బాండ్ల ప్రీ మెచ్యూర్ ధర నిర్ణహిస్తారు. ఈ ఎస్‌జీబీ పథకాన్ని 2015-16 కేంద్రబడ్జెట్‌లో ప్రకటించారు. చివరిఎస్‌జీబీ బాండ్లను ఫిబ్రవరి 2024లో జారీ చేశారు. ఈ పథకం కింద, పెట్టుబడి దారులు పెరుగుతున్న బంగారం ధరల ప్రయోజనాన్ని పొందడంతో పాటు ఏటా 2.5 శాతం వడ్డీని కూడా పొంద వచ్చు.

# 'ఎక్స్'ను విక్రయించిన ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, మార్చి 29:** బిలియనీర్ ఎలాన్ మస్క్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రముఖ సామాజిక మాధ్యమం 'ఎక్స్'ను విక్రయించినట్లు ప్రకటించారు. అయితే అది బయటి వ్యక్తులకు కాదు, మస్క్ నేతృత్వంలోని కృత్రిమ మేధ అంకుర సంస్థ 'ఎక్స్ఎఐ'కే విక్రయించారు. ఈ మేరకు మస్క్ 'ఎక్స్'లో పోస్టు చేశారు. 33 బిలియన్ డాలర్లకు ఎక్స్‌ను అమ్మివేసినట్లు మస్క్ ప్రకటించారు. తాజాగా ఎక్స్ఎఐ విలువను 80 బిలియన్ డాలర్లుగా నిర్ధరించారు. ఎక్స్ఎఐ అధునాత ఎఐ సామర్థ్యాన్ని, ఎక్స్‌కు అనుసంధానిచడం ద్వారా ఉత్తమ ఫలితాలు రాబట్ట వచ్చని మస్క్ తన పోస్టులో పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు సలహాదారుగా వ్యవహరిస్తున్న మస్క్, టెస్లా, స్పేస్ఎక్స్ సిఇఒగానూ కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2022లో 'ట్విటర్'ను మస్క్ 44 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. అనంతరం దాని పేరును 'ఎక్స్'గా మార్చేశారు. ఎక్స్‌ను సంతం చేసుకున్న తర్వాత సిబ్బందిని తొలగించడం, ద్వేశపూరిత ప్రసంగాలు అప్పట్లో ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. చాట్‌జిపిటికి పోటీగా గతేడాది మస్క్



'ఎక్స్ఎఐ' పేరుతో అంకుర సంస్థను ప్రారంభించారు. ఎక్స్ఎఐ, ఎక్స్ భవిష్యత్‌లు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. డేటా మోడల్స్‌ను అనుసంధానం చేయడం ద్వారా మరిన్ని ఉత్తమ ఫలితాలురాబట్టేందుకు ముందడుగు వేస్తున్నాం. ఎక్స్ఎఐ అధునా తన సామర్థ్యం ఎక్స్ పరిధిని మరింత పెంచుతుంది అని మస్క్ పేర్కొన్నారు. ఈ రెండు సంస్థల కల యిక కోట్లాది మంది ప్రజలకు అత్యద్భుత అనుభూతిని అందిస్తుందని మస్క్ అన్నారు.

# ఇంధన రంగంలో పెరుగుతున్న నియామకాలు!

**న్యూఢిల్లీ, మార్చి 29:** జాబ్ మార్కెట్లో పునరుత్పాదక ఇంధన రంగం హవా కొనసాగుతూనే ఉంది. 2025 ఏడాదికి కూడా అధిక సంఖ్యలో ఉద్యోగాలను సృష్టిస్తుందని తాజా నివేదిక వెల్లడించింది. 2025లో ఈ రంగంలో ఏకంగా 18.9శాతం నియామకాలు పెరుగుతాయని అంచనా వేసింది. పునరుత్పాదక ఇంధన రంగంలో నియామకాల జోరు 2024లో 23.7శాతం ఉండగా, 2023లో8.5శాతం, 2022లో 10.4శాతంగా ఉంది. 2030 నాటికి 500 గిగావాట్స్ శిలాజేతర ఇంధన సామర్థ్యం పెంచేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో మునుముందు ఈ రంగంలో ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు గణనీయంగా పెరగనున్నాయి. ముఖ్యంగా పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన, నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్, పిఎం కుసుమ్, సోలార్ పివి మాడ్యూల్ పిఎల్ఐ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలు పునరుత్పాదక ఇంధన రంగంలో వృద్ధిని సాధించడంలో కీలక పాత్ర పోషించాయి. ఈ విధానాలు శ్రామిక శక్తి విస్తరణ, నైపుణ్య అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతున్నట్లు నివేదిక పేర్కొంది. కంపెనీలు సామర్థ్యాన్ని పెంచడానికి డిజిటల్ ఆవిష్కరణలను ఎక్కువగా అవలంబిస్తున్నందున సౌర, పవన, హైబ్రిడ్ ఇంధన వ్యవస్థలలో సాంకేతికత ఆధారిత రోల్స్‌కు డిమాండ్ పెరుగుతున్నట్లు నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా సోలార్ ప్యానెల్ ఇన్‌స్టాలర్లు, ఎనర్జీ ఆడిటర్లు, ఆపరేషనల్ సపోర్ట్ నిపుణులతో పాటు, సోలార్ పివి టెక్నీషియన్లు, రూఫర్లు, ప్రొడక్షన్ ఆపరేటర్లు, స్టోరేజ్ ఆపరేటర్లు, వేస్ట్ మేనేజ్‌మెంట్ స్పెషలిస్టుల అవసరం పెరుగుతున్నట్లు నివేదిక తెలిపింది. దేశంలో సౌరశక్తి ఉత్పత్తిలో అగ్రగామిగా ఉన్న రాజస్థాన్, గుజరాత్, కర్ణాటక,యు తమిళనాడు వంటి రాష్ట్రాలు ఈ రంగంలో ఉపాధి కల్పనలో ముందంజలో ఉన్నాయి. ఆయా రాష్ట్రాల్ల సౌరశక్తి ప్లాంట్లు అత్యధికంగా ఉన్నాయి. అంతే కాకుండా ఈ రంగంలో కాంట్రాక్టు ఉద్యోగుల్లో 44.1శాతం మంది ఐటీఐ లేదా డిప్లొమా, 28.9శాతం గ్రాడ్యుయేట్లు, 14.6శాతం 12వ తరగతి ఉత్తీర్ణత, 4.1శాతం పోస్ట్ గ్రాడ్యుయేట్లు ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. అధిక యువత ఈ రంగంలో పని చేస్తున్నారు. దాదాపు 54.8శాతం మంది ఉద్యోగులు 26 నుంచి 35 ఏళ్ల వయస్సు గలవారే కావడం విశేషం. ఇక అనుభవజ్ఞులైన 35-40 ఏళ్ల వయసున్న నిపుణులు 16శాతం మంది, 40 ఏళ్లకు పైబడిన ఉద్యోగులు 18.2శాతం మంది మాత్రమే ఉన్నారు.



# భారత్-అమెరికా మధ్య బలమైన భాగస్వామ్యం: పియూష్ గోయల్

**ముంబై, మార్చి 29:** భారత దేశం అమెరికా సంబంధం విస్తరిస్తున్నందుకు వాణిజ్యం, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ విశ్వాసం వ్యక్తం చేశారు. రెండు దేశాలకు పరస్పర ప్రయోజనాలను పెంపొందుతాయన్నారు. ఈ సందర్భంగా వాణిజ్య చర్చలు, భౌగోళిక రాజకీయ గతిశీలతతోపాటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య బలమైన వ్యక్తిగత బంధాన్ని కేంద్ర మంత్రి వెల్లడించారు. ట్రంప్ పాలన సమయంలో విధించిన సుంకాలను ప్రస్తావిస్తూ, చర్చలు సానుకూలంగా సాగుతున్నాయన్నారు. ఈ సంవత్సరం శరదృతువు నాటికి ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే అవకాశం ఉందని గోయల్ హామీ ఇచ్చారు. ఈ చర్చల గోప్య స్వభా వాన్ని చెబుతూనే, బలమైన మోదీట్రంప్ సంబంధం భారత దేశానికి అనుకూలమైన ఫలి తాన్ని ఇస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వివరాలు బహిరంగంగా కాకుండా, మూసిన తలుపుల వెనుక బయటకు వస్తున్నాయి అని ఆయన పునరుద్ఘాటించారు. భారత దేశం అమెరికా భాగస్వామ్యం శక్తివంతమైందని గోయల్ అన్నారు. ఇది ప్రపంచ వేదికపై ఒకరి బలాలను మరొకరు విస్తృతం చేస్తుంది. మోదీ - ట్రంప్ మధ్య వ్యక్తిగత సంబంధం సున్నితమైన చర్చలను సులభతరం చేయడానికి, సహకార స్ఫూర్తిని పెంపొందించడానికి దోహదపడిందని ఆయన ప్రశంసించారు. ఒపిఎం మోదీకి ట్రంప్‌తో ఉన్న వ్యక్తిగత సంబంధం మాకు పనిని సులభతరం చేస్తోంది అని ఆయన అన్నారు. న్యాయవ్యవస్థ, స్వేచ్ఛా మీడియా వంటి అంశాలతో పాటు, భారతదేశం ప్రపంచ ప్రభావం పెరుగుతోందని గోయల్ అన్నారు. వాణిజ్య, భౌగోళిక రాజకీయ భాగస్వామ్యాలను కోరుకునే అభివృద్ధి చెందిన దేశాల విశ్వాసం, గౌరవాన్ని సంపాదించుకున్నాయని ఆయన అన్నారు. అంతర్జాతీయ ఒప్పందాలలో పరస్పర ప్రయోజనకరమైన ఫలితాలను నిర్ధారించుకుంటూ, తన సొంత ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడంలో భారతదేశం నిబద్ధతతో ఉందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.



# వాణిజ్యం

# ఏప్రిల్‌లో బ్యాంకు సెలవులు..

**ముంబై, మార్చి 29:** ఒకప్పుడు బ్యాంక్‌కు వెళ్లనిదే పనులు జరిగేవి కావు. సాంకేతికత అందు బాటులోకి వచ్చాక మొబైల్‌లోనే దాదాపు అన్ని ఆర్థిక కార్యకలాపాలూ జరిగిపోతున్నాయి. అయితే, బంగారం తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవాలన్నా, లాకర్‌లో వస్తువులు దాయాలన్నా బ్యాంకులకు వెళ్లాల్సిందే. ఇవి కాకుండా ఇతర ఏ పని మీద బ్యాంకుకు వెళ్లాల్సి వస్తే.. ముందుగా ప్లాన్ చేసుకోవాలి. తీరా ఆ రోజు సెలవు అని తెలిస్తే ఇబ్బంది పడాల్సి రావొచ్చు. కాబట్టి బ్యాంకు శాఖలు పనిచేసే రోజులు తెలుసుకోవాలి. ఏప్రిల్ నెలలో చాలా రోజులు బ్యాంకులకు సెలవులు వస్తున్నాయి. దేశ వ్యాప్తంగా శని, ఆదివారాలతో కలిపి దాదాపు 15 రోజుల పాటు బ్యాంకులకు సెలవులు రానున్నాయి. స్థానిక పండగల దృష్ట్యా రాష్ట్రాలకు, రాష్ట్రాలకు మధ్య సెలవుల్లో వ్యత్యాసం ఉంటుంది. ఏప్రిల్ 1న ఆర్థిక సంవత్సరం ప్రారంభం నేపథ్యంలో ఖాతాల సర్దుబాటు దృష్ట్యా బ్యాంకులు సాధారణ కార్యకలాపాలు నిర్వహించవు. ఇక ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ జయంతి, 14న అంబేడ్కర్ జయంతి, 18న గుడ్ ఫ్రైడే కారణంగా తెలంగాణలో బ్యాంకులకు సెలవులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని బ్యాంకులకు జగ్జీవన్‌రామ్ జయంతి రోజు మినహా తెలంగాణ మాదిరిగానే ఏప్రిల్ 1, 14, 18 తేదీల్లో బ్యాంకులు పనిచేయవు. శని, ఆదివారాలు కలుపుకొంటే ఏప్రిల్ నెలలో తెలంగాణలో మొత్తం 11 రోజులు, ఆంధ్రప్రదేశ్‌లో 10 రోజులు బ్యాంకులు పనిచేయవు.




# టివిని దాటేసిన డిజిటల్ మీడియా

**న్యూఢిల్లీ, మార్చి 29:** దేశీయంగా డిజిటల్ మీడియా జోరుగా వృద్ధి చెందుతోంది. 2024లో సాంప్రదాయ టివి మాధ్యమాన్ని కూడా దాటేసి మీడియా, వినోద రంగంలో (ఎంఅండ్ఇ)అతిపెద్ద సెగ్మంట్‌గా ఆవిర్భవించింది. మొత్తం ఆదాయాల్లో 32శాతం వాటాను దక్కించుకుంది. పరిశ్రమల సమాఖ్య ఫిక్కీ-ఇవై నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం 2026లో ప్రకటనలపై ఆదాయాలపరంగా రూ.1లక్ష కోట్ల మార్కును అధిగమించే తొలి ఎంఅండ్ఇ విభాగంగా డిజిటల్ మీడియా నిలవనుంది. దేశీయ ఎంఅండ్ఇ రంగం వచ్చే మూడేళ్లలో 7శాతం వృద్ధితో రూ.3లక్షల కోట్ల స్థాయిని దాటుతుందని నివేదిక వివరించింది. 2024లో దేశీయ ఎంఅండ్ఇ రంగం రూ.2.5లక్షల కోట్ల స్థాయికి చేరుకోగా, స్థూల దేశీయోత్పత్తిలో 0.73శాతం వాటాను దక్కించుకుంది. ఈ పరిశ్రమ 2025లో 7.2శాతం వృద్ధిచెంది రూ.2.7 లక్షల కోట్లకు, ఆ తర్వాత 7శాతం వార్షికవృద్ధి రేటుతో 2027 నాటికి రూ.3.1 లక్షల కోట్ల స్థాయికి చేరుకుంటుంది అని నివేదిక వివరించింది. ఈ భారీ వృద్ధికి వినూత్న వ్యాపార విధానాలు, వ్యూహాత్మక భాగస్వామ్యాలు, పరిశ్రమలో స్థిరీకరణ తదితర అంశాలు తోడ్పడనున్నాయి. దేశీయఎంఅండ్ఇ రంగం 2023లో 8.3శాతం పెరగ్గా, గతేడాది 3.3శాతం వృద్ధి చెందింది. సబ్‌స్క్రిప్షన్ ఆదాయాలు తగ్గడం, భారత్‌కి యాని మేషన్, విఎఫ్ఎక్స్ ఔట్‌సోర్సింగ్ వర్క్ తగ్గిపోవడం వంటి అంశాలు ఇందుకు కారణం. మరోవైపుఇ-కామర్స్ వెబ్‌సైట్లు సహా డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై ప్రకటనలు, ప్రీమియం డిజిటల్ అవుటాఫ్ హోమ్ (ఒఒహెచ్) మీడియాకు డిమాండ్ పెరగడంతో పరిశ్రమ అడ్వర్టైజింగ్ ఆదాయాలు 8.1శాతం పెరిగాయి. డిజిటల్ మీడియా 17శాతం, లైవ్ ఈవెంట్లు 15శాతం, ఒఒహెచ్ మీడియా 10శాతం ఈ వృద్ధికి దోహదపడ్డాయి. డిజిటల్ వినియోగం వేగవంత మవుతుండడం, వినియోగదారుల ప్రాధాన్యతలు మారుతున్నాయన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps